



ESTD: 1999
www.voodayam.com
# వుదయం






ఆదిలాబాద్ | 08-06-2026 సోమవారం | సంపుటి : 13 | సంచిక : 216 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily
Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal | Follow us on


## ఏ అంశం మీద చర్చ పెట్టినా సిద్ధమే..



**హైదరాబాద్ జూన్ 7 (ఎఎంఎస్) :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విసురుతున్న సవాళ్లకు, తాటాకు చప్పుళ్లకు తానేమీ భయపడే ప్రసక్తే లేదని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఏ అంశం మీద, ఎక్కడ చర్చ పెట్టినా తాను సిద్ధమేనని సీఎంకు సవాల్ విసిరారు. తెలంగాణ పొలిమేరల్లోకి రాకుండా తనను ఆపేవారు ఈ రాష్ట్రంలో ఇంకా పుట్టలేదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ఆరోపణలపై కేంద్రమంత్రి శనివారం ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ ఘాటుగా స్పందించారు.

నేను రేవంత్‌లా పది పార్టీలు మారలేదు!

"నేను రేవంత్‌రెడ్డిలాగా పది పార్టీలు మారలేదు. నా పుట్టుక, చావు.. రెండూ భారతీయ జనతా పార్టీలోనే. కిషన్‌రెడ్డి అంటే ఏంటో, నా వ్యక్తిత్వం ఏంటో తెలంగాణ ప్రజలందరికీ బాగా తెలుసు. ఎవరు ఎంత రెచ్చగొట్టినా నేను తొందరపడను, నిగ్రహం కోల్పోను. అన్నింటికీ సమయమే సమాధానం చెబుతుంది" అని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

హామీలు నెరవేర్చకపోతే దళితులు, బీసీలు ధర్నా చేస్తారు

ముందు ముఖ్యమంత్రిగా తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను నెరవేర్చడంపై రేవంత్‌రెడ్డి దృష్టి పెట్టాలని కిషన్‌రెడ్డి హితవు పలికారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే రాబోయే రోజుల్లో దళితులు, బీసీలు పెద్ద ఎత్తున సీఎం ఇంటికి వచ్చి ధర్నాలు చేస్తారని హెచ్చరించారు. రాజకీయ లబ్ధి కోసం ఇతరులపై బురదజల్లడం మానేసి, పాలనపై శ్రద్ధ పెట్టాలని డిమాండ్ చేశారు.

# కేంద్రమంత్రే మెట్రో విస్తరణను అడ్డుకుంటున్నారు



**హైదరాబాద్ / ఉప్పల్ జూన్ 7 (ఎఎంఎస్) :** హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం ఆమోదించడం లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రమంత్రిగా ఉన్న ఒక నాయకుడు దిల్లీలో కూర్చొని ఈ విస్తరణ ప్రాజెక్టును అడ్డుకుంటున్నారని ఆయన ఆరోపించారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి భాజపాలో ఉన్నప్పటికీ.. బీఆర్ఎస్ నాయకుడు కేటీఆర్‌కు సహకరిస్తున్నారని స్వయంగా ఆ పార్టీ నేతలే చర్చించుకుంటున్నారని సీఎం వ్యాఖ్యానించారు. ఉప్పల్ భగాయత్ వేదికగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం నిర్వహించిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. మెట్రో విస్తరణకు కేంద్రం ఎందుకు అనుమతులు ఇవ్వడం లేదో కిషన్‌రెడ్డి తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

**నదుల ప్రక్షాళనపై ద్వంద్వ నీతి ఎందుకు?**

గుజరాత్‌లో సబర్మతి, దిల్లీలో యమునా రివర్‌ఫ్రంట్‌లను అభివృద్ధి చేసుకున్నారు. ఉత్తరప్రదేశ్‌లో గంగానదిని ప్రక్షాళన చేశామని సీఎం యోగి ఆదిత్యనాథ్ చెప్పుకుంటున్నారు. ప్రధాని మోదీ నదులను శుద్ధి చేశారని భాజపా నేతలు గొప్పలు చెప్తున్నారు. మరి హైదరాబాద్‌లో మూసీ నది ప్రక్షాళనను ఎందుకు వ్యతిరేకిస్తున్నారు?" అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మంచి పనుల విషయంలో రాజకీయం చేయడం సరికాదన్న సీఎం.. ఎన్నికలు ఉన్నప్పుడే రాజకీయం చేయాలని హితవు పలికారు. ఈ నెల 15వ తేదీ తర్వాత తమ ప్రభుత్వ కార్యాచరణ మారుతుందని హెచ్చరించారు. రాష్ట్రంలో పండిన మొత్తం ధాన్యాన్ని ఎందుకు కొనరో, రీజినల్ రింగ్ రోడ్డు (RRR)కు నిధులు ఎందుకు ఇవ్వరో, మూసీ ప్రక్షాళనను ఎలా అడ్డుకుంటారో తాడోపేడో తేల్చుకుంటామని స్పష్టం చేశారు. పాలనా సౌలభ్యం కోసమే జీహెచ్ఎంసీ విభజన ఔటర్ రింగ్ రోడ్డు (ORR) లోపల సుమారు 1.34 కోట్ల మంది జనాభా ఉన్నారని, ఇంత భారీ జనాభాకు సదుపాయాలు కల్పించడం సాధారణ విషయం కాదని సీఎం పేర్కొన్నారు. కేవలం పరిపాలనా సౌలభ్యం కోసమే జీహెచ్ఎంసీని మూడు కార్పొరేషన్లుగా విభజించామని, కానీ కొందరు రాజకీయ లబ్ధి కోసమే దీనిపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజల సౌకర్యార్థం ఉప్పల్‌లోనే మున్సిపల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.

**మల్కాజిగిరి రుణం తీర్చుకుంటా..**

రాజకీయంగా తాను కష్టాల్లో ఉన్నప్పుడు మళ్లీ నిలబెట్టింది మల్కాజిగిరి పార్లమెంటు ప్రజలేనని సీఎం రేవంత్‌రెడ్డి కృతజ్ఞత భావంతో స్మరించుకున్నారు. గతంలో తాను ఇక్కడ ఎంపీగా ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం సహకరించకపోవడం వల్ల అనుకున్న పనులు చేయలేకపోయానని, కానీ ఇప్పుడు ముఖ్యమంత్రిగా మల్కాజిగిరి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యతను తానే స్వయంగా తీసుకుంటున్నానని భరోసా ఇచ్చారు

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన.. 'క్యూర్' యాప్ ఆవిష్కరణ

ఈ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి పలు కీలక అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ నూతన భవన నిర్మాణం

**ఉప్పల్‌లో వంద పడకల ఏరియా ఆసుపత్రి నిర్మాణం.**

ఏవోసీ (AOC) సెంటర్ చుట్టూ ప్రత్యామ్నాయ రహదారుల నిర్మాణం.

ఇదే వేదికపై నుంచి సీఎం రేవంత్‌రెడ్డి 'క్యూర్ 1' (CURE 1) మొబైల్ యాప్‌ను ఆవిష్కరించారు. ఈ యాప్ ద్వారా ప్రజలు తమ ఆస్తి పన్ను, విద్యుత్ బిల్లులు, నీటి బిల్లులను సులభంగా చెల్లించవచ్చని అధికారులు వెల్లడించారు.

## నియంతలను ఆరాధించడం కాంగ్రెస్ నైజం : కేటీఆర్



**హైదరాబాద్ జూన్ 7 (ఎఎంఎస్) :** జర్మనీ నియంత అడాల్ఫ్ హిట్లర్ తనకు ఆదర్శమని, ఆయన కోర్ టీమ్ పేరు మీదుగానే రాష్ట్రంలో 'హైడ్రా' ను ఏర్పాటు చేశానంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "మీకు స్ఫూర్తి హిట్లర్.. మీ అసాసినేషన్ ఏజెన్సీ హైడ్రా. మీరు నియంతలను ఆరాధిస్తూ గొప్పలు చెప్పుకుంటారు. ఈ విషయం తెలంగాణ ప్రజలకు ముందే తెలుసు.. ఇప్పుడు దేశం మొత్తానికి స్పష్టత ఇచ్చినందుకు ధన్యవాదాలు" అంటూ ఎక్స్ (ట్విటర్) వేదికగా కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ముఖ్యమంత్రి శైలిపై మండిపడిన కేటీఆర్.. తమ పాలనా విధానానికి, కాంగ్రెస్ ప్రభుత్వ ఆలోచనలకు ఉన్న వ్యత్యాసాన్ని వివరించారు. "మేం మీ అంత తెలివైన వాళ్లం కాదు.. అందుకే మా పాలనకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం, మహాత్మాగాంధీ ఆశయాలు, ప్రొఫెసర్ జయశంకర్ సార్ కలలను ఆదర్శంగా తీసుకున్నాం" అని కేటీఆర్ స్పష్టం చేశారు. తాము ఎల్లప్పుడూ నియంతృత్వ ఆలోచనలకు వ్యతిరేకమని, ప్రజాస్వామ్య విలువలే తమకు మార్గదర్శకాలని ఆయన వ్యాఖ్యానించారు.

## సూపర్ సిక్స్ పథకాలన్నీ మోసాలే!



**తిరుపతి:** ఆంధ్రప్రదేశ్‌కు పట్టిన చంద్రగ్రహణం మరో ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని పట్టి పీడిస్తూనే ఉంటుందని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం తిరుపతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. టీడీపీ అంటే 'తెలివిగా దోచుకునే పార్టీ', 'తెలుగు దొంగల పార్టీ' అని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం కార్యకర్తల పేరుతో రాష్ట్రంలో రౌడీలను పెంచి పోషిస్తోందని మండిపడ్డారు.

కూటమి ప్రభుత్వం.. ముంచే ప్రభుత్వం!

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో రాష్ట్రం సంక్షేమ పథకాలతో విలసిల్లితే, ప్రస్తుత కూటమి పాలనలో సంక్షోభంలో కూరుకుపోయిందని భూమన విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలన్నీ సూపర్ సిక్స్ మోసాలుగా మారాయని ఆరోపించారు.

ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి: మహిళలకు ఇస్తామన్న ఆడబిడ్డ నిధి ఏదని, యువతకు ప్రాగ్దానం చేసిన నిరుద్యోగ భృతి ఎక్కడని ప్రజలు ప్రశ్నిస్తున్నారన్నారు.

పథకాల ఎగవేత: 'తల్లికి వందనం' పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూర్తిగా ఎగ్గొట్టారని దుయ్యబట్టారు.

మహాలక్ష్మి, దీపం పథకాలు: ఉచిత బస్సు ప్రయాణం కస్సుబుస్సులా తయారైందని, 'దీపం' పథకం పేదల పాలిట శాపంగా మారిందని విమర్శించారు. గ్రాఫిక్స్‌తో గ్యాస్ కొడుతూ వెలగని దీపాన్ని చంద్రబాబు ప్రజలకు ఇస్తున్నారని లక్ష్మణ రేఖ దాటారు.

అన్ని వర్గాలకూ కష్టకాలం.. పాఠశాలలకు చంద్రగ్రహణం

"కూటమి పాలనలో రాష్ట్రంలో ఏ ఒక్క వర్గమూ సంతృప్తిగా లేదు. అన్నదాతలకు కష్టకాలం నడుస్తోంది. ప్రభుత్వ ఉద్యోగులను ఈ ప్రభుత్వం నిండా ముంచింది. పాఠశాలలు నిర్వీర్యమై, విద్యారంగం హీనదశకు చేరుకుంది. ప్రభుత్వ పాఠశాలలకు చంద్రగ్రహణం పట్టింది." అని భూమన ఆవేదన వ్యక్తం చేశారు.

ఆంధ్రప్రదేశ్‌ను చంద్రబాబు 'అప్పుల ప్రదేశ్'గా, 'తాగుదాం ఆంధ్రా'గా మార్చేశారని భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపించారు. ఇంటింటికీ రేషన్ ఇవ్వాల్సింది పోయి, వీధివీధికో బెల్ట్ షాపును తీసుకొచ్చారని మండిపడ్డారు. "నేనే గోల్కొండ కోట కట్టాను.. నేనే సముద్రాన్ని తవ్వించాను అని చెప్పుకునే రకం చంద్రబాబు" అంటూ భూమన తీవ్రస్థాయిలో ఎద్దేవా చేశారు.

## నీట్ యూజీ రీఎగ్జామ్


**హైదరాబాద్ జూన్ 7 (ఎఎంఎస్) :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విసురుతున్న సవాళ్లకు, తాటాకు చప్పుళ్లకు తానేమీ భయపడే ప్రసక్తే లేదని కేంద్రమంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఏ అంశం మీద, ఎక్కడ చర్చ పెట్టినా తాను సిద్ధమేనని సీఎంకు సవాల్ విసిరారు. తెలంగాణ పొలిమేరల్లోకి రాకుండా తనను ఆపేవారు ఈ రాష్ట్రంలో ఇంకా పుట్టలేదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ఆరోపణలపై కేంద్ర మంత్రి శనివారం ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ ఘాటుగా స్పందించారు. నేను రేవంత్‌లా పది పార్టీలు మారలేదు! "నేను రేవంత్‌రెడ్డిలాగా పది పార్టీలు మారలేదు. నా పుట్టుక, చావు.. రెండూ భారతీయ జనతా పార్టీలోనే. కిషన్‌రెడ్డి అంటే ఏంటో, నా వ్యక్తిత్వం ఏంటో తెలంగాణ ప్రజలందరికీ బాగా తెలుసు. ఎవరు ఎంత రెచ్చగొట్టినా నేను తొందరపడను, నిగ్రహం కోల్పోను. అన్నింటికీ సమయమే సమాధానం చెబుతుంది" అని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. హామీలు నెరవేర్చకపోతే దళితులు, బీసీలు ధర్నా చేస్తారు ముందు ముఖ్యమంత్రిగా తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను నెరవేర్చడంపై రేవంత్‌రెడ్డి దృష్టి పెట్టాలని కిషన్‌రెడ్డి హితవు పలికారు.


## ఏపీలో సెమీకండక్టర్ ల్యాబ్, రిఫైనింగ్ హబ్ ఏర్పాటు చేయండి

### రష్యా సంస్థకు లోకేశ్ విజ్ఞప్తి



**మాస్కో:** ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామికంగా, సాంకేతికంగా అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే వ్యూహంతో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేశ్ రష్యాలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా మాస్కోలో రష్యాకు చెందిన ప్రముఖ రేర్ ఎర్త్ మినరల్స్ (అరుదైన ఖనిజాల) పరిశోధనా సంస్థ 'గిరెడ్మెట్' ప్రతినిధులతో ఆయన కీలక భేటీ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి, సాంకేతిక భాగస్వామ్యానికి ఉన్న అపారమైన అవకాశాలను వారికి వివరించారు.

ఉత్తరాంధ్రలో రేర్ ఎర్త్ రిఫైనింగ్ హబ్!

ఈ భేటీలో ఏపీలో పరిశ్రమల స్థాపన, సాంకేతిక బదలాయింపులపై మంత్రి లోకేశ్ పలు కీలక ప్రతిపాదనలను రష్యా ప్రతినిధుల ముందుంచారు:

ఖనిజాల రిఫైనింగ్ హబ్: ఉత్తరాంధ్ర ప్రాంతంలో లభించే భారీ ఖనిజ వనరులను నిశితంగా ఉపయోగించుకుని, అక్కడ 'డీప్ ప్రాసెసింగ్ అండ్ రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ రిఫైనింగ్ హబ్'ను ఏర్పాటు చేసే అవకాశాలపై చర్చించారు.

నెల్లూరులో మాగ్నెట్ కేంద్రం: నెల్లూరు జిల్లాలో 'నియోడైమియం మాగ్నెట్' ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు భాగస్వామ్యం వహించాలని గిరెడ్మెట్ సంస్థను కోరారు.

సెమీకండక్టర్ ల్యాబ్: ఏపీలో అత్యాధునిక 'మెటలర్జీ అల్ట్రా ప్యూర్ సెమీకండక్టర్ ల్యాబ్' ఏర్పాటుకు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. దీంతో పాటు, పారిశ్రామిక వ్యర్థాలు, మైనింగ్ టెయిలింగ్స్ నుంచి పర్యావరణహితంగా విలువైన లోహాలను వెలికితీసే రష్యా అత్యాధునిక సాంకేతికతపై మంత్రి ఆరా తీశారు.

అణుశక్తి మ్యూజియం సందర్శన : రష్యా పర్యటనలో భాగంగా మాస్కోలోని అతిపెద్ద అణుశక్తి మ్యూజియాన్ని మంత్రి నారా లోకేశ్ సందర్శించారు. సోవియట్ అణు ప్రాజెక్టు చరిత్ర, వారు సాధించిన శాస్త్రీయ ప్రగతిని ఆయన ఆసక్తిగా తిలకించారు. ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక వృద్ధికి, ఉపాధి కల్పనకు అంతర్జాతీయ సంస్థల సహకారం ఎంతో అవసరమని, గిరెడ్మెట్ వంటి సంస్థలు ఏపీకి వస్తే ప్రభుత్వం అన్ని విధాలా పారదర్శకంగా సహకరిస్తుందని ఈ సందర్భంగా లోకేశ్ స్పష్టం చేశారు.

### అమెరికా సరికొత్త వ్యూహం..

# తీవ్ర ఆందోళనలో గల్ఫ్ దేశాలు!

**వాషింగ్టన్**

పశ్చిమాసియా (గల్ఫ్)లో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా ఒక సంచలన నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. ప్రత్యక్షంగా యుద్ధంలో పాల్గొనకపోయినా.. అమెరికాఇరాన్ మధ్య సాగుతున్న సుదీర్ఘ ఘర్షణల వల్ల గల్ఫ్ దేశాలు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయాయి. ఈ నేపథ్యంలో, దెబ్బతిన్న తమ గల్ఫ్ మిత్రదేశాల పునర్నిర్మాణానికి భారీ ఆర్థిక సాయం అందించాలని అమెరికా భావిస్తోంది. అయితే, ఈ సాయం కోసం తమ సొంత నిధులను కాకుండా.. తమ ఆధీనంలో ఉన్న ఇరాన్ ఆస్తులను ఉపయోగించుకోవాలని వైట్ హౌస్ యోచిస్తున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి.

నష్టాన్ని అంచనా వేస్తున్న అమెరికా బృందం

అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ఇరాన్ దూకుడు వల్ల గల్ఫ్ ప్రాంతంలోని అమెరికా భాగస్వామ్య దేశాలకు జరిగిన నష్టాన్ని నిశితంగా అంచనా వేయాలని అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ ఒక ఉన్నత స్థాయి బృందాన్ని ఆదేశించారు.



రూ.లక్షల కోట్ల నిధులపై అనిశ్చితి.. పెరుగుతున్న ఉద్రిక్తతలు

ప్రస్తుతం అమెరికాఇరాన్ మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ కొనసాగుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో సైనిక ఘర్షణలు పూర్తిగా సమసిపోలేదు. శాంతి ఒప్పందంపై తీవ్ర అనిశ్చితి నెలకొంది.

ఇరు దేశాల మధ్య శాంతి ఒప్పందం కుదరాలంటే, గతంలో అమెరికా ముందస్తుగా స్తంభింపజేసిన తమ 24 బిలియన్ డాలర్ల (సుమారు రూ.2 లక్షల కోట్లకు పైగా) నిధులను వెంటనే విడుదల చేయాలని ఇరాన్ ఇటీవల గట్టిగా డిమాండ్ చేసింది. ఈ తరుణంలో, ఇరాన్ నిధులను గల్ఫ్ దేశాల కోసం వాడాలని అమెరికా భావిస్తుండటం.. పశ్చిమాసియాలో మరింత మంటలు రేపే ప్రమాదముందని అంతర్జాతీయ రాజకీయ విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# టెక్ కంపెనీల ఒత్తిడికి తలొగ్గిన వైట్‌హౌస్

- గ్రీన్‌కార్డు నూతన విధానంపై వెనక్కి!
- వర్క్ వీసాల్లో మార్పులుండవు..
- ఐటీ నిపుణులకు అమెరికా ఇమ్మిగ్రేషన్ భారీ ఊరట!




**వాషింగ్టన్**

గ్రీన్‌కార్డులపై ప్రతిపాదించిన వివాదాస్పద నూతన విధానంపై అమెరికా ప్రభుత్వం వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ వ్యాపార వర్గాలు, ఐటీ దిగ్గజాల నుంచి తీవ్రస్థాయిలో ఒత్తిడి రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ప్రస్తుతానికి చాలావరకు వర్క్‌వీసాల్లో ఎలాంటి మార్పులు ఉండబోవని, ఐటీ నిపుణులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అమెరికా ఇమ్మిగ్రేషన్ అధికారులు కార్పొరేట్ సంస్థలకు భరోసా ఇచ్చినట్లు 'వాషింగ్టన్ పోస్ట్' పత్రిక ఒక కథనంలో వెల్లడించింది. సొంత దేశాలకు వెళ్లాలన్న నిబంధనపై ఐటీ దిగ్గజాల ఆగ్రహం

అమెరికాలో శాశ్వత నివాస హోదా (గ్రీన్‌కార్డు) కోసం దరఖాస్తు చేసుకోవాలనుకునే విదేశీ ఉద్యోగులు.. మొదట తమ సొంత దేశాలకు వెళ్లి అక్కడి నుంచే దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేయాలంటూ 'అమెరికా పౌరసత్వంవలస సేవల విభాగం' ఇటీవల ఒక ప్రతిపాదనను తీసుకువచ్చింది. ఈ ప్రతిపాదన వెలువడగానే సిలికాన్ వ్యాలీలోని సాంకేతిక, కృత్రిమ మేధ రంగానికి చెందిన ప్రముఖ కంపెనీలు ఒక్కసారిగా రంగంలోకి దిగాయి. అత్యధికులు అమెరికాను వీడాల్సిన అవసరం లేదు

పారిశ్రామిక వర్గాల నుంచి వ్యతిరేకత తీవ్రం కావడంతో అమెరికా అధికార యంత్రాంగం దిగివచ్చింది. చాలా రకాల వీసాలపై ఈ ప్రతిపాదన ప్రభావం లేకుండా చూస్తామని వ్యాపారవేత్తలకు హామీ ఇచ్చింది.

శాశ్వత నివాసం కోరుతూ దరఖాస్తు చేసుకునే వారిలో అత్యధికులు అమెరికాను వీడి వెళ్లాల్సిన అవసరం ఉండబోదని 'యూఎస్‌సీఐఎస్' ప్రతినిధులు అంతర్జాతీయ మీడియాకు స్పష్టంచేశారు. దీనికి సంబంధించిన అధికారిక, లాంఛనప్రాయ ఉత్తర్వులు త్వరలోనే వెలువడనున్నట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయంతో అమెరికాలో స్థిరపడాలని భావిస్తున్న వేలాది మంది భారతీయ ఐటీ నిపుణులకు పెద్ద ఉపశమనం లభించినట్లయింది.





# గ్రేటర్ హైదరాబాద్



## చేవెళ్ల 'వ్యవసాయ కార్మిక సంఘం' నూతన కమిటీ ఎన్నిక

**వ్యవసాయ కార్మిక సంఘం చేవెళ్ల మండల అధ్యక్ష, కార్యదర్శులుగా మహేందర్ – రాజు ఎన్నిక**

**ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే ప్రయత్నాలు ఆపాలి: సీపీఎం నాయకుడు అల్లి దేవేందర్**



**చేవెళ్ల, జూన్ 7 (వుదయం)**

చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో నిర్వహించిన వ్యవసాయ కార్మిక సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం చేవెళ్ల మండల అధ్యక్షుడిగా చనువల్లి గ్రామానికి చెందిన మహేందర్, ప్రధాన కార్యదర్శిగా కౌకుంట్ల గ్రామానికి చెందిన రాజు ఎన్నికయ్యారు.మహిళా కన్వీనర్లుగా ఉషారాణి, భారతిలను ఎంపిక చేయగా, మరో 12 మందిని మండల కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ... జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఈజీఎస్) యూపీఏ 1 ప్రభుత్వ హయాంలో వామపక్ష పార్టీల పోరాట ఫలితంగా అమలులోకి వచ్చిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన, ఉపాధి అవకాశాల కల్పన లక్ష్యంగా కమ్యూనిస్టు నాయకులు పార్లమెంట్‌లో చేసిన నిరంతర పోరాటాల ఫలితంగానే ఈ చట్టం రూపుదిద్దుకుందని పేర్కొన్నారు.ప్రస్తుతం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరిచే చర్యలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు.పథకానికి నిధుల కోత విధించడం, ఆన్‌లైన్ విధానాలు, ఫోటో ఆధారిత హాజరు నమోదు వంటి నిబంధనల కారణంగా కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సర్వర్ సమస్యల వల్ల పనిదినాలు కోల్పోతున్న కార్మికులు ఉపాధి హామీ పనులకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మికులపై ఉందని పేర్కొన్న ఆయన, పెండింగ్ బిల్లుల చెల్లింపు, కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు .ఈ సమావేశంలో కెవీపీఎస్ చేవెళ్ల మండల కన్వీనర్ జంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నర్సింలు, శ్రీనివాస్, అంజనేయులు, వెంకటేష్, రామచంద్రయ్య, కిష్టయ్య, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఆదివారం ప్రజాయాత్ర





**మేడిపల్లి వుదయం ప్రతినిధి జూన్ 07.**

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీర్జాదిగూడ డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రజా పర్యటన నిర్వహించారు. మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొని పీర్జాదిగూడ ఓల్డ్ విలేజ్ గుట్ట, డబుల్ బెడ్రూమ్ సముదాయం ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు.

ఈ సందర్భంగా కాలనీవాసులు తీవ్ర తాగునీటి సమస్యను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. వారానికి ఒకటి లేదా రెండు సార్లు మాత్రమే నీరు వస్తోందని, వచ్చినా తక్కువ ఒత్తిడితో సరఫరా కావడంతో అవసరాలకు సరిపోవడం లేదని మహిళలు వాపోయారు. చాలామంది తాగునీటి కోసం ప్రైవేట్ ట్యాంకర్లపై ఆధారపడాల్సి వస్తోందని, దీంతో అదనపు ఆర్థిక భారం పడుతోందని తెలిపారు. అలాగే కొన్ని గల్లీలలో రోడ్డు నిర్మాణం మరియు డ్రైనేజి సమస్యలతో పాటు రోడ్ల మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని వెంటనే తొలగించాలని స్థానికులు కోరారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు బిల్లులు రాక నిలిచిపోయాయని అప్పులు తెచ్చి అద్దె కట్టుకునే పరిస్థితి వచ్చిందని పలువురు తమ గోడును వెళ్లబోసుకున్నారు.ఈ సందర్భంగా మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్లా కనెక్షన్లు కల్పించి స్వచ్ఛమైన తాగునీటిని అందించేలా చర్యలు చేపట్టిందని గుర్తు చేశారు. పీర్జాదిగూడ గుట్టపై సుమారు 50 లక్షల లీటర్ల సామర్థ్యంతో భారీ నీటి రిజర్వాయర్‌ను నిర్మించి భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని మౌలిక వసతులు కల్పించినప్పటికీ, ప్రస్తుతం ప్రజలకు సక్రమంగా నీటి సరఫరా అందకపోవడం బాధాకరమని అన్నారు. ఇంతటి మౌలిక సదుపాయాలు ఉన్నప్పటికీ ప్రజలు మంచినీటి కోసం ఇబ్బందులు పడాల్సి రావడం సంబంధిత అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. వెంటనే నీటి సరఫరా వ్యవస్థలో ఉన్న లోపాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని, ప్రతి ఇంటికి క్రమం తప్పకుండా స్వచ్ఛమైన తాగునీరు అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కొల్తూరి మహేష్ మాట్లాడుతూ.... ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులపై ఒత్తిడి తీసుకురావడమే ఈ ప్రజా పర్యటన ముఖ్య ఉద్దేశమని తెలిపారు. తాగునీరు, రోడ్లు, విద్యుత్, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, మైనార్టీ అధ్యక్షులు జిలాని పాషా, ఆకుల మధుకర్, శ్యామల శ్రీనివాస్, శ్రీకాంత్, కొడే సాయి శరత్, బాలరాజు, కోనేటి వెంకట్, యాసారం శ్రీనివాస్, మునికుంట్ల కిరణ్ గౌడ్, గడీల జగన్ రెడ్డి, అశోక్ రెడ్డి, సాగర్ రెడ్డి, జమీల్, పన్నబాయ్, గోపాల్ రెడ్డి, పాశం నరేందర్ రెడ్డి, సురేష్, పుల్ల శ్రీనివాస్, వెంకట్, వేంకటరమణ తదితరులు కలిసి పాల్గొన్నారు.



## కమ్మెటలో 63 రోజుల చలివేంద్రం ముగింపు



**చేవెళ్ల,జూన్ 07(వుదయం):**

మండుతున్న ఎండల్లో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు కమ్మెట గ్రామంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ఆదివారం విజయవంతంగా ముగిసింది. గ్రామానికి చెందిన దివంగత జుట్టు లింగం గౌడ్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు జుట్టు మహేందర్ గౌడ్ ఏప్రిల్ 6న ప్రారంభించిన ఈ సేవా కార్యక్రమం 63 రోజుల పాటు నిరంతరాయంగా కొనసాగింది. కమ్మెట గ్రామం మీదుగా శంకర్‌పల్లి, చేవెళ్ల ప్రాంతాలకు వెళ్లే వాహనదారులు, కార్మికులు,

విద్యార్థులు, పాదచారులు చలివేంద్రాన్ని విస్తృతంగా వినియోగించుకున్నారు. ప్రతిరోజూ సుమారు 50 నుంచి 60 మంది వరకు చల్లని తాగునీటిని సేవించి ఉపశమనం పొందినట్లు నిర్వాహకులు తెలిపారు.వేసవి తీవ్రత అధికంగా ఉన్న సమయంలో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజలకు సేవలందించడం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు. దివంగత జుట్టు లింగం గౌడ్ స్మృతిని సేవా కార్యక్రమం ద్వారా చిరస్థాయిగా నిలుపుతున్న జుట్టు మహేందర్ గౌడ్‌ను వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మమ్మ కృష్ణయ్య గౌడ్, మాజీ సర్పంచ్ హనుమంత్ రెడ్డి, ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ గౌడ్, వార్డు సభ్యులు, ఏ. పాండు, ఎం. దినేష్ గౌడ్, బి. వెంకటేష్, ఏ. దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మామిడి సోమయ్య జన్మదిన వేడుకలు

- -పలు చోట్ల సేవా కార్యక్రమాలతో వేడుకలు





**హైదరాబాద్ వుదయం ప్రతినిధి జూన్ 07:**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్టు మామిడి సోమయ్య 60వ జన్మదిన వేడుకలు ఆదివారం పలు చోట్ల ఘనంగా జరిగాయి. వివిధ జిల్లాలలో ఫెడరేషన్ నాయకులు కేక్ కట్ చేసి, పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. పేదలు, అనాథలకు అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. మొక్కలు నాటారు.హైదరాబాద్ లో ఘనంగా వేడుకలుజర్నలిస్టు ఉద్యమ నేత మామిడి సోమయ్య జన్మదిన వేడుకలు హైదరాబాద్ లో ఘనంగా జరిగాయి. వనస్థలిపురంలోని శాంతినికేతన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న మానసిక వికలాంగుల సంస్థలో ఆయన స్వయంగా వెళ్ళి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు బాలేశ్వర్, జర్నలిస్టులు యర్రమిల్లి రామారావు, అశోక్ కుమార్ గౌడ్, పర్వతాలు, సామ్రాట్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ, ఏవీఎన్ టీవీ కార్యాలయంలో సిబ్బంది సోమయ్య చే కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా కార్యాలయం సిబ్బంది ఆయనను శాలువాతో సన్మానించారు. టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అశోక్ కుమార్ గౌడ్, ఎల్బీనగర్ నియోజకవర్గం కోశాధికారి నంబి ప్రసాద్, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు వైజీఎస్ రామారావు తదితరులు మామిడి సోమయ్య కు శాలువా కప్పి పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. టీడబ్ల్యూజేఎఫ్ హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో లిబర్టీలోని కార్యాలయంలో మామిడి సోమయ్య జన్మదిన వేడుకలు జరిపారు. ఈ వేడుకల్లో పాల్గొన్న సోమయ్యతో కేట్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అడ్‌హక్ కమిటీ కన్వీనర్ రవి కుమార్, కోకన్వీనర్లు శ్రీనివాస్ గౌడ్,ఎస్ 9 రవికుమార్, సంతోష్ కుమార్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు సోమయ్య కు శాలువాలు, బొకేలతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఖమ్మంలో....ఖమ్మంలో జర్నలిస్టు నేత మామిడి సోమయ్య జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అన్నం ఫౌండేషన్ అనాథల ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు. అనంతరం కుసుమ గార్డెన్స్ లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నానబాల రామకృష్ణ, అర్వపల్లి నగేష్ తదితరులు పాల్గొన్నారు.సూర్యాపేటలో...సూర్యాపేటలో మామిడి సోమయ్య 60వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి జన్మదిన వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జానయ్య, నందిపాటి సైదులు పాల్గొన్నారు. కరీంనగర్ జిల్లాలో...కరీంనగర్ జిల్లాలో జమ్మికుంటలో మామిడి సోమయ్య జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పంతాటి రవీందర్ ఆధ్వర్యంలో స్థాని శివాలయం బొమ్మల గుడి వద్ద భక్తులకు,పేదలకు అన్నదానం చేశారు.మంచిర్యాలలో...టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపకులు మామిడి సోమయ్య 60వ జన్మదిన వేడుకలు మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీసీసీలోని శ్రీసాయి వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మిట్టపల్లి మధు, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యా గౌడ్ ,జాతీయ కౌన్సిల్ సభ్యులు శానగొండ శ్రీనాథ్, సభ్యులు సతీష్ నౌండ్ల సతీష్ ,ప్రవీణ్ కుమార్ ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.ఆసీఫాబాద్ జిల్లాలో...కొమురం భీమ్ ఆసీఫాబాద్ జిల్లాలో జర్నలిస్ట్ నేత మామిడి సోమయ్య జన్మదిన వేడుకలు జరిపారు. టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాగజ్ నగర్ లో కేక్ కట్ చేస వేడుకలు జరిపారు. జిల్లా అధ్యక్షుడు వడ్నాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.వరంగల్ జిల్లాలో...తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, సీనియర్ పాత్రికేయులు మామిడి సోమయ్య జన్మదిన వేడుకలు వరంగల్ జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పోచం మైదాన్ లేబర్ అడ్డాలో పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జక్కుల విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి బొట్ల స్వామిదాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ పాలడుగుల సురేందర్, ఉపాధ్యక్షుడు వెల్ది రాజేందర్, సహాయ కార్యదర్శి రాంపల్లి శ్రీనివాసచారి, సభ్యుడు పెండేల శీను, అశోక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## హెల్త్‌కార్డులు ఇచ్చేదెప్పుడో...?

- **ఉద్యోగుల కొందని వైద్యం...! ముందే ప్రీమియం కట్ చేసిన ప్రభుత్వం ట్రస్ట్ ఏర్పాట్లలో జాప్యం..!**




**వికారాబాద్ జూన్ 7 (వుదయం బ్యూరో**

ప్రభుత్వం చెప్పేదొకటే చేసేది ఒకటే కనిపిస్తుంది... ఉద్యోగులకు జూన్ రెండులోపు హెల్త్ కార్డు ఇస్తామని జూన్ మొదటి తారీకు ప్రీమియం కట్ చేసుకున్న ప్రభుత్వం ఇప్పటివరకు హెల్త్ కార్డు ఇవ్వడంలో వ్యాపం చేస్తుంది. ముందు చెల్లించిన వైద్యం అందడం లేదని చెప్పవచ్చు. రెండు, మూడు రోజుల్లో ఈహెచ్ఎస్ ట్రస్టు ఏర్పాటుచేస్తాం. ఏడు రోజుల్లో మార్గదర్శకాలిస్తాం. పది రోజుల్లో కార్డులిచ్చి ఉచిత వైద్యాన్ని అందిస్తాం. ఇదీ ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలకు కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీ. జూన్ 1న ప్రభుత్వం హామీ ఇవ్వగా, రెండు, మూడు రోజులంటే జూన్ 4వ తేదీకి గడువు ముగిసి 8 వ తేదీ వచ్చింది. కానీ, ఇంతవరకు ట్రస్టును ఏర్పాటు చేయలేదు, మార్గదర్శకాలివ్వలేదు. దీంతో హెల్త్‌కార్డు ఇచ్చేదెప్పుడో? ఉద్యోగులకు ఉచిత వైద్యం అందేదెప్పుడో? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. జూన్ నుంచి ప్రీమియం వసూలు చేస్తామన్న సర్కార్, మే నుంచే కోత విధించింది. ఈ నెల ప్రీమియం చెల్లించినా రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఉచిత వైద్యానికి నోచుకోలేకపోతున్నారు.

**ఎన్నాళ్లు ఎదురుచూపులు..**

హెల్త్‌కార్డుల కోసం రాష్ట్రంలోని ఉద్యోగులు, పెన్షనర్లకు ఎదురుచూపులు తప్పడంలేదు. 2023 నుంచి నిరీక్షించాల్సిన పరిస్థితి. ప్రతిసారి చర్చలు జరుపడం, ఇస్తామనడం తప్ప పురోగతి లేదు. 2025 సెప్టెంబర్ 1న జేఏసీ నేతలతో సర్కార్ చర్చలు జరిపింది. వారంలో హెల్త్‌కార్డుల విధివిధానాలు ఖరారు చేస్తామని చెప్పింది. సరిగ్గా వారం గడిచాక ఈ పథకంపై సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. తీరా కొత్త కథను తెరపైకి తెచ్చారు. ఈహెచ్ఎస్ స్కీమ్‌పై ఇతర రాష్ట్రాల్లో అధ్యయనం చేసి నివేదిక తెప్పించుకుంటామన్నారు. ఆ తర్వాత మంత్రుల సబ్ కమిటీ చర్చల్లోనూ హెల్త్‌కార్డులిస్తామన్నారు. ఆ తర్వాత ఈ ఏడాది ఫిబ్రవరిలో హెల్త్‌కార్డులకు క్యాబినెట్ పచ్చజెండా ఊపింది. జూన్ 2 నుంచి హెల్త్‌కార్డులిస్తామని చెప్పారు. ఇదే అంశంపై జూన్ 1న సాక్షాత్తు సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. చివరికి ఈ గడువు కూడా ముగిసింది. ఇంత వరకు కార్డులు మాత్రం రాలేదు. నిమ్స్, గాంధీ, ఉస్మానియాలో తప్ప ఎక్కడా ఉద్యోగులకు వైద్యం అందడంలేదు. ఉద్యోగ సంఘాల విజ్ఞప్తి మేరకు ఈహెచ్ఎస్ స్కీమ్ అమలుకు కేసీఆర్ సర్కార్ జీవో186 జారీ చేసింది. అంతలోనే ప్రభుత్వం మారింది. కాంగ్రెస్ సర్కార్ కేవలం మార్గదర్శకాల జీవో ఇచ్చి ఉద్యోగులు, సర్కార్ వాటాను ట్రస్టులో జమ చేయడం, కార్డులిచ్చి వైద్యం అందించడం మాత్రమే మిగిలింది. ఈ రెండు పనుల కోసం రెండేండ్లు దాటినా ముందడుగు పడకపోవడం గమనార్హం.

**ఇప్పటికీ అభ్యంతరాలు..**

జూనియర్ ఉద్యోగులకు మాత్రమే ఈ కార్డు లాభించనున్నది. సీనియర్లకు పెద్దగా ఉపయోగం లేదు. జూనియర్ల చెల్లింపు ప్రీమియం తక్కువగా ఉండగా, ఇంట్లో అర్హులైన అందరికీ హెల్త్‌కార్డు వర్తిస్తుంది. అదే రిటైర్మెంట్‌కు దగ్గర ఉన్న వారు చెల్లించే ప్రీమియం అధికంగా ఉంటుంది. పైగా భార్యభర్తలిద్దరికే వర్తిస్తుంది.

ఉద్యోగుల మూల వేతనం నుంచి 1.5 శాతాన్ని ప్రీమియంగా వసూలు చేస్తున్నారు. దీనికి బదులుగా కుటుంబ ఆధారిత విరాళాన్ని ఉద్యోగ సంఘాల నేతలు కొందరు ప్రతిపాదిస్తున్నారు. కుటుంబ సభ్యుల సంఖ్యను బట్టి విరాళాన్ని నిర్ణయించాలన్నది వారి వాదన. ఒక వేళ 1.5 శాతమే కోత విధిస్తే వయోపరిమితి ఉండకుండా చూడాలని కోరుతున్నారు.

కేంద్ర ప్రభుత్వంలో మూడంచెల విరాళాన్ని అమలు చేస్తున్నారు. గెజిటెడ్, నాన్ గెజిటెడ్‌తోపాటు ఆప్షన్ బేస్డ్ కంట్రిబ్యూషన్ విధానాన్ని అనుసరించాలని కొందరి పేర్కొంటున్నారు. ఆరోగ్యశ్రీ బకాయిలు రూ.120 కోట్లున్నాయి. వీటిని చెల్లించాలని దవాఖానల యాజమాన్యాలు కోరుతున్నాయి. వీటిని చెల్లిస్తేనే ఈహెచ్ఎస్‌పై ముందడుగు పడే అవకాశమున్నది.

ఆరుగురు ట్రస్టీలను నియమించాలి : పెన్షనర్స్ జేఏసీఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్టులో పెన్షనర్ల నుంచి ఆరుగురు ట్రస్టీలను నియమించాలని తెలంగాణ ప్రభుత్వ పెన్షన్‌దారుల సంయుక్త కార్యాచరణ సమితి(జేఏసీ) డిమాండ్ చేసింది. ఈ స్కీమ్‌లో చేరాలా..? వద్దా ? అనే ఆప్షన్ ఇవ్వాలని, బలవంతంగా చేర్చరాదని కోరింది. జేఏసీ చైర్మన్ కే లక్ష్మయ్య, సెక్రటరీ జనరల్ తులసి సత్యనారాయణ శనివారం సీఎస్ రామకృష్ణారావును కలిసి వినతిపత్రం సమర్పించారు. సంవత్సరానికి రెండుసార్లు ఔట్ పేషంట్ ట్రీట్‌మెంట్ అవకాశం కల్పించాలని, అవసరమైన మందులు ఇవ్వాలని, వైద్య పరీక్షలు కల్పించాలని కోరారు. ఆయుర్వేద, యునానీ, హోమియో, సిద్ధ వైద్య, న్యాచురోపతి వైద్యానికి అవకాశం కల్పించాలని విజ్ఞప్తిచేశారు.



## కుమ్మరుల 11 డిమాండ్ల సాధనకు

## మహా నిరసన దీక్ష

- **ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమం : మిరుదొడ్డి శివానంద్ ప్రజాపతి**

**ముషీరాబాద్, జూన్ 7(వుదయం)**

కుమ్మర (శాలివాహన) సామాజిక వర్గ సమస్యల పరిష్కారం కోసం 11 ప్రధాన డిమాండ్లతో హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద కుమ్మర్ల మహా నిరసన దీక్ష నిర్వహించినట్లు అఖిల భారతీయ కుమ్మర శాలివాహన ప్రజాపతి కుంభకార్ మహాసంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు మిరుదొడ్డి శివానంద్ ప్రజాపతి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తయినా కుమ్మర (శాలివాహన) సామాజిక వర్గానికి ఆశించిన స్థాయిలో ప్రభుత్వ సహకారం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కుమ్మరుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక కుమ్మర శాలివాహన కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.1,000 కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.అలాగే ఉప్పల్ భగాయత్‌లో ఆత్మగౌరవ భవన నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని, కుమ్మర్లను బీసీబీ కేటగిరీ నుంచి బీసీఏ కేటగిరీలోకి మార్చాలని కోరారు. వృత్తిదారులకు నెలకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్, ఈఎస్ఐ, ఆరోగ్య బీమా, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

50 సంవత్సరాలు దాటిన వృత్తిదారులకు ప్రత్యేక పెన్షన్ అమలు చేయడంతో పాటు, ఐఐటీ, నీట్ వంటి ఉన్నత విద్యా సంస్థల్లో ప్రవేశం పొందిన పేద విద్యార్థులకు పూర్తి ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. జీఓ నెం.148ను అన్ని జిల్లాల్లో సమర్థంగా అమలు చేయాలని, ప్రతి నియోజకవర్గంలో మట్టిశిల్ప శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు.కుమ్మరి కుంటలను ఆక్రమణల నుంచి రక్షించడం, ఆలయాల్లో పూజా హక్కులు కల్పించడం, ఎన్నికల్లో జనాభా ప్రాతిపదికన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం వంటి డిమాండ్లను కూడా ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నాయకులు కోరారు.డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని సంఘం నాయకులు హెచ్చరించారు.

## ఐఐటీ హైదరాబాద్‌కు ఫిట్ ఇండియా జాతీయ గుర్తింపు

- **'ఆదర్శ వాహన రహిత క్యాంపస్'గా ఎంపిక.**
- **. ప్రపంచ సైకిల్ దినోత్సవ వేడుకల్లో భారీ స్పందన**

**హైదరాబాద్, /సంగారెడ్డి జూన్ 7,వుదయం.**

ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ హైదరాబాద్ (ఐఐటీ హైదరాబాద్) పర్యావరణహిత రవాణా విధానాలను ప్రోత్సహించడంలో సాధించిన విజయాలకు గాను ఫిట్ ఇండియా మూవ్మెంట్ నుంచి ప్రతిష్ఠాత్మక 'ఆదర్శ వాహన రహిత క్యాంపస్' గుర్తింపును అందుకుంది. ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వేడుకల్లో 200 మందికి పైగా విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది, క్యాంపస్ నివాసితులు పాల్గొన్నారు.

ఫిట్ ఇండియా 'సండేస్ ఆన్ సైకిల్' కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సైక్లింగ్ ర్యాలీ ఎస్ఎన్‌సీసీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ వద్ద ప్రారంభమై, 600 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఐఐటీ హైదరాబాద్ క్యాంపస్ అంతటా సాగింది. ఆరోగ్యకరమైన జీవనశైలి, పర్యావరణ పరిరక్షణ మరియు స్థిరమైన రవాణాపై అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిలిచింది.ఈ సందర్భంగా ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ B. S. మూర్తి ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి మాట్లాడుతూ, ఫిట్ ఇండియా నుంచి లభించిన జాతీయ గుర్తింపు సంస్థకు గర్వకారణమని అన్నారు. శారీరక ఆరోగ్యం, పర్యావరణ బాధ్యత, విద్యా ప్రతిభ పరస్పరం అనుసంధానమై ఉండాలని ఐఐటీహెచ్ విశ్వసిస్తోందని పేర్కొన్నారు.

సైక్లింగ్ ద్వారా ఫిట్‌నెస్‌తో పాటు కార్బన్ ఉద్గారాలను తగ్గించవచ్చని, ఆరోగ్యకరమైన మరియు స్థిరమైన క్యాంపస్ నిర్మాణానికి ఈ గుర్తింపు మరింత ప్రేరణనిస్తుందని తెలిపారు.

ఐఐటీ హైదరాబాద్ క్రీడల ఫ్యాకల్టీ ఇన్‌చార్జి హిమనుషు జోషి డాక్టర్ హిమాన్షు జోషి మాట్లాడుతూ, ప్రపంచ సైకిల్ దినోత్సవ ర్యాలీలో కనిపించిన ఉత్సాహం క్యాంపస్‌లో ఫిట్‌నెస్ మరియు పర్యావరణహిత జీవనశైలిపై పెరుగుతున్న అవగాహనకు నిదర్శనమని అన్నారు. క్యాంపస్‌లో ఉన్న మౌలిక సదుపాయాలు సైక్లింగ్‌తో పాటు ఇతర అవుట్‌డోర్ కార్యకలాపాలకు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు.

గత కొన్ని నెలలుగా ఐఐటీహెచ్ ఫిట్ ఇండియా 'సండేస్ ఆన్ సైకిల్', సైక్లథాన్‌లు, మారథాన్‌లు, 'ఇంటర్ ఐఐటీ స్టాఫ్ స్పోర్ట్స్ మీట్' వంటి కార్యక్రమాల ద్వారా క్రీడలు, ఆరోగ్య చైతన్యాన్ని విస్తృతంగా ప్రోత్సహిస్తోంది. ప్రతి వారం నిర్వహిస్తున్న 'సండేస్ ఆన్ సైకిల్' కార్యక్రమం ద్వారా సైక్లింగ్‌ను స్థిరమైన రవాణా మార్గంగా ప్రాచుర్యం కల్పిస్తోంది.2008లో స్థాపించబడిన ఐఐటీ హైదరాబాద్ విద్య, పరిశోధన, సాంకేతిక ఆవిష్కరణలు, స్టార్టప్‌ల రంగాల్లో విశేష ప్రగతి సాధించింది. NIRF2025 ర్యాంకింగ్స్‌లో దేశంలోని ఇంజనీరింగ్ సంస్థల్లో 7వ స్థానాన్ని, ఇన్నోవేషన్ విభాగంలో 6వ స్థానాన్ని దక్కించుకుంది. అలాగే QS వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2026లో ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విభాగంలో ప్రపంచ టాప్400లో చోటు సంపాదించి మరో మైలురాయిని చేరుకుంది.ప్రపంచ సైకిల్ దినోత్సవ వేడుకల ముగింపులో పాల్గొన్న వారంతా సైక్లింగ్‌ను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకుని ఆరోగ్యవంతమైన, పర్యావరణహిత భారత నిర్మాణానికి తోడ్పడతామని ప్రతిజ్ఞ చేశారు.

## హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు

**చేప ప్రసాదం టోకెన్ల కోసం బారులు తీరిన జనం**



**హైదరాబాద్ జూన్ 7(వుదయం)**

నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో చేప ప్రసాదం పంపిణీ దృష్ట్యా ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని పోలీసులు తెలిపారు.

సోమవారం ఉదయం 6గంటల నుంచి మంగళవారం రాత్రి 8 గంటల వరకు ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని పేర్కొన్నారు. బస్సులు, వ్యాన్లలో వచ్చే వారు గాంధీభవన్, గృహకల్ప బస్టాప్‌ల నుంచి రావాలని సూచించారు. ఆటోల్లో వచ్చే వారికి షెజాన్ హోటల్ వద్ద ప్రత్యేక అలైటింగ్ పాయింట్ ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ సమస్యల నివారణకు ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

### ప్రీ ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్, ఆయా పోస్టులకు

## దరఖాస్తులు

**తలకొండపల్లి/ రంగారెడ్డి జూన్ 7 ,వుదయం.**

జిల్లాలోని తలకొండపల్లి, పడకల్, వెల్జాల్, గట్టు ఇప్పలపల్లి గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్, ఆయాల పోస్టులకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో చాంప్ల నాయక్ తెలిపారు. ఇన్‌స్ట్రక్టర్ పోస్టుకు ఇంటర్, ఆయా పోస్టుకు పదో తరగతి చదివిన వారు అర్హులు. ఆసక్తి ఉన్న వారు ఈ నెల 10వ తేదీలోగా ఎమ్మార్సీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

### నిమ్స్ నూతన డైరెక్టర్‌గా

## డాక్టర్ రాహుల్ దేవరాజ్

**హైదరాబాద్‌జూన్ 7 ,వుదయం.**

(నిమ్స్): హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రి నూతన డైరెక్టర్‌గా డాక్టర్ రాహుల్ దేవరాజ్‌ను నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఆయన నిమ్స్‌లో యూరాలజీ విభాగం సీనియర్ ప్రొఫెసర్, విభాగాధిపతిగా సేవలు అందిస్తున్నారు. డైరెక్టర్‌గా ఆయన పదవీకాలం మూడేళ్లపాటు కొనసాగనుంది. ఈ మేరకు వైద్య, ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా జెడ్ చోంగ్తు అధికారికంగా ఉత్వర్వులు (జీవో179) జారీ చేశారు.



"దక్షిణ భారతదేశ రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, తమిళనాడు, కర్ణాటకలో ఈ సంతానోత్పత్తి రేటు అత్యంత ఆందోళనకరంగా 1.4 నుండి 1.6 మధ్యకు పడిపోయింది. దేశ రాజధాని ఢిల్లీలో అయితే ఇది ఏకంగా 1.2 కి తగ్గిపోయింది. అయితే, దీనికి భిన్నంగా ఉత్తర భారతదేశంలోని బీహార్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఇప్పటికీ ఈ రేటు రీప్లేస్‌మెంట్ లెవెల్ కంటే అధికంగానే నమోదు అవుతుండగా.. దేశవ్యాప్తంగా సగటు రేటు పడిపోతుండటం వల్ల భవిష్యత్తులో యువ జనాభా తగ్గి పోవడం... వృద్ధుల జనాభా భారం పెరిగే ప్రమాదం"

**- ఎలాన్ మస్క్, ఎలక్ట్రిక్ కార్ల తయారీ కంపెనీ టెస్లా చీఫ్**

## వేమన' పద్యం

**చిత్త శుద్ధి కలిగి చేసిన పుణ్యంబు**
**కొంచమైన నదియు కొదవుగాదు**
**విత్తనంబు మఱ్ఱి వృక్షంబునకు నెంత**
**విశ్వదాభిరామ వినుర వేమా!**



# తొలకరి పరిమళం.. ధరణి పులకరింత

భారతీయ జ్యోతిష, ఖగోళ సాంప్రదాయాలలో 'కార్తె'లకు విశిష్టమైన స్థానముంది. ఆధునిక కాలంలో గ్రెగేరియన్ క్యాలెండరును, డిజిటల్ పరికరాలను అనుసరిస్తున్నప్పటికీ, గ్రామీణ భారతంలో వ్యవసాయ వృత్తులు, సాగు నిర్ణయాలు ఇప్పటికీ కార్తెల ఆధారంగానే సాగుతుండటం విశేషం. సూర్యుడు ఏ నక్షత్రానికి సమీపంలో (సుమారు 13 నుంచి 14 రోజుల పాటు) ఉంటాడో, ఆ నక్షత్రం పేరుతో ఆ కార్తెను వ్యవహరిస్తారు. అశ్వినితో ప్రారంభమై రేవతితో ముగిసే 27 నక్షత్రాల పేర్లతో ఏర్పడిన ఈ కాలగణన.. కేవలం పంచాంగ పరిమితి కాదు, ప్రకృతిలో వచ్చే మార్పులను శాస్త్రీయంగా అంచనా వేసే అద్భుత సాధనం. రోహిణి ఎండల నుంచి మృగశిర చల్లదనానికి.. "రోహిణి కార్తెలో రోళ్లు పగిలే ఎండలతో సతమతమయ్యే జీవకోటికి, మృగశిర కార్తె తెచ్చే నైరుతి రుతుపవనాలు అమృతధారలుగా మారుతాయి." భారతీయ వ్యవసాయంలో మృగశిర కార్తెకు అత్యంత ప్రాధాన్యత ఉంది. ఈ కార్తె ప్రవేశంతోనే ఎండ తీవ్రత తగ్గి, ఆకాశం మేఘావృతమై తొలకరి జల్లులు కురుస్తాయి. దీనినే రైతాంగం 'ఏరువాక సాగే కాలం' అంటుంది. ఏరువాక అంటే నాగటి చాలు అని అర్థం. వేసవి కాలంలో ఎండి గట్టిపడిన భూమి, ఈ తొలకరి జల్లులతో మెత్తబడుతుంది. నాగలి పట్టి పొలాలు దున్ని, మునుపటి పంటల సాగుకు, విత్తనాలు వేయడానికి శ్రీకారం చుట్టే అత్యంత శుభసమయం ఇది. మన పూర్వీకులు వాతావరణ మార్పులను ఎంత నిశితంగా గమనించారో చెప్పడానికి ఈ కార్తెల విభజనే ఒక నిదర్శనం.

**పురాణగాథలు ఖగోళ సత్యాలు**

మృగశిర వెనుక ఉన్న పురాణగాథ కేవలం ఒక కల్పిత కథ మాత్రమే కాదు, దాని వెనుక ఒక ఖగోళ సత్యం దాగి ఉంది. పురాణాల ప్రకారం.. మృగశిరస్సు కలిగిన వృతాసురుడు (మృగవ్యాధుడు) అనే రాక్షసుడు తన వరప్రభావంతో వర్షాలను అడ్డుకుంటూ, పశువులను, పంటలను హరిస్తూ ప్రకృతి భీభత్సాన్ని సృష్టించేవాడు. అతనికి ఉన్న విచిత్రమైన వరాల వల్ల సాధారణ ఆయుధాలతో చంపడం సాధ్యం కాకపోవడంతో.. దేవరాజైన ఇంద్రుడు సముద్రపు నురుగును ఆయుధంగా మలచి అతడిని సంహరించాడు. ఈ కథ వెనుక ఉన్న ఖగోళ రహస్యాన్ని పరిశీలిస్తే.. అంతరిక్షంలో ఇంద్రుడి నక్షత్రంగా పిలిచే 'జ్యేష్ఠ'కు, వృతాసుర నక్షత్రమైన 'మృగశిర'కు మధ్య కచ్చితంగా 180 డిగ్రీల దూరం ఉంటుంది. దీనివల్ల రాత్రి వేళ తూర్పు ఆకాశంలో జ్యేష్ఠ నక్షత్రం ఉదయించగానే, పశ్చిమ దిశలో మృగశిర నక్షత్రం అస్తమిస్తుంది. ఈ ఖగోళ మార్పే భూమిపై వాతావరణంలో రుతుపవనాల రాకకు, వర్షాలు ప్రారంభం కావడానికి సంకేతంగా మారుతోంది.

**ఆధ్యాత్మికత.. ఆరోగ్య రహస్యాలు**

మృగశిర విశిష్టత కేవలం వ్యవసాయానికే పరిమితం కాలేదు, దీనికి ఎంతో ఆధ్యాత్మిక, వైద్య ప్రాధాన్యత ఉంది. వైశంపాయన మహర్షి తన శిష్యుడైన యాజ్ఞవల్క్యునికి 'తైత్తిరీయోపనిషత్తు'ను బోధించింది ఈ మృగశిర కార్తె రోజునే అని ప్రతీతి. విశేషమేమిటంటే, ఈ ఉపనిషత్తు వర్షాధిపతి అయిన వరుణదేవుని ప్రార్థనతోనే ప్రారంభం అవుతుంది. ఈ కార్తె ప్రాధాన్యత మనకు భగవద్గీతలోనూ కనిపిస్తుంది. తొలకరి జల్లులు కురిసినప్పుడు వేడి భూమి నుంచి వచ్చే ఒక విధమైన అద్భుతమైన మట్టి సువాసనను (పరిమళాన్ని) తానేనని శ్రీకృష్ణ పరమాత్ముడు వివరిస్తాడు. అలాగే, ఈ సమయంలో వాతావరణం ఆహ్లాదకరంగా మారడం వల్ల మానవునిలో ఓజస్సు, తేజస్సు (రోగనిరోధక శక్తి, శారీరక శక్తి) అధికం అవుతాయని ప్రాచీన రాజవైద్యుడు 'జీవకుడు' తన వైద్య గ్రంథాల్లో స్పష్టంగా పేర్కొన్నాడు.

## రచనలు పంపండి



వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# మెదడు కణితి సమస్య ప్రమాదకరం, ప్రాణాంతకం !



ప్రపంచవ్యాప్తంగా 08 జూన్ రోజున "ప్రపంచ మెదడు కణితి దినం (వరల్డ్ బ్రెయిన్ ట్యూమర్ డే)" పాటించుట 2000 సంవత్సరం నుంచి ప్రారంభమైంది. మెదడు కణితి లేదా బ్రెయిన్ ట్యూమర్ లేదా లంప్స్ లేదా గడ్డల గూర్చి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు వ్యాధిగ్రస్థులకు భరోసా ఇవ్వడం నిరంతరం కొనసాగాలి. ప్రపంచ మెదడు కణితి దినం2026 ఇతివృత్తంగా "వ్యాధిని ముందస్తుగా గుర్తించడం పట్ల అవగాహన, రోగ నిర్ధారణలో ఉన్న అంతరాన్ని తగ్గించడం" అనే అంశంపై అవగాహన కల్పించడం జరుగుతోంది. 2019 అంచనాల ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 3.40 లక్షల మెదడు కణితి రోగులు, 2.27 లక్షల బ్రెయిన్ ట్యూమర్ కారంం మరణాలు నమోదు అయ్యాయి. భారత్‌లో సాలీనా దాదాపు 28,000కేసులు, 24,000మరణాలు జరుగుతున్నాయి. భారత్‌లో 2 శాతం వరకు మెదడు కణితి సమస్యలు వస్తున్నట్లు అంచనా వేస్తున్నారు. కేంద్ర నాడీ మండల సమస్యగా గుర్తించబడిన బ్రెయిన్ ట్యూమర్ సమస్యలు రాకుండా జాగ్రత్త పడడంలో తరుచుగా పరీక్షలు చేయించుకోవడం ఉత్తమమైన మార్గమని గమనించాలి.

**బ్రెయిన్ ట్యూమర్‌కు ప్రధాన కారణాలు:**

మెదడులోని ఏదో ఒక భాగంలో అసాధారణంగా కణజాలం పెరగడంతో కణితులు లేదా ట్యూమర్స్ ఏర్పడి తీవ్ర సమస్యగా ఉత్పన్నం అవుతుంది. మెదడు కణితి సమస్యలకు స్పష్టమైన కారణాలు ఏమీ ఊహించలేము. అనువంశిక, రేడియో (ఎక్స్ కిరణాలు) కిరణాలు సోకడం, పురుగు మందులకు గురి కావడం, ప్రమాదకర రసాయనాల సమీపాన పని చేయడం లాంటి కారణాల వల్ల మెదడు కణితి సమస్యలు రావచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అన్ని వయస్సుల వారికి మెదడు కణితి సమస్యలు రావచ్చని, 10ఏండ్ల లోపు పిల్లలు, 50ఏండ్లకు పైబడిన వయోజనులకు ఈ సమస్య ఎక్కువగా రావచ్చు

మెదడు కణితి సమస్య వల్ల 9 12 మాసాల్లో మరణం సంభవించవచ్చని, కొద్ది రోగులు మాత్రమే 3 ఏండ్ల వరకు బతకవచ్చని తేలింది.

**మెదడు కణితి రోగ లక్షణాలు చికిత్సా మార్గాలు :**

బ్రెయిన్ ట్యూమర్ వ్యాధి లక్షణాల్లో తీవ్రమైన తలనొప్పి, వణకడం, వాంతులు, జ్ఞాపకశక్తి సమస్యలు, నీరసం, మూర్ఛలు, నిలబడలేక పోవడం, నడకలో ఇబ్బందులు, మాటలో తత్తరపాటు, మింగడంలో సమస్యలు, దృష్టి సమస్యలు లాంటివి కనిపిస్తాయి. మెదడు కణితి గుర్తించడంలో ఎంఆర్ఐ, సిటి స్కాన్, సెరిబ్రల్ ఆంజియోగ్రామ్‌లను వాడతారు. కణితుల పరిమాణం, గ్రేడ్, దశ, లొకేషన్, స్వభావాలను బట్టి వైద్యం అందిస్తారు. రేడియోషన్, కీమోథెరపీ, ఇమ్యూనోథెరపీ, స్టీరాయిడ్స్ వాడకం, మెదడులోని అదనపు ద్రవాలను తొలగించడం లాంటి చికిత్సలు చేస్తారు. శస్త్రచికిత్స ద్వారా కణితిని తొలగించే అవకాశం కూడా ఉంటుంది.

కణితులు ముదిరితే జీవితకాలాన్ని కొంత వరకు పెంచవచ్చని, పూర్తి చికిత్సకు అవకాశం లేదని తెలుసుకోవాలి. మనసుకు, దేహానికి వారధిగా పని చేస్తున్న మెదడును తరుచుగా పరీక్షలు చేయించుకుంటూ చురుకైన, సరళమైన, మంచి అలవాట్లు కలిగిన జీవన విధానాన్ని అలవర్చుకుందాం, ఆరోగ్యంగా కొనసాగుదాం.



మధుసూదన్ రెడ్డి
9949700037

# ప్రాణికోటి మనుగడ కోసం
# సముద్రాలను కాపాడుకోలేమా !



భూగ్రహాన్ని 71 శాతం వరకు జలమే ఆక్రమించుకొని అసంఖ్యాక జీవుల మనుగడకు ఊపిరి పోస్తున్నది. సముద్ర జలాల ప్రాణికోటికి ప్రాణ వాయువును అందిస్తూ, బిలియన్ల మానవాళికా జీవనోపాధులను కల్పిస్తూ, దాదాపు 80 శాతం జీవ వైవిధ్యాన్ని కాపాడడానికి మహా సముద్రాలు ప్రధాన భూమికను నిర్వహిస్తున్నాయి. నేటి డిజిటల్ యుగంలో సముద్ర జలాలు అతిగా చేపలను పట్టడం, ప్లాస్టిక్ కాలుష్యం, వాతావరణ ప్రతికూల మార్పులు, సముద్ర ఉపరితలాల ఉష్ణోగ్రతలు పెరగడం, జల ఆమ్లీకరణ, సముద్ర జీవ వైవిధ్యం లాంటి పలు తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటున్నది. నేడు కేవలం 17 శాతం నేల, 8 శాతం మహాసముద్రాలు మాత్రమే పరిరక్షించబడుతున్నాయి. మహాసముద్రాల దీర్ఘకాలిక మనుగడలు, బీచ్‌లు, సముద్ర సంపద, జల చక్రం, కార్బన్ చక్రం, సముద్ర ఆహారం, ఉపరితల రవాణా, ఓడ రేవులు, సముద్ర క్రీడలు, సముద్ర శ్వచ్ఛత, సముద్ర వనరుల వినియోగం మొదలగు పలు అంశాలు మహాసముద్రాలతో ముడిపడి ఉన్నాయి. ధరణిని నీలి గ్రహంగా పిలవడానికి నీలి వర్ణపు మహాసముద్రాలే కారణం. మనం 30 శాతం వరకు సముద్రాలను సంరక్షించుకోగలిగితే వాతావరణ సానుకూల మార్పులు, జీవ వైవిధ్య పరిరక్షణ, సుస్థిర జీవ వ్యవస్థలు సుసాధ్యం అవుతాయి. నేడు భూమండలంపై పసిఫిక్ (అత్యంత పొడవైన, లోతైన), అట్లాంటిక్(అతి లవణ సాంద్రత), ఇండియన్, అర్కిటిక్(అతి చిన్న, అతిశీతల, అతి ఇరుకైన), అంటార్కిటిక్(సదరన్) అనబడే ఐదు ప్రధాన మహాసముద్రాలు ఉన్నాయని మనకు తెలుసు.

**మహాసముద్రాలను కాపాడితే అవి మానవాళిని కాపాడుతాయి:**

1992లో ఐరాస తీసుకున్న తీర్మానం ప్రకారం ప్రతి ఏట 08 జూన్ రోజున విశ్వవ్యాప్తంగా "ప్రపంచ మహాసముద్రాల దినోత్సవం (వరల్డ్ ఓసియన్ డే)" పాటించుట ఆనవాయితీగా మారింది. మహాసముద్రాల ప్రయోజనాలను ప్రజలకు వివరించడం, వాటిని పరిరక్షించుకుంటేనే భవిష్యత్తు తరాల మనుగడ సుసాధ్యం అవుతుందని వివరించడం జరుగుతుంది. సముద్ర చేపలను పరిమితులకు మించి అతిగా పట్టడం వల్ల అపార్థాలు జరుగుతాయని వివరించడం ప్రధానమైనదిగా భావిస్తున్నారు. ప్రపంచ మహాసముద్రాల దినం 2026 ఇతివృత్తంగా "పునఃకల్పన : మనకు తెలిసిన ప్రపంచం ఆవల, మన సముద్రాలతో ఒక నూతన బంధం" అనబడే అంశాన్ని తీసుకున్నారు. శాస్త్రీయ పరిజ్ఞానాన్ని జోడిస్తూ, ఆవిష్కరణలను ఊతం ఇస్తూ, సాంప్రదాయ పద్ధతులకు మెరుగులు దిద్దుతూ మహాసముద్రాల ఆరోగ్యాలను కాపాడడం కొనసాగాలి. ప్రతి ఏట 13 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్ర జలాల్లోకి చేరుతున్నాయి. నేడు మహాసముద్రాలను డంపింగ్ యార్డులుగా పరిగణించడం ప్రమాదకరం, ఆక్షేపణీయం. దీని వల్ల మహమ్మారి వైరస్‌లు, సునామీలు, తుఫాన్లు, అకాల వర్షాలు, తీవ్ర అనారోగ్యాలు లాంటి విపత్తులు వస్తున్నాయి. నేడు మహాసముద్రాలను కాపాడడానికి దాదాపు 2,000లకు పైగా సంస్థలు కృషి చేయడం ముదావహం.

**లక్షల జీవుల నెలవులు:**

భూమిపై ఉన్న జలవనరుల్లోనే 90 శాతం వరకు జీవావరణం దాగినఉంది.భూమి ఉపరితల జలాల్లో 97 శాతం మహాసముద్రాల్లోనే దాగి ఉన్నాయి. అన్ని మహాసముద్రాల ఘనపరిమాణం 1.35 బిలియన్ క్యూబిక్ కిలోమీటర్లు ఉండగా, సముద్రాల సగటు లోతు 3,700 మీటర్లుగా రికార్డు అయ్యింది. సముద్రాల్లో 2,30,000 రకాల జీవ జాతులు గుర్తించబడినవి. ప్రపంచ మానవాళి దృష్టిని మహాసముద్రాల పరిరక్షణ వైపు మరల్చడంతో పాటు సముద్రాలను నిలబెడితేనే అవి ప్రాణికోటిని కూడా నిలుపుతాయని గుర్తుంచుకోవాలి. దాదాపు 3 బిలియన్ల ప్రజలు సముద్ర జలాలపై పోషకాహారం కోసం ఆధారపడి జీవనోపాధులను పొందుతున్నారని, దాదాపు 10 శాతం ప్రజలు సముద్ర చేపల మీద ఆధారపడి జీవితాలను గడుపుతున్నారని తెలుసుకోవాలి. ప్రభుత్వాలు, సంస్థలు, వ్యక్తులు, పౌర సమాజం చేయి చేయి కలిపి మహాసముద్రాలను పరిక్షించుకోవాలి, రేపటి సుస్థిరాభివృద్ధికి బాటలు వేయాలి. జలమే జీవనాధారమని, సముద్రాలను కాపాడితేనే ఉజ్వల భవిత అని భావిస్తూ సముద్ర దేవతకు రక్షణ గొడుగు పడుతూ, రక్షించమని వేడుకుందాం.

**- మధుసూదన్ రెడ్డి**
**9949700037**

# సాహితీ వాచస్పతి దాశరథి



తెలుగు జాతి గర్వించదగిన సాహితీవేత్త దాశరథి రంగాచార్య. అయన చేసిన బహుముఖ రచనలు అనన్య సామాన్యాలు. అసాధారణ మేథో సంపత్తికి ప్రతిరూపాలు. రంగాచార్య రచనల్లో తెలంగాణదనం నిండుగా పరుచుకొని ఉంటుంది. ప్రగతిశీల భావం ఉప్పొంగుతుంది. వేద విజ్ఞానం ఆధ్యాత్మికతను తట్టి లేపుతుంది. తెలంగాణ గ్రామీణ జన జీవనం సాక్షాత్కారిస్తుంది. అందుకే తెలంగాణ ప్రజలు, పోరాట యోధులు, తీవ్రవాదులు, పీడిత తాడిత ప్రజలు, నిరంకుశ పాలన బాధితులు, చరిత్రకారులు, చివరకు భాగవతోత్తములు... ఒక్కొక్కరికీ ఒక్కొక్క రీతిలో ఆత్మీయ రచయితగా నిలిచారు. ఆయన రచయిత, జీవిత చరిత్రకారుడు మాత్రమే కాదు. తెలుగు, సంస్కృతం, ద్రావిడం, హిందీ, ఉర్దూ, ఇంగ్లీషు భాషలలో గొప్ప పండితుడు, కవి, విమర్శకులు, నాటకకర్త. గొప్ప వక్త. ఏ అంశాన్నైనా అలవోకగా అవలీలగా వీనులకు ఇంపుగా చెప్పగలిగిన వ్యాఖ్యాత. తొలితరం ఉద్యమ రచయిత, తెలంగాణ అజ్ఞాత సాయుధ పోరాట యోధుడు. దాశరథి రంగాచార్యులు 1928, ఆగస్టు 24 న నాటి మహబూబా బాదు జిల్లా, చిన్నగూడూర్ మండలం, చిన్నగూడూర్ లో విద్వాన్ వెంకటాచర్య శ్రీమతి వెంకటమ్మ దంపతులకు జన్మించారు. పుట్టింది పండిత కుటుంబమే అయినా అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు దాశరథి. ఆయన అగ్రజుడు దాశరథి కృష్ణమాచార్యుల నుండి అభ్యుదయ, విప్లవ భావాలను అలవర్చుకున్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఇద్దరూ కలిసి పనిచేశారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం సర్కార్ కు వ్యతిరేకంగా పోరాడారు. తెలంగాణ ఉద్యమ జీవితాన్ని సాహిత్య రూపంలో ప్రజలకు అందించారు రంగాచార్య. తెలంగాణ చరిత్ర, ఉద్యమాలు, ప్రజల జీవితం, సాహిత్యం, సంస్కృతి.. ఇలా తెలంగాణకు సంబంధించిన అన్ని అంశాలను రచనల్లో స్పృశించిన సాటిలేని మేటి రచయిత ఆయన.

ఆయన రచనల్లో పార్శ్వం...

మూడు కావ్యేతిహాసాలను - శ్రీమద్రామాయణము, శ్రీమదాంధ్ర మహాభారతము, శ్రీమద్భాగ వతము, వేదాలు - ఋగ్వేదము, కృష్ణయజుర్వేదము, శుక్ల యజుర్వేదము, సామవేదము, అధర్వణవేదము ఓకే ఒక్కరుగా సంస్కృతం నుంచి వ్యాఖ్యాన సహితంగా ప్రతికృతి చేసిన ఏకైక రచయిత దాశరథి. ఆరవ తరగతి చదువుతున్నప్పుడే తోటి విద్యార్థులను కూడగట్టి నిజాంకు వ్యతిరేకంగా సమ్మె చేశారు. నిజాం రాజ్యం ఆచంద్రార్కం నిలిచి ఉండాలని పాఠశాలల్లో చేసే ప్రార్థన, తాను చేయడానికి రంగాచార్య నిరాకరించి, నిబంధన మేరకు వారి లాగే కుచ్చు రూమీ టోపీ ధరించడానికి తిరస్కరించి బడి నుండి బహిష్కృతులు అయినారు. ఎక్కడా చదువు కాకుండా నిజాం ప్రభుత్వం ఫర్మానా జారీ చేసింది కూడా. పోలీసు నిర్బంధం, చిత్రహింసల నుంచి తప్పించుకుని అజ్ఞాతంలోకి వెళ్ళి నిజాం వ్యతిరేక పోరాటం క్రియాశీలంగా జరిపారు. తర్వాత నిజాం ప్రభుత్వం వారంటు జారీ చేసినా, రంగాచార్య జాడ కనుక్కోలేక పోయింది. నేరుగా సాయుధ పోరాటంలో పాల్గొన్నారు. పగలు బడిలో పిల్లలకు పాఠాలు చెబుతూనే, రాత్రుళ్లు రైతు కూలీలకు ఉద్యమ బోధ చేసేవారు. తొలి నవల 'చిల్లరదేవుళ్లు'ను 1969లో వెలువరించారు. ఈ నవల 1974లో చలన చిత్రంగా వచ్చింది. 'చిల్లరదేవుళ్లు' 1938కి పూర్వపు తెలంగాణ ప్రజల జీవనాన్ని చిత్రిస్తే, తెలంగాణ సాయుధ పోరాటంలోని 194248 సంవత్సరాల మధ్య కాలాన్ని 'మోదుగు పూలు' నవల వర్ణిస్తుంది.

**- రామ కిష్టయ్య సంగన భట్ల**

# మానవ మహోపకారి ప్రవక్త ముహమ్మద్

అరబ్బుల మత, రాజకీయ నాయకుడు, ఇస్లాం చివరి ప్రవక్త ముహమ్మద్ లేదా మహమ్మద్. ముస్లింలు ఇస్లాంను, ఏకేశ్వరోపాసక మతముల ప్రకటనలో చివరి మెట్టుగా భావిస్తారు. ఇస్లాం పరంపర ఆదామ్ ప్రవక్తతో ప్రారంభ మైనది. అనేక ప్రవక్తల గొలుసు క్రమంలో మహమ్మద్ చివరివారు. ముస్లిమేతరులు సాధారణంగా మహమ్మద్ ను ఇస్లాం మత స్థాపకునిగా భావిస్తారు. కాని ఇస్లాం మతం ప్రారంభమైంది ఆది పురుషుడైన ఆదమ్ ప్రవక్తతో అని విశ్వాసం. సాంప్రదాయ ముస్లిం జీవితకర్తల ప్రకారం మహమ్మద్ సి.570లో మక్కాలో జన్మించి, 8వ జూన్, 632లో మదీనాలో పరమ పదించారు. మక్కా, మదీనా రెండూ అరేబియన్ ద్వీపకల్పం లోనివే. ఖురాన్ లో "ముహమ్మద్ " అని పేర్కొన బడింది. ముహమ్మద్ అనే పదానికి అరబ్బీ మూలం హమ్ (హ మ్ ద్) అర్థం. హమ్ ద్ పదానికి ము చేర్చిన ముహమ్మద్ అగును. అంటే శ్లాఘించ బడిన వాడు లేదా కీర్తించ బడినవాడు అని అర్థం. ఈ పేరునే ముహమ్మద్, మొహమ్మద్, మహమ్మద్, మహమ్మదు అని రాస్తారు. టర్కీవాసులు మహ్మెట్ లేదా మహమెట్ అని, అహ్మద్ అనీ పలుకుతారు. మహమ్మద్ తొలి ముస్లిం మూల నివేదిక ప్రకారం 611లో 40 ఏళ్ళ వయసులో హిరా గుహలో ధ్యానం చేస్తుండగా, దివ్య దృష్టిని పొందారు. ఈ విషయాన్ని సమీప వ్యక్తులకు వర్ణిస్తుండగా, దేవ దూత జిబ్రాయిల్ ఆయనకు కనిపించి, ఖురాన్ ప్రవచనాలను గుర్తు పెట్టుకుని, ఇతరులకు బోధిం చమని అల్లాహ్ ఆదేశించినట్లు చెపుతారు. మహమ్మద్, అరబ్బులకు తెలిసిన జుడాయిజమ్ (యూద మతము)ను కాని క్రైస్తవ మతాన్ని కాని పూర్తిగా తిరస్కరించ లేదు. ఇబ్రాహీం ప్రవక్త అవలంబించిన ఇస్లాం మతమును ప్రకటిస్తున్నానని చాటారు. తక్కువ సమయంలోనే అనేకుల విశ్వాసం పొందినా, విగ్రహారాధనా వలంబీకులైన అరబ్ తెగల ద్వేషాన్ని తప్పించు కోవడానికి తాత్కాలికంగా 622లో మక్కా నుండి వలస వెళ్ళి, తన సహచరులతో కలిసి యస్రిబ్ (నేటి మదీనా)లో స్థిరపడినారు. ఇక్కడే మహమ్మద్ తొలి ముస్లిం సముదాయమును స్థాపించి, నాయకులైనారు. తర్వాత ఖురేషులు మరియు మదీనా వాసులైన విశ్వాసులకు మధ్య జరిగిన యుద్ధంలో మహమ్మద్, ఆయన అనుచరులు విజయం సాధించారు. మహమ్మద్ మృతి చెందే నాటికి అరేబియా ద్వీప కల్పాన్ని సమైక్య పరిచి, ఉత్తరాన సిరియా మరియు పాలస్తీనా ప్రాంతాలలో ఇస్లాంను వ్యాపింప చేశారు. మహమ్మద్ తర్వాత ఖలీఫాల నేతృత్వంలో ఇస్లామీయ సామ్రాజ్యం పాలస్తీనా సిరియా, ఇరాక్, ఇరాన్, ఈజిప్టు, ఉత్తర ఆఫ్రికా, స్పెయిన్ దేశాలకు వ్యాపించింది. ముస్లింలు, ముస్లి మేతరుల మధ్య వర్తక సంబంధాలు, మత ప్రచార కార్య కలాపాలు మహమ్మద్ ప్రవచించిన మతాన్ని భూమి నలు చెరగులా వ్యాప్తి చెందించడానికి దోహద పడ్డాయి. ముహమ్మద్ జీవితాన్ని గురించి ఖురాన్, సీరత్ హదీస్ సేకరణలు తెలుపు తున్నాయి. హదిత్ సేకరణలలో ముహమ్మద్ జీవితానికి సంబంధించి అనేక అప్రామాణిక సాంప్రదాయాలు ముస్లిం ముస్లిమేతర పండితులు ఏకగ్రీవంగా అంగీకరిస్తారు. అయితే ముహమ్మద్ చారిత్రక, జీవిత విశేషాలను మాత్రం అందరూ అంగీకరిస్తారు.

20 ఏప్రిల్, 570 లో రబీ అల్‌అవ్వాల్ పన్నెండవ రోజు మక్కాలో ప్రవక్త ముహమ్మద్ జన్మించారని కొందరు ముస్లింలు నమ్ముతారు. షియాల ప్రకారం 26 ఏప్రిల్ 571గా భావిస్తారు.

మహమ్మదు ప్రవక్త, చాలా సంవత్సరాలు వర్తకుడు గాను, ప్రబోధకుడి గానూ గడిపారు. తాను కరవాలాన్ని చేబట్టింది కేవలం 10సంవత్సరాలు మాత్రమే. అదియూ స్వీయ , ముస్లింల రక్షణకొరకు మాత్రమే యుద్ధాలు చేశారు. కొద్దిమంది గల సేనతో, అదియూ అరకొర ఆయుధాలతో యుద్ధాలు చేసి విజయం పొందడం ఆయన విశ్వాస పటుత్వానికి , అల్లాహ్ దయకు ప్రతీక.

622లో ముహమ్మద్ మక్కావీడి మదీనాకు వలస వెళ్ళారు. ఈ వలస తేదీతోనే ఇస్లామీయ క్యాలెండర్ యొక్క మొదటి సంవత్సరం ప్రారంభం అవుతుంది. ఈ శకానికే హిజ్రీ శకం అంటారు. ఇస్లామిక్ క్యాలెండర్లో రబీ ఉల్ అవాల్ 3 వ నెల, దీనిని హిజ్రీ క్యాలెండర్ అని కూడా పిలుస్తారు. అరబిక్‌లో, "రబ్బీ" అనే పదానికి వసంతం అని, "అల్ అవ్వాల్" అంటే మొదటిది అని అర్థం. అందువల్ల రబ్బీ ఉల్ అవ్వాల్ మొత్తంగా 'ది ఫస్ట్ స్ప్రింగ్' గా అనువదించారు. రబీ ఉల్ అవాల్ ఇస్లామిక్ చరిత్రలో అత్యంత ముఖ్యమైన నెల. పవిత్ర ప్రవక్త మొహమ్మద్ (స) జన్మించడం ద్వారా ఈ నెలకు ప్రాముఖ్యత చేకూరింది. ఇది మానవ చరిత్రలో అత్యంత ముఖ్యమైన మరియు గొప్ప సంఘటన. కాబట్టి, ఈ నెలను ప్రవక్త (స) పుట్టిన నెల అని పిలుస్తారు. మహమ్మద్ ప్రవక్త పేరు ఉచ్ఛరించి నపుడు సల్లల్లాహు అలైహివస ల్లమ్ (అతని మీద శాంతి కలుగుగాక) అని పలుకుతారు. ముహమ్మదు ప్రవక్త కొన్నిరోజులు అనారోగ్యం పాలయ్యారు, తదనంతరం 63 సంవత్సరాల వయస్సులో జ్వరం, తలనొప్పి, బలహీనతతో చాలా రోజుల తరువాత మదీనా నగరంలో 8 జూన్ 632 సోమవారం తన భార్య ఈషా ఇంట్లో పరమపదించారు. మరణించిన స్థలంలో, ఈషా ఇంటిలో ఖననం చేయబడ్డారు. తరువాత, ఆయన సమాధి, గ్రీన్ డోమ్ ఆ ప్రదేశంలో నిర్మించబడ్డాయి.



రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ జర్నలిస్ట్



# జాతీయం-అంతర్జాతీయం





## చర్చలతోనే అన్ని సమస్యలకూ పరిష్కారం

భారత్‌తో సరిహద్దు సమస్యలను దౌత్య చర్చల ద్వారా పరిష్కరించుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు నేపాల్ విదేశాంగ మంత్రి శిశిర్ ఖనాల్ పేర్కొన్నారు. పరస్పర గౌరవంతో కూర్చొని మాట్లాడుకుంటే పరిష్కరించుకోలేని సమస్య అంటూ ఏదీ ఉండబోదన్నారు. ఇరుదేశాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని సరిహద్దు సమస్యలను పరిష్కరించుకోవడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇరుదేశాలు కలిసి ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కైలాస మానసరోవర్ యాత్ర చాలా విభిన్నమైన సరిహద్దు పాయింట్ల ద్వారా జరుగుతోందని పేర్కొన్నారు. పర్యాటకుల్లో చాలా మంది నేపాల్ గుండా ప్రయాణిస్తారని.. కాలాపానీ, లిపులేఖ్ ప్రాంతం ద్వారా భారత్, చైనాల మధ్య ఒప్పందాన్ని పునరుద్ధరించడంపైనే తాము ఆందోళన చెందుతున్నామని అన్నారు. కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్‌తో భేటీ అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.కాలాపానీ, లిపులేఖ్ ప్రాంతంలోని భూమి తమదేనని.. నేపాల్ సమ్మతి లేకుండా ఇరు దేశాలు ఆ ఒప్పందాలను చేసుకోలేవని చాలా కాలంగా చెబుతూనే ఉన్నామని ఆ దేశ విదేశాంగ మంత్రి అన్నారు. ఈ విషయాన్ని మరోసారి భారత విదేశాంగ శాఖ దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. కాగితంపై చేసిన పాత వాగ్దానాలకు, క్షేత్రస్థాయిలో నెరవేర్చిన వాస్తవికతకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడమే తమ బాధ్యత అని పేర్కొన్నారు. లిపులేఖ్, లింపియాధురా, కాలాపానీపై నెలకొన్న వివాదంపై నేపాల్ ప్రధాని బాలేంద్ర షా ఇటీవల మాట్లాడుతూ నేపాల్ భూభాగాలను భారత్ ఆక్రమించడమే కాదని, భారత భూభాగాలనూ నేపాల్ ఆక్రమించిందని పేర్కొన్నారు.. కైలాస మానసరోవర్ యాత్ర చాలా విభిన్నమైన సరిహద్దు పాయింట్ల ద్వారా జరుగుతోందని పేర్కొన్నారు. ఇరుదేశాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని సరిహద్దు సమస్యలను పరిష్కరించుకోవడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు ఈ నేపథ్యంలో ఆ దేశ విదేశాంగ మంత్రి సరిహద్దు సమస్యల గురించి వ్యాఖ్యానించడం గమనార్హం. భారత భూభాగాలనూ నేపాల్ ఆక్రమించిందని పేర్కొన్నారు.. కైలాస మానసరోవర్ యాత్ర చాలా విభిన్నమైన సరిహద్దు పాయింట్ల ద్వారా జరుగుతోందని పేర్కొన్నారు.ప్రపంచ వేదికపై వేగంగా ఎదుగుతోన్న భారత్‌తో కలిసి పని చేయడానికి తాము ఎదురు చూస్తున్నట్లు శిశిర్ ఖనాల్ పేర్కొన్నారు. వాణిజ్యం, సరిహద్దు అనుసంధానం,

ఇంధన భాగస్వామ్యం, నీటి వనరుల నిర్వహణ వంటి అంశాలపై భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో చర్చలు జరిపినట్లు తెలిపారు.

## ఇరాన్ వార్‌తో గల్ఫ్‌లో ఆర్థిక సంక్షోభం



అమెరికా, ఇజ్రాయెల్ కలిపి ఇరాన్‌పై దాడి చేస్తే.. ఇరాన్.. గల్ఫ్ దేశాలపై విరుచుకుపడింది. దీంతో యూఏఈ, కువైట్ వంటి గల్ఫ్ దేశాలు భారీగా నష్టపోయాయి. అమెరికాకు ఇవి మిత్ర దేశాలు. నిజానికి ఈ యుద్ధంలో గల్ఫ్ దేశాలకు నేరుగా సంబంధం లేదు. అమెరికా, ఇజ్రాయెల్ లక్ష్యాలకు అనుగుణంగా ఈ యుద్ధం జరుగుతోంది. అమెరికాకు సైనికపరంగా ఆశ్రయం ఇవ్వడమే గల్ఫ్ దేశాలకు శాపంగా మారింది. భారీగా నష్టపోయాయి. విమానాశ్రయాలు, చమురు ఉత్పత్తి కేంద్రాలు వంటివి నాశనమయ్యాయి. ఈ నేపథ్యంలో అమెరికా.. తన మిత్ర దేశాలకు తన వల్ల కలిగిన నష్టాన్ని పూడ్చేందుకు సిద్ధమైంది. ఈ మేరకు అమెరికా ట్రెజర్ డిపార్ట్‌మెంట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో కూడా ఇరాన్ ఆస్తుల్ని వినియోగించాలని నిర్ణయించింది. దీనిలో భాగంగా యూఎస్ ట్రెజరీ డిపార్ట్‌మెంట్ సెక్రెటరీ స్కాట్ బెస్సెంట్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. మిడిల్ ఈస్ట్ యుద్ధం కారణంగా ఆయా దేశాలకు కలిగిన నష్టంపై నివేదిక ఇవ్వాలని అధికారులు ఆదేశించారు.

ఇరాన్ చమురు ట్యాంకర్లు, ఇరాన్ నుంచి సీజ్ చేసిన ఆస్తుల్ని వినియోగించి గల్ఫ్ దేశాలకు సాయం అందిస్తాయా అనేది చూడాలి.ఇరాన్‌కు చెందిన సీజ్ చేసిన బ్యాంక్ అకౌంట్లోని డబ్బుల్ని, ఇతర ఆస్తుల్ని వాడుకుని గల్ఫ దేశాలకు నిధులు సమకూర్చాలని అమెరికా భావిస్తోంది. ఈ విషయంలో త్వరలోనే స్పష్టత రానుంది. మరోవైపు బహ్రెయిన్, కువైట్‌లపై ఇరాన్ దాడి చేస్తోంది. ప్రతిగా అమెరికా కూడా ఇరాన్‌పై దాడి చేస్తోంది. బాలిస్టిక్ మిస్సైల్స్‌తో దాడి చేస్తోంది. ఒకవైపు కాల్పుల విరమణ ఒప్పందం ఉన్నా ఇరు దేశాలు దాడి చేసుకుంటున్నాయి.

మరోవైపు ఇరు దేశాల మధ్య శాంతి చర్చలు కొనసాగుతున్నాయి. త్వరలోనే చర్చలు ముగించాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భావిస్తున్నారు.

## పర్యావరణానికి వరం

● ప్లాస్టిక్ వ్యర్థాలను జెట్ ఇంధనంగా మార్చే సరికొత్త సాంకేతికత!



**బీజింగ్ :**
చైనాకు చెందిన నాంజిగ్ ఫారెస్ట్రీ యూనివర్శిటీ, త్సింగ్హువా యూనివర్సిటీలకు చెందిన పరిశోధకులు ప్లాస్టిక్ వ్యర్థాలతో జెట్ ఇంధనానికి సమానమైన ఇంధనాన్ని అభివృద్ధి చేశారు. నేచర్ జర్నల్‌లో ప్రచురితమైన వీరి అధ్యయనం ప్రకారం ఈ కొత్త ప్రక్రియ హైడ్రోజన్ సమక్షంలో అధిక ఉష్ణోగ్రతల వద్ద ప్లాస్టిక్‌ను విచ్ఛిన్నం చేస్తుంది. సింగిల్ అటామిక్ ఉత్ప్రేరకాల యుగంలోకి ప్రవేశించినప్పటి నుంచి తమ బృందం ఉత్ప్రేరక దృక్కోణంలో ప్లాస్టిక్ హైడ్రోజనోలిసిస్ ప్రక్రియలపై పరిశోధనలు చేస్తోందని ఈ పరిశోధనా పత్రం సహ రచయితలు, ప్రొఫెసర్లు యాడాంగ్ లీ, డింగ్‌షెంగ్ వాగ్‌లు 'టెక్ ఎక్స్‌ప్లోర్'కి తెలిపారు.సంప్రదాయ ప్లాస్టిక్ హైడ్రోజనేషన్ అనేది నియంత్రించడానికి వీల్లేని విధంగా విస్తృత ఉత్పత్తులను ఇస్తుంది. పరమాణు స్థాయిలో యాక్టివ్ సెంటర్‌ను డిజైన్ చేయడం ద్వారా నాణ్యమైన జెట్ ఇంధనం తయారు చేయవచ్చని పరిశోధకులు గుర్తించారు. అనేక ఉత్ప్రేరకాలను పరిశీలించిన తరువాత కో ఏఐ ఆక్సైడ్‌పై ఉన్న ఐసోలేటెడ్ రుథేనియం సైట్లు సాధారణ వాతావరణ పీడనం వద్ద స్టైరిన్‌ను ఇథైల్ సైక్లో హెక్సేన్‌గా మార్చగలమని కనుగొన్నామని లీ, వాంగ్ వివరించారు. ప్లాస్టిక్ నుంచి లభించిన జెట్ ఇంధనం ఆకర్షణీయమైన ఇంధన లక్షణాలను కలిగి ఉండటం తమను ఆశ్చర్యపరిచిందన్నారు.

## భారత్‌లో 'బర్త్ రేట్' తగ్గుదలపై ఎలాన్ మస్క్ ఆందోళన



ప్రపంచ కుబేరుడు, స్పేస్‌ఎక్స్ సీఈవో ఎలాన్ మస్క్ భారత్‌కు సంబంధించి చేసిన ఓ సోషల్ మీడియా పోస్ట్ చర్చనీయాంశం అయ్యింది. భారత్ లో జననాల రేటు గణనీయంగా తగ్గుతోందని, ఇది జనాభా స్థిరత్వానికి అవసరమైన ప్రతిస్థాపన స్థాయి కంటే కిందకు పడిపోయిందని ఆయన పేర్కొన్నారు. ఈ అంశంపై మీడియా సంస్థ 'ఏఎఫ్ పోస్ట్' షేర్ చేసిన డేటాను ప్రస్తావిస్తూ మస్క్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. భారత్‌లో జననాల రేటు ప్రతిస్థాపన స్థాయి కంటే తగ్గిందని, ముఖ్యంగా బాగా చదువుకున్న వారిలో ఈ రేటు చాలా ఏళ్ల క్రితమే పడిపోయిందని తన పోస్టులో పేర్కొన్నారు.భారతదేశ చరిత్రలో తొలిసారిగా మొత్తం సంతానోత్పత్తి రేటు ప్రతి మహిళకు 2.1 పిల్లలు అనే ప్రతిస్థాపన స్థాయి కంటే కిందకు పడిపోయిందని 'ఏఎఫ్ పోస్ట్' నివేదిక వెల్లడించింది. గత దశాబ్ద కాలంలోనే ఈ రేటు 2.3 నుంచి 1.9కి క్షీణించిందని తెలిపింది. ఢిల్లీలో అయితే ఈ రేటు 1.2 కి పడిపోయిందని, ఇది ఫిన్‌లాండ్ కంటే కూడా తక్కువని నివేదిక పేర్కొన్నది. ఐక్యరాజ్యసమితి పాపులేషన్ ఫండ్ విడుదల చేసిన 'స్టేట్ ఆఫ్ వరల్డ్ పాపులేషన్ రిపోర్ట్ 2025' కూడా ఇదే విషయాన్ని ధ్రువీకరించింది. భారతదేశంలో సంతానోత్పత్తి రేటు 1.9గా నమోదైందని, ఇది జనాభా స్థిరత్వానికి అవసరమైన 2.1 ఒటే తక్కువ అని స్పష్టం చేసింది.

సంతానోత్పత్తి రేటు ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో ప్రతి తరం మునుపటి తరం కంటే చిన్నదిగా మారి దేశ జనాభా క్రమంగా తగ్గుముఖం పట్టే అవకాశం ఉంటుందని నివేదిక విశ్లేషించింది. అయితే జననాల రేటు తగ్గుతున్నప్పటికీ 146 కోట్లకు పైగా జనాభాతో భారత్ ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా కొనసాగుతోంది. 2023లో చైనాను అధిగమించి భారత్ ఈ స్థానానికి చేరుకుంది. విద్య, పట్టణీకరణ పెరగడం,

మహిళలు ఉద్యోగాల్లో చేరడం, మారుతున్న కుటుంబ ప్రాధాన్యతలు వంటివి జననాల రేటు తగ్గడానికి ప్రధాన కారణాలని నిపుణులు విశ్లేషిస్తున్నారు. మరోవైపు దేశంలో ఇప్పటికీ సామాజిక, ఆర్థిక అసమానతలు, ప్రసూతి మరణాలు, లింగ వివక్ష వంటి సవాళ్లు ఉన్నాయని యూఎన్‌ఎఫ్‌పీఏ నివేదిక తెలిపింది.

## రాజకీయాల్లోకి రాఘవ లారెన్స్



**తమిళనాడు, జూన్ 7 (ఎ.ఎం.ఎస్):**
ప్రముఖ నటుడు, దర్శకుడు రాఘవ లారెన్స్రా జకీయ అరంగేట్రంపై తమిళనాట జోరుగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. విజయ్నే తృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) తరఫున ఆయన తిరుచ్చి ఈస్ట్ అసెంబ్లీ ఉపఎన్నిక లో పోటీ చేయబోతున్నారంటూ మీడియాలో విస్తృతంగా కథనాలు వస్తున్నాయి. ఈ ప్రచారంపై స్పందించిన లారెన్స్.. తన భవిష్యత్తుకు సంబంధించి ఒక అత్యంత కీలకమైన నిర్ణయాన్ని జూన్ 11న ప్రకటించనున్నట్లు తెలిపారు. ఈ స్పందన ద్వారా ఉత్కంఠను మరింత పెంచారు.తమిళనాడులోని 'తిరుచ్చి ఈస్ట్' అసెంబ్లీ నియోజకవర్గానికి త్వరలో ఉపఎన్నిక జరగనుంది. సీఎం విజయ్ రాజీనామాతో ఈ స్థానం ఖాళీ అయ్యింది. ఈ అసెంబ్లీ స్థానానికి జరిగే ఉపఎన్నికలో విజయ్ పార్టీ టీవీకే అభ్యర్థిగా రాఘవ లారెన్స్ బరిలోకి దిగుతారని వార్తలు వెల్లువెత్తాయి. సోషల్ మీడియాతోపాటు ప్రధాన మీడియా ఛానెళ్లలోనూ ఇదే అంశంపై చర్చ జరగడంతో లారెన్స్ రాజకీయ ప్రవేశం ఖాయమనే సంకేతాలు వెలువడ్డాయి. ఈ వార్తలు శ్రుతిమించడంతో రాఘవ లారెన్స్ స్వయంగా ఒక అధికారిక ప్రకటన విడుదల చేశారు.'గత కొన్ని రోజులుగా తాను తిరుచ్చి ఈస్ట్ ఉపఎన్నికలో పోటీ చేస్తున్నట్లు వస్తున్న వార్తలపై క్లారిటీ కోసం మీడియా మిత్రులు నన్ను సంప్రదిస్తున్నారు. ఈ ఊహాగానాలకు తెరదించడానికే ఈ ప్రకటన చేస్తున్నాను' అని ఆయన తన నోట్‌లో పేర్కొన్నారు. తాను ప్రస్తుతం లోకేష్ కనగరాజ్ సమర్పణలో వస్తున్న 'బెంజ్' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నానని, ఆ షెడ్యూల్ జూన్ 10తో ముగుస్తుందని స్పష్టంచేశారు. తన ప్రకటనకు ముగింపు ఇస్తూ లారెన్స్ మరింత ఆసక్తిని రేకెత్తించారు. 'షూటింగ్ పూర్తయిన మరుసటి రోజు అంటే జూన్ 11న గురువారం ఉదయం 9:30 గంటలకు మా అమ్మ ఆశీస్సులతో నా జీవితానికి సంబంధించిన ఒక అత్యంత ముఖ్యమైన నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటిస్తా' అని వెల్లడించారు.అయితే రాఘవ లారెన్స్ నిజంగానే రాజకీయాల్లోకి వస్తారా.. వస్తే ఏ పార్టీ నుంచి పోటీ చేస్తారు..

ఆయన పొలిటికల్ ఎంట్రీ గురించే ప్రకటన చేస్తారా..? లేదంటే మరేదైనా కొత్త విషయం ప్రకటిస్తారా..? అనే ప్రశ్నలకు సమాధానం తెలియాలంటే జూన్ 11 వరకు ఆగాల్సిందే. ఆయన ప్రకటన కోసం అభిమానులు, రాజకీయ వర్గాలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.

## సామాన్యుడిపై మరో భారం



**ఢిల్లీ ,జూన్ 7 (ఎ.ఎం.ఎస్):**
ద్రవ్యోల్బణం, నిత్యావసరాల ధరలతో అల్లాడిపోతున్న సామాన్య ప్రజలపై, కేంద్ర ప్రభుత్వం, చమురు కంపెనీలు మరో భారీ భారాన్ని మోపాయి. గృహ అవసరాల కోసం వినియోగించే 14.2 కిలోల డొమెస్టిక్ ఎల్‌పీజీగ్యాస్ సిలిండర్ ధరను పెంచుతూ తాజాగా నిర్ణయం తీసుకున్నాయి. తాజా సవరణ ప్రకారం ప్రతి సిలిండర్‌పై రూ.29 మేర ధరను పెంచారు. ఈ ధరల పెంపుతో దేశ రాజధాని ఢిల్లీలో నిన్నటివరకు రూ.913 గా ఉన్న 14.2 కిలోల గృహ వినియోగ సిలిండర్ ధర, ఇప్పుడు ఏకంగా రూ.942 కి చేరుకుంది. పెరిగిన ఈ కొత్త ధరలు జూన్ 7వ తేదీ నుంచే దేశవ్యాప్తంగా అమల్లోకి వస్తాయని అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఢిల్లీతో పాటు దేశంలోని అన్ని ప్రధాన నగరాలు, రాష్ట్రాల్లోనూ ఈ ధరల పెరుగుదల స్థానిక పన్నులను బట్టి వర్తించనుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరల్లో వస్తున్న హెచ్చుతగ్గులు, దిగుమతి వ్యయం పెరగడం వల్లే ఈ ధరలను సవరించాల్సి వచ్చిందని పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే, ఇప్పటికే పెరిగిన కూరగాయలు, నిత్యావసర వస్తువుల ధరలతో సతమతమవుతున్న మధ్యతరగతి మరియు పేద కుటుంబాల బడ్జెట్‌పై ఈ హఠాత్తు నిర్ణయం మరింత అదనపు భారాన్ని వేయనుంది.

ఒకేసారి దాదాపు ముప్పై రూపాయల వరకు గ్యాస్ ధర పెరగడంపై ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## భారత్‌లో కశ్మీర్ అంతర్భాగం


పర్వతనేని హరీశ్

**ఢిల్లీ ,జూన్ 7 (ఎ.ఎం.ఎస్):**
ఈటీవీ భారత్: ఐక్యరాజ్యసమితి (ఐరాస) జనరల్ అసెంబ్లీ సమావేశాల్లో జమ్మూకశ్మీర్ అంశాన్ని ప్రస్తావించిన పాకిస్థాన్‌కు భారత్ గట్టిగా కౌంటర్ ఇచ్చింది. కశ్మీర్.. భారత్‌లో అంతర్భాగమని, ఆ వాస్తవాన్ని పాక్ మార్చలేదని స్పష్టం చేసింది. భారత్‌కు చెందిన అంతర్గత వ్యవహారాన్ని అంతర్జాతీయ వేదికపై లేవనెత్తడం అనవసరమని, అబద్ధపు కథనాలు, పక్షపాతపూరిత ప్రచారాలకు ఐరాస వేదికలను ఉపయోగించవద్దని హెచ్చరించింది. ఈ మేరకు ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ పాకిస్థాన్‌పై తీవ్రస్థాయిలో స్పందించారు. జనరల్ అసెంబ్లీలో జరిగిన చర్చలో పాకిస్థాన్ శాశ్వత ప్రతినిధి అసీమ్ ఇఫ్తిఖార్ అహ్మద్ జనరల్ జమ్మూకశ్మీర్ అంశాన్ని ప్రస్తావించారు. దీనిపై వెంటనే స్పందించిన భారత ప్రతినిధి హరీశ్, జమ్మూకశ్మీర్‌కు సంబంధించిన అన్ని విషయాలు పూర్తిగా భారత్‌లోని అంతర్గత వ్యవహారాలేనని స్పష్టం చేశారు. భద్రతా మండలి సభ్యత్వం అనేది ఒక గొప్ప బాధ్యత అని అలాంటి స్థానాన్ని పక్షపాతపూరిత, తప్పుడు ప్రచారాలకు వేదికగా మార్చడం బాధ్యతారాహిత్యమని వ్యాఖ్యానించారు.

## వినియోగదారులకు ఊరట

### : వంటనూనెల ప్యాకేజీలకు ప్రామాణిక సైజులు నిర్ధారణ!



**ఢిల్లీ ,జూన్ 7 (ఎ.ఎం.ఎస్):**
వంటనూనెలు, కొవ్వు పదార్థాల (ఫ్యాట్స్)కు సంబంధించిన ప్యాకేజీలన్నీ ఇకపై ఒకే ప్రామాణిక సైజుల్లో ఉండాలని కేంద్ర వినియోగ వ్యవహారాల శాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు 2023 డిసెంబరు 29 నాటి ప్రామాణిక నిర్వహణ నిబంధనలను (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్) సవరిస్తూ లీగల్ మెట్రాలజీ ఫ్రేమ్‌వర్క్ కింద ఉత్తర్వులు జారీ చేసింది. దీని ప్రకారం ఇక నుంచీ వంటనూనెలు, కొవ్వుపదార్థాల ప్యాకేజీలు 200, 500 ఎంఎల్/గ్రామ్, 1, 2, 3, 4, 5, 15, 20 లీటర్లు/కేజీల్లో మాత్రమే ఉండాలని పేర్కొంది. నూనె ప్యాకెట్ల కొలతను లీటర్లు, మిల్లీలీటర్లలో చూపినట్లయితే.. దానికి సమానమైన బరువును గ్రాముల్లో పొందుపరచాలి. దీనివల్ల వినియోగదారులు విభిన్న కొలతల్లో ఉన్న నూనెల ధరలను అంచనా వేసుకొని అనువైనదాన్ని ఎంచుకోడానికి వీలవుతుంది. దేశీయంగా ఉత్పత్తి అయ్యే, విదేశాల నుంచి దిగుమతి అయ్యే వంటనూనెలు అన్నింటికీ ఈ కొత్త నిబంధనలు వర్తిస్తాయి

. ఈ కొత్త ప్యాకేజీ ప్రమాణాల అమలుకు మూడు నెలల గడువు ఇచ్చారు. మార్కెట్లో ప్రస్తుతం ఒక్కో ఉత్పత్తిదారు ఒక్కో తీరు కొలతల్లో నూనెలు విక్రయించడం వల్ల ఆయా బ్రాండ్ల ధరలను వినియోగదారులు బేరీజు వేసుకోలేని పరిస్థితి ఉంది . ఈ నిబంధనలు పామాయిల్, సోయాబీన్, పొద్దుతిరుగుడు, దీని ప్రకారం ఇక నుంచీ వంటనూనెలు, కొవ్వుపదార్థాల ప్యాకేజీలు 200, 500 ఎంఎల్/గ్రామ్, 1, 2, 3, 4, 5, 15, 20 లీటర్లు/కేజీల్లో మాత్రమే ఉండాలని పేర్కొంది దానికి సమానమైన బరువును గ్రాముల్లో పొందుపరచాలి. దీనివల్ల వినియోగదారులు విభిన్న కొలతల్లో ఉన్న నూనెల ధరలను అంచనా వేసుకొని అనువైనదాన్ని ఎంచుకోడానికి వీలవుతుంది.

దేశీయంగా ఉత్పత్తి అయ్యే, విదేశాల నుంచి దిగుమతి అయ్యే వంటనూనెలు అన్నింటికీ ఈ కొత్త నిబంధనలు వర్తిస్తాయి. ఒక్కో తీరు కొలతల్లో నూనెలు విక్రయించడం వల్ల ఆయా బ్రాండ్ల ధరలను వినియోగదారులు బేరీజు వేసుకోలేని పరిస్థితి ఉంది. ఈ అయోమయానికి చెక్ పెట్టేందుకు వంటనూనెల తయారీ పరిశ్రమకు సంబంధించిన సంఘాలతో చర్చల అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు వినియోగ వ్యవహారాల శాఖ వెల్లడించింది. ఈ నిబంధనలు పామాయిల్, సోయాబీన్, పొద్దుతిరుగుడు, ఆవాలు, వేరుశనగ, నువ్వులు, రైస్‌బ్రాన్, కాటన్‌సీడ్,

కార్న్‌సీడ్ లాంటి ప్రధాన నూనెలన్నింటికీ వర్తిస్తాయి. 200 ఎంఎల్/గ్రాములోపు ఉన్న ప్యాకేజీలకు ఈ ప్రామాణిక నిబంధనలు వర్తించవు.

## ప్రపంచానికి వాతావరణ ముప్పు

## పసిఫిక్‌లో వేడెక్కిన జలాలు.. అధికారికంగా 'ఎల్‌నినో' ప్రారంభం!



**న్యూఢిల్లీ ,జూన్ 7 (ఎ.ఎం.ఎస్):**
ప్రస్తుతం పసిఫిక్ మహా సముద్రంలో వస్తున్న ఒక పెద్ద మార్పు ప్రపంచవ్యాప్తంగా వాతావరణ శాస్త్రవేత్తల దృష్టిని ఆకర్షించింది. 'యూరోపియన్ సెంటర్ ఫర్ మీడియం రేంజ్ వెదర్ ఫోర్‌కాస్ట్'(ఈసీఎండబ్ల్యూఎఫ్) తాజా నివేదిక ప్రకారం ఉష్ణ మండల పసిఫిక్ మహా సముద్రం అధికారికంగా ఎల్ నినో ప్రారంభాన్ని సూచించే కీలకమైన ఉష్ణోగ్రత పరిమితిని దాటింది.

ఈ వేడెక్కే ధోరణులను ధ్రువీకరించే హై రిజల్యూషన్ డేటాను అందించడంలో 'యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ' కీలక పాత్ర పోషించింది. భారతదేశంలో రుతు పవనాల కాలంలో ఎల్ నినో ప్రారంభం కావడం అనేది అత్యంత అరుదుగా సంభవించే పరిణామం. ఇది దేశంలో వర్షపాతం తగ్గడానికి, మన వ్యవసాయ రంగంలో గణనీయమైన సవాళ్లు ఏర్పడేందుకు దారి తీస్తుంది. రుతు పవనాలు జూన్ 4న కేరళ తీరాన్ని తాకాయి. ఇది సాధారణం కన్నా మూడు రోజులు ఆలస్యంగా జరిగింది. సీనియర్ వాతావరణశాస్త్రవేత్త ఎం రాజీవన్ తదితరులు ఎల్ నినోతో ముడిపడివున్న వాతావరణ మార్పులు ఇప్పటికే వ్యక్తమవుతున్నాయని తెలిపారు. అయితే దీనిని అధికారికంగా ప్రకటించాలంటే ఈ పరిస్థితులు మూడు నెలల పాటు కొనసాగాల్సి ఉంటుంది. భారత వాతావరణ శాఖ ఈ సంవత్సరం సాధారణం కంటే తక్కువ వర్షపాతాన్ని ఇప్పటికే అంచనా వేసింది. ఆశించిన వర్షపాతం దీర్ఘకాలిక సగటులో 90 శాతంగా ఉంటుందని తెలిపింది. సీజన్ నడుస్తున్న కొద్దీ పసిఫిక్ వేడెక్కడం, ఇతర వాతావరణ చోదకాలతో ఎలా సంరక్షణ చెందుతుందో శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంటారు. వారు ఎల్ నినో పరిస్థితుల కారణంగా తలెత్తే వైవిధ్యాలకు అనుగుణంగా దేశం సిద్ధం అయ్యేందుకు తగిన సమాచారాన్ని అందిస్తారు.

## భారత్, చైనాలది 2 వేల సంవత్సరాల బంధం

**బీజింగ్:**
భారత్, చైనాలు గత రెండు వేల సంవత్సరాలుగా ఒకదాని భాషను మరొకటి నేర్చుకుంటూ, ఆలోచనలను పరస్పరం పంచుకుంటున్నాయని బీజింగ్‌లో భారత రాయబారి విక్రమ్ దొరైస్వామి వ్యాఖ్యానించారు. ఇరుదేశాల సంబంధాల్లో ఇవి నిర్ణయాత్మక లక్షణంగా నిలుస్తున్నాయన్నారు. గతనెల చైనాలో భారత రాయబారిగా బాధ్యతలు స్వీకరించిన దొరైస్వామి.. బీజింగ్ ఫారెన్ స్టడీస్ యూనివర్సిటీ (బీఎఫ్‌ఎస్‌యూ)ని సందర్శించి అక్కడి విద్యార్థులు, అధ్యాపకులతో ముచ్చటించారు. ఇరుదేశాలు మౌర్యులకాలం నుంచి ఆధునిక యుగం వరకు తమ జ్ఞానం, తత్వశాస్త్రం, కళాత్మక సంప్రదాయాలు, సాంకేతిక, ఆవిష్కరణలు పంచుకుంటూ పరస్పరం లబ్ధి పొందిన విధానాన్ని విక్రమ్ వివరించారు. విదేశీ భాషల ప్రముఖ సంస్థ అయిన బీఎఫ్‌ఎస్‌యూ తమిళం, హిందీ, బెంగాలి, . ఇరుదేశాల సంబంధాల్లో ఇవి నిర్ణయాత్మక లక్షణంగా నిలుస్తున్నాయన్నారు. గతనెల చైనాలో భారత రాయబారిగా బాధ్యతలు స్వీకరించిన దొరైస్వామి.. బీజింగ్ ఫారెన్ స్టడీస్ యూనివర్సిటీ (బీఎఫ్‌ఎస్‌యూ)ని సందర్శించి అక్కడి విద్యార్థులు, అధ్యాపకులతో ముచ్చటించారు. ఇరుదేశాలు మౌర్యులకాలం నుంచి ఆధునిక యుగం వరకు తమ జ్ఞానం, తత్వశాస్త్రం, కళాత్మక సంప్రదాయాలు, సాంకేతిక, ఆవిష్కరణలు సంస్కృతం, ఉర్దూ, పంజాబీ సహా మొత్తం 102 భాషల్లో కోర్సులను అందిస్తోంది.




# వరంగల్ | ఖమ్మం | నల్లగొండ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## ప్రజావాణికి వినతులతో హాజరుకావాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్ జిల్లా జూన్ 07 (వుదయం ప్రతినిధి) :**
జిల్లా ప్రజల సమస్యల పరిష్కారానికి వేదికగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. అదేవిధంగా రెవెన్యూ డివిజన్ పరిధిలో డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు ఆమె వెల్లడించారు. ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులు, వినతులకు సంబంధించిన దరఖాస్తులతో ప్రజావాణికి హాజరై సంబంధిత అధికారులకు వివరాలు అందజేయాలని సూచించారు. ప్రజావాణి ద్వారా స్వీకరించిన ప్రతి దరఖాస్తును ప్రత్యేకంగా పరిశీలించి, సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకుంటారని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

### ఆదర్శ పాఠశాలల బాలికల హాస్టళ్లలో
## నాన్‌టీచింగ్ పోస్టుల భర్తీ

* అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో 8 ఖాళీలు
* మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తుల ఆహ్వానం
* ఈ నెల 10వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు గడువు




**జనగామ, జూన్ 07 (వుదయం ప్రతినిధి) :**
జిల్లాలోని నాలుగు టైప్-IV ఆదర్శ పాఠశాలల బాలికల వసతి గృహాలలో ఖాళీగా ఉన్న నాన్‌టీచింగ్ పోస్టులను అవుట్‌సోర్సింగ్ విధానంలో భర్తీ చేయుటకు అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి సందీప్ కుమార్ ఝా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

**ఖాళీల వివరాలు:**
కొడకండ్ల: ఏఎన్‌ఎం (01)
జఫర్‌గఢ్: ఏఎన్‌ఎం (01), అసిస్టెంట్ కుక్ (01), వాచ్ ఉమెన్ (01)
స్టేషన్ ఘన్‌పూర్: కేర్ టేకర్ కం వార్డెన్ (01), ఏఎన్‌ఎం (01)
బచ్చన్నపేట: హెడ్ కుక్ (01), అసిస్టెంట్ కుక్ (01)
(మొత్తం ఖాళీలు: 08)
అర్హతలు గౌరవ వేతనం:
కేర్ టేకర్ కం వార్డెన్: డిగ్రీతో పాటు D.Ed./B.Ed. ఉత్తీర్ణత (వేతనం: రూ.12,500/)
ఏఎన్‌ఎం: ఇంటర్, ఏఎన్‌ఎం శిక్షణ (వేతనం: రూ.7,800/)
హెడ్ కుక్: 10వ తరగతి, వంట అనుభవం (వేతనం: రూ.7,800/)
అసిస్టెంట్ కుక్: 7వ తరగతి ఉత్తీర్ణత (వేతనం: రూ.6,500/)వాచ్ ఉమెన్: 10వ తరగతి, సెక్యూరిటీ శిక్షణ (వేతనం: రూ.8,710/) వయోపరిమితి ఎంపిక విధానం, అభ్యర్థుల వయస్సు 40 ఏళ్ల లోపు ఉండాలి (ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 5 ఏళ్లు, దివ్యాంగులకు 10 ఏళ్ల సడలింపు ఉంటుంది). స్థానికత ఆధారంగా, వసతి గృహానికి సమీపంలో నివసించే మహిళలకు ఎంపికలో ప్రాధాన్యత ఇస్తారు.

**దరఖాస్తు విధానం**
ఆసక్తి గల మహిళా అభ్యర్థులు తమ ఒరిజినల్ విద్యార్హత సర్టిఫికెట్లతో పాటు రెండు సెట్ల జిరాక్స్ ప్రతులను జత చేసిన దరఖాస్తులను
ఈ నెల 10వ తేదీ సాయంత్రం 5:00 గంటల లోపు జనగామలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో సమర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# విద్యా రంగంలో సరికొత్త విప్లవం

**'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్' పాఠశాలల నిర్మాణం: డిప్యూటీ సీఎం భట్టి**



**ఖమ్మం వుదయం బ్యూరో బోనకల్, జూన్ 07:**
అత్యుత్తమ విద్యా వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం చేపట్టిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదివారం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గ పరిధిలోని బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామంలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల విద్యాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్., సంబంధిత శాఖల అధికారులు ఉప ముఖ్యమంత్రికి నిర్మాణ పనుల పురోగతిని వివరించారు.విద్యాలయ ఆవరణలో కాలినడకన తిరుగుతూ పరిపాలనా భవనం, జూనియర్, సీనియర్ హాస్టళ్లు, తరగతి గదులు, ల్యాబ్ గదుల నిర్మాణ పనులను ఉప ముఖ్యమంత్రి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ విద్యకు ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. విద్య కోసం ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయి వ్యయం కాదని, భవిష్యత్ తరాలను శక్తివంతంగా తీర్చిదిద్దే పెట్టుబడి అని అన్నారు. దేశంలోనే అత్యుత్తమ విద్యా వాతావరణాన్ని ప్రభుత్వ విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తోందన్నారు.నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతూ నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. పనుల్లో ఎక్కడా నాణ్యత లోపించకుండా అత్యున్నత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు.విద్యార్థుల భవిష్యత్‌కు పునాదిగా నిలిచే ఈ విద్యా సంస్థ నిర్మాణంలో, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండరాదని స్పష్టం చేశారు.
పనుల పురోగతిపై అధికారులు పరిపాలనా భవనానికి సంబంధించిన బ్లాక్2, 3, 4 ల్యాబ్ భవనాల జీ ప్లస్ వన్ స్లాబ్ పనులు పూర్తయ్యాయని, బ్లాక్4 తరగతి గదుల జీ ప్లస్ టూ స్లాబ్ పనులు పూర్తయ్యాయని తెలిపారు. సీనియర్ హాస్టళ్లలో ఒక బ్లాక్‌లో గ్రౌండ్ ఫ్లోర్ స్లాబ్ పనులుకొనసాగుతుండగా, మూడు బ్లాక్‌ల పునాది పనులు పూర్తయ్యా యని వివరించారు.జూనియర్ హాస్టళ్లలో రెండు బ్లాక్‌ల నిర్మాణ పనులు పూర్తికాగా, మరో రెండు బ్లాక్‌ల పునాది పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, సుడా చైర్మెన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నిర్మాణ సంస్థ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

### బాలికల భద్రతకు కరాటే శిక్షణ తప్పనిసరి
## మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత



**సూర్యాపేట, జూన్ :07 (వుదయం ప్రతినిధి)**
నేటి సమాజంలో బాలికల ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరమని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత అన్నారు.సూర్యాపేటలోని సద్దుల చెరువు వద్ద నిర్వహించిన కరాటే సర్టిఫికేట్ ప్రదాన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. కరాటే శిక్షణ పొందిన చిన్నారులు తెల్ల డ్రెస్‌లో సర్టిఫికెట్లు చేతబట్టి సంతోషంగా ఫోటోలకు పోజులిచ్చారు.
ఈ సందర్భంగా నివేదిత మాట్లాడుతూ, "కరాటే కేవలం క్రీడ మాత్రమే కాదు. ఇది శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంచుతుంది. ముఖ్యంగా బాలికలు ఆత్మవిశ్వాసంతో ఎదగడానికి, ఎలాంటి ఆపద వచ్చినా తమను తాము రక్షించుకోవడానికి కరాటే ఎంతో ఉపయోగపడుతుంది" అని అన్నారు.

యువత వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలని ఆమె పిలుపునిచ్చారు. చిన్న వయసు నుంచే క్రీడల్లో పాల్గొంటే ఆరోగ్యంగా ఉంటూనే క్రమశిక్షణ అలవడుతుందని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, కౌన్సిలర్ నామ అరుణ, కరాటే శిక్షకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శిక్షణ ఇచ్చిన గురువులను, సర్టిఫికెట్ అందుకున్న చిన్నారులను అధికారులు అభినందించారు.

## ఎన్టీఆర్ విగ్రహంపై దాడి నీచాతినీచం

* గోసుకొండ వెంకటేష్ మండిపాటు





**చండూరు - మర్రిగూడ జూన్ 07 (వుదయం ప్రతినిధి) :**
తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహంపై నల్లగొండలో కొందరు దుండగులు దాడికి తెగబడటం అత్యంత హేయమైన చర్య అని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ మాజీ ఉపాధ్యక్షుడు గోసుకొండ వెంకటేష్ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తెలంగాణ ప్రాంతంలో శతాబ్దాలుగా వేరూనుకుపోయిన పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేసి, ఇక్కడి సామాన్య ప్రజలకు నిజమైన స్వాతంత్ర్యం కల్పించిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. అలాంటి యుగపురుషుడిని కేవలం ఒక ప్రాంతానికి పరిమితం చేస్తూ, ఆయనపై ప్రాంతీయ ముద్ర వేసేందుకు కొందరు నీచులు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగు ప్రజల సంక్షేమం, ఆత్మగౌరవం కోసమే నిరంతరం శ్రమించిన ఎన్టీఆర్ విగ్రహంపై దాడి చేసిన వారిని తక్షణమే గుర్తించి, కఠినంగా శిక్షించాలని దళిత విభాగం రాష్ట్ర కమిటీ తరపున తెలంగాణ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రగతిలో ఎన్టీఆర్ చరిత్ర సువర్ణాక్షరాలతో లిఖించబడి ఉందని ఈ సందర్భంగా వెంకటేష్ గుర్తుచేశారు. 1983లో అధికారంలోకి వచ్చిన తర్వాత వెనుకబడిన నల్లగొండ, మిర్యాలగూడ, భువనగిరి ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి, రూ.2 కే కిలో బియ్యం పథకంతో జిల్లాలోని 4.5 లక్షల మంది వ్యవసాయ కూలీలు, గీత కార్మికులు, బీడీ కార్మికుల ఆకలి బాధలను తీర్చిన సంజీవని ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. కరణం, మునసబు వ్యవస్థలను రద్దు చేసి వీఆర్వో, ఎంఆర్వో వ్యవస్థలను తీసుకురావడం ద్వారా వేలాది మంది పేద రైతులకు భూమి పట్టాలు అందించారని, జిల్లాలో ఇళ్లు లేని 62,000 మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడమే కాకుండా 78,000 పక్కా ఇళ్లను నిర్మించి ఇచ్చారని తెలిపారు. నాగార్జునసాగర్ కుడికాలువ ఆధునికీకరణ ద్వారా జిల్లాలో 2 లక్షల ఎకరాలకు సాగునీరు అందించిన ఘనత ఆయనదేనన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడం వల్లే జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రాజకీయ అధికారం దక్కిందని, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, మద్యనిషేధం వంటి చారిత్రాత్మక నిర్ణయాలు నల్లగొండ జిల్లా మహిళల జీవితాల్లో వెలుగులు నింపాయని వివరించారు. ఎన్టీఆర్ ఆశయాల కొనసాగింపుగా ఆ తర్వాత చంద్రబాబు నాయుడు హయాంలో డ్వాక్రా సంఘాలు, దీపం పథకం ద్వారా జిల్లా మరింత లబ్ధి పొందిందని,
నల్లగొండ ప్రజల గుండెల్లో నిలిచిన అలాంటి మహనీయుడి విగ్రహాన్ని అవమానించడం క్షమించరాని నేరమని వెంకటేష్ స్పష్టం చేశారు.

## 10న రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు

*** సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**



**హనుమకొండ, జూన్ 07 (వుదయం ప్రతినిధి) :**
ధరల పెరుగుదలను నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో ఈ నెల 10న రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు తెలిపారు.రోజు రోజుకు నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, సామాన్యుడు బతికే పరిస్థితి లేకుండా పోయిందని ,బియ్యం, పప్పులు, నూనెలు, గ్యాస్, పెట్రోల్, డీజిల్, చివరకు కూరగాయల ధరలు కూడా సామాన్య, మధ్యతరగతి కుటుంబాల బడ్జెట్‌ను అతలాకుతలం చేస్తున్నాయని తెలిపారు. ఈ ధరల పెరుగుదలను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని పేర్కొన్నారు. దీంతో ఇల్లు గడవడమే భారంగా మారిన పేద ప్రజల భవిష్యత్తు మరింత అంధకారమవుతున్నదని, తక్షణమే నిత్యావసరాల ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు సబ్సిడీపై రేషన్ వస్తువులను అందించాలని,పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలపై పన్నులను తగ్గించి, సామాన్యుడికి ఉపశమనం కలిగించాలని కోరారు.మార్కెట్‌లో నల్లబజారు, కృత్రిమ కొరత సృష్టిస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలను నిరసిస్తూ జూన్ 10న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ఆందోళన చేపట్టినట్లు, ఈ ఆందోళన కార్యక్రమాలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన తెలపాలని ఆయన కోరారు.

# విచ్చలవిడిగా బెల్టు షాపులు

విచ్చలవిడిగా బెల్టు మద్యం దుకాణాలు - పట్టించుకోని అధికారులు
మద్యం సిండికేట్, బెల్టు దుకాణాలకు అండగా ఎక్సైజ్ అధికారుల..?
గ్రామాల్లో పెరుగుతున్న అక్రమ మద్యం వ్యాపారం - యువత భవిష్యత్తుపై ఆందోళన
ఎక్సైజ్ అధికారుల మౌనంపై పలు ఆరోపణలు..




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 7 (వుదయం ప్రతినిధి)**
కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల్లోని చుంచుపల్లి, లక్ష్మీదేవి పల్లి, సుజాతనగర్, కొత్తగూడెం, పలు గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో బెల్టు మద్యం దుకాణాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. అక్రమంగా నడుస్తున్న ఈ దుకాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో మద్యం వ్యాపారం మరింత పెరుగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. జిల్లాలో ఎక్సైజ్ అధికారులు ఉన్నలేనట్లేనా.? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.గ్రామాల్లో చిన్న చిన్న కిరాణా దుకాణాలు, టీ స్టాల్స్, కర్రీ పాయింట్ రూపంలో నడుస్తున్న ఈ

### నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు

బెల్టు దుకాణాలు, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ మద్యం విక్రయాలు చేస్తున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి
. రాత్రి వేళల్లో కూడా అక్రమంగా అమ్మకాలు జరగడంతో గ్రామాల్లో శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా యువత ఈ అక్రమ మద్యం వ్యాపారానికి బానిసలవుతున్నారని, కుటుంబాల్లో ఆర్థిక, సామాజిక సమస్యలు పెరుగుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. పాఠశాలలు, ఆలయాల సమీపంలో కూడా బెల్టు షాపులు నడుస్తుండటంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.స్థానికులు సంబంధిత శాఖలపై పలు సార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, కఠిన చర్యలు కనిపించకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. దీంతో అక్రమ మద్యం వ్యాపారులు మరింత ధైర్యంగా దుకాణాలు నడుపుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.
సంబంధిత ఎక్సైజ్ అధికారుల దృష్టికి సమాచారాన్ని చేరవేసినప్పటికీ సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం పై పలు అనుమానాలు ప్రజల్లో వెలువెత్తుతున్నారు. ప్రభుత్వ అనుమతితో పొందిన మద్యం దుకాణాల యజమానులే ఒక గ్రూపుగా ఏర్పడి సిండికేట్ పేరుతో ఎమ్మార్పీ ధరలకు అమ్మవలసిన మద్యం సీసాలను అధికరేట్లకు అమ్ముతూ లక్షల్లో సొమ్ము చేసుకుంటున్న సంబంధిత అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికైనా ఎక్సైజ్, జిల్లా అధికారులు స్పందించి బెల్టు మద్యం, సిండికేట్ వ్యవస్థ తీరుపై స్పందించి సంబంధితలపై కఠిన చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో శాంతి భద్రతలు కాపాడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### ప్రైవేటు పాఠశాలలో ఫీజుల నియంత్రణ
## చట్టం తీసుకురావాలి





**చెన్నారావుపేట జూన్ 7 (వుదయం న్యూస్. ప్రతినిధి)**
రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరుగుతున్న ప్రైవేటు పాఠశాల ఫీజులను అరికట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం తక్షణమే ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని జాతీయ మానవ హక్కుల కమిటీ చెన్నారావుపేట మండల అధ్యక్షులు మంద నరేష్ ప్రధాన కార్యదర్శి నూనె తిలక్ డిమాండ్ చేశారు. . విద్య ప్రమాణాలను పెంచడం పక్కనపెట్టి కేవలం లాభార్జనే ధ్యేయంగా విద్యా వ్యవస్థను నడుపుతున్నారని విమర్శించారు. స్కూల్ క్యాంపస్ లలో విగ్రహాలపై చర్యలు తీసుకోవాలి ప్రభుత్వ అనుమతులు లేకుండా విద్యాశాఖ నిబంధనలను విరుద్ధంగా పాఠశాల ప్రాంగణంలోనే పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, టై బెల్ట్, యూనిఫామ్ లను విక్రయిస్తూ ప్రైవేటు యాజమాన్యాలు దోపిడీకి తెరలేపాయని మంద నరేష్ నూనె తిలక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బయట మార్కెట్ కంటే రెట్టింపు ధరలకు ఈ వస్తువులను పాఠశాలల్లోనే కొనాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తీసుకురావడం అన్యాయం అన్నారు కళ్ళముందే ఇంతటి దోపిడీ జరుగుతున్న విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక ఉన్న అంతర్యమేమిటని వారు ప్రశ్నించారు.?
తెలంగాణ ప్రభుత్వం తక్షణమే ఒక బలమైన ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని నిబంధనలు ఉల్లంఘించి స్కూల్ క్యాంపస్ లలో పుస్తకాలు, యూనిఫామ్ లు విక్రయిస్తున్న విద్యా సంస్థలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ప్రతి పాఠశాలలో ఫీజుల వివరాలను, నిబంధనలను పారదర్శకంగా బోర్డులపై ప్రదర్శించేలా చూడాలన్నారు సామాన్యునికి విద్యను దూరం చేస్తున్న ఇటువంటి ధోరణిపై విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి తనిఖీలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

## సర్వే పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**



**హనుమకొండ, జూన్ 07 (వుదయం ప్రతినిధి) :**
జిల్లాలో కొనసాగుతున్న సర్వే పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో భూ రికార్డులు, భూ కొలతల శాఖ అధికారులు, సర్వేయర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ వివిధ సర్వే పనుల పురోగతిని సమీక్షించారు. ప్రభుత్వ, పట్టా భూముల హద్దుల నిర్ధారణ, గౌరవెల్లి ప్రాజెక్టు భూసేకరణకు సంబంధించిన సర్వే, రీసర్వే కార్యక్రమాలు, చెరువుల శిఖం (వెట్‌ల్యాండ్స్) భూముల గుర్తింపు, కొలతలు తదితర అంశాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. ప్రత్యేకంగా చెరువు శిఖం భూముల సర్వేను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. జానకీపురం, ముచ్చర్ల గ్రామాల్లో కొనసాగుతున్న రీసర్వే ప్రక్రియను వేగవంతం చేసి పెండింగ్ అంశాలను పరిష్కరించాలని ఆదేశించారు.
భూ సంబంధిత సమస్యల పరిష్కారంలో సర్వే కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్న కలెక్టర్, ఖచ్చితత్వంతో కూడిన సర్వే నిర్వహణ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చన్నారు. ప్రతి కేసును బాధ్యతాయుతంగా పరిశీలిస్తూ నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో భూ రికార్డులు, భూ కొలతల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నూర్ సింగ్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లు సారంగపాణి, రాజనర్సయ్యతో పాటు జిల్లాలోని 14 మండలాల సర్వేయర్లు పాల్గొన్నారు.

## నాగేందర్ ఆశయాలను కొనసాగించడం అందరి బాధ్యత

**నల్లగొండ, జూన్ 07 (వుదయం ప్రతినిధి) :**
నల్గొండలో 1988లో శ్రీ శారద విద్యా మందిర్‌ను స్థాపించి విద్యారంగానికి విశేష సేవలందించిన దివంగత విద్యావేత్త తుమ్మగోటి నాగేందర్ స్ఫూర్తిదాయక వ్యక్తిత్వమని పలువురు వక్తలు పేర్కొన్నారు.శ్రీ శారద నాగేందర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్మారక సభలో మాట్లాడిన ఎడ్ల సైదులు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లలకు విద్యావకాశాలు కల్పించడంలో నాగేందర్ కృషి ఎనలేనిదని అన్నారు. విద్య ద్వారా సామాజిక మార్పు సాధ్యమనే విశ్వాసంతో ఆయన జీవితాంతం పనిచేశారని కొనియాడారు.ట్రస్ట్ చైర్మన్ సరళ నాగేందర్ మాట్లాడుతూ, విద్య, ఆరోగ్యం, సామాజిక సంక్షేమ రంగాల్లో సేవలందించాలనే సంకల్పంతో ట్రస్ట్ ఏర్పాటైందని తెలిపారు.
నాగేందర్ విలువలు, ఆదర్శాలను భావితరాలకు చేరవేయడమే తమ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు.
.ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులు మురళీకృష్ణ, మల్లికార్జున్, ట్రస్ట్ సభ్యులు రవికుమార్, శంకర్, శిరీష తమ అనుభవాలను పంచుకున్నారు. అనంతరం నాగేందర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు.సభలో టి. భాగ్యలక్ష్మి, పి. సుధా, శ్రీదేవి, ప్రదీప్ కుమార్, పుష్పగిరి, చైతన్య, మిర్యాల దుర్గాప్రసాద్, శివలింగం, కవిత, రజిని, శ్యామ్, జనార్ధన్, పావని తదితరులు పాల్గొన్నారు.చివరగా ట్రస్ట్ భవిష్యత్ కార్యాచరణపై చర్చించి,
విద్యా సహాయం, ఆరోగ్య శిబిరాలు, సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించేందుకు సంకల్పం వ్యక్తం చేశారు.దివంగత విద్యావేత్త తుమ్మగోటి నాగేందర్‌కు సభలో ఘన నివాళులు అర్పించారు.

# సేవకు నిలువెత్తు రూపం

**సూర్యాపేట గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న కలెక్టర్ తేజస్ నంద్ లాల్!**



**సూర్యాపేట, జూన్:07 (వుదయం ప్రతినిధి)**
తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా సూర్యాపేట జిల్లాలో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అపర చాణిక్యంగా వ్యవహరించి, నిర్దేశించిన పనులను సకాలంలో పూర్తి చేయించడంతో జిల్లా ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలిచింది."విధుల పట్ల అలసత్వం వహిస్తే ఫైరింగ్, సమస్య మూలాలు తెలుసుకొని పరిష్కరించే డేరింగ్, చురుకైన ఆలోచనలతో డ్యాషింగ్, అభివృద్ధి కోసం డైనమిక్" అనే స్ఫూర్తితో పనిచేసిన కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జటిల సమస్యలకు చిటికెలో పరిష్కారం చూపి ప్రజా పాలనను విజయవంతం చేశారు. జిల్లా ప్రజల నుంచి ప్రశంసల జల్లు కురుస్తోంది.ఏప్రిల్ 20 నుంచి 26 వరకు సంక్షేమ వారోత్సవాలుకలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖలు వరుస కార్యక్రమాలు నిర్వహించాయి:

**షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ:**
ఏప్రిల్ 20: జిల్లాలోని 30 ప్రీ మెట్రిక్, 6 పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లలో కిచెన్, శానిటేషన్ డ్రైవ్. మండల స్థాయి ప్రత్యేక అధికారుల నియామకం.
ఏప్రిల్ 21: హాస్టల్ బోర్డర్లకు క్విజ్, డ్రాయింగ్, ఎలోక్యూషన్, డిబేట్, గేమ్స్‌తో టాలెంట్ ఫెస్ట్.
ఏప్రిల్ 22: అద్దె భవనాల్లో నడుస్తున్న 23 హాస్టళ్లకు చిన్నపాటి మరమ్మతులు.
ఏప్రిల్ 23: పేరెంట్ టీచర్ మీటింగులు.
ఏప్రిల్ 24: 96 మంది నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షల కోచింగ్, కెరీర్ గైడెన్స్.ఏప్రిల్ 26: అడ్మిషన్లపై ప్రత్యేక డ్రైవ్, తల్లిదండ్రులకు అవగాహన.
బీసీ సంక్షేమ శాఖ:24 ప్రీ, పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లలో కిచెన్, శానిటేషన్ డ్రైవ్. టాలెంట్ ఫెస్ట్, మరమ్మతులు, పీటీమీటింగులు నిర్వహణ.ఎస్సీ 33, ఎస్టీ 17, బీసీ 41, మైనార్టీ 5 మంది యువతకు స్కిల్ డెవలప్మెంట్ కోచింగ్రామాల్లో తిరిగి బీసీ హాస్టల్ అడ్మిషన్లపై చైతన్యం.
గిరిజన సంక్షేమ శాఖ: 21 ప్రీ, పోస్ట్ మెట్రిక్, ఆశ్రమ పాఠశాల హాస్టళ్లలో శానిటేషన్ డ్రైవ్.టాలెంట్ ఫెస్ట్, మరమ్మతులు, పీటీమీటింగులు.హైదరాబాద్ సమ్మర్ క్యాంపుకు నెమ్మికల్ నుంచి 5 మంది బాలురు, బాలికల ఆశ్రమ పాఠశాల నుంచి 7 మంది బాలికల ఎంపిక.బడిబాట కార్యక్రమంలో తల్లిదండ్రులను కలిసి హాస్టల్ అడ్మిషన్లపై ప్రోత్సాహం.. మైనార్టీ సంక్షేమ శాఖ:*
4 తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కళాశాలల్లో కిచెన్, శానిటేషన్ డ్రైవ్.టాలెంట్ ఫెస్ట్, మరమ్మతులు, పీటీమీటింగులు, స్కిల్ ప్రోగ్రామ్స్, సమ్మర్ క్యాంపులు.5వ నుంచి 9వ తరగతి, ఇంటర్ ఫస్ట్ ఇయర్ అడ్మిషన్లపై తల్లిదండ్రులకు అవగాహన.ఈ మొత్తం కార్యాచరణను ఎస్సీ అభివృద్ధి అధికారి దయానందరాణి, బీసీ సంక్షేమ అధికారి టి. నర్సింహులు, గిరిజన సంక్షేమ అధికారి శంకర్ నాయక్ తదితర అధికారులు,
సిబ్బంది కలెక్టర్ తేజస్ ఇచ్చిన కార్యాచరణకు అనుగుణంగా కంకణబద్ధులై విజయవంతం చేశారు.

## ఘన వ్యర్థాల నిర్వహణలో రాష్ట్ర ఉత్తమ జీపీగా చల్వాయి ఎంపిక

* ములుగు జిల్లాకు రాష్ట్ర స్థాయిలో మరో గుర్తింపు చల్వాయి గ్రామపంచాయతీ బృందాన్ని అభినందించిన మంత్రి దనసరి అనసూయ సీతక్క




**ములుగు, జూన్ 07 (వుదయం ప్రతినిధి) :**
ప్రపంచ పర్యావరణ దినోత్సవం-2026 సందర్భంగా ఘన వ్యర్థాల నిర్వహణ విభాగంలో ఉత్తమ పనితీరు కనబర్చిన గ్రామపంచాయతీల ఎంపికలో భాగంగా ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని చల్వాయి గ్రామపంచాయతీ రాష్ట్రంలోని ఉత్తమ మూడు గ్రామపంచాయతీలలో ఒకటిగా ఎంపికై ప్రత్యేక గుర్తింపు పొందింది.ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చల్వాయి గ్రామ సర్పంచ్ మేకల రాధ మరియు పంచాయతీ కార్యదర్శి బి. రాజశేఖర్లకు అవార్డును ప్రదానం చేశారు. ములుగు జిల్లాలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క చల్వాయి గ్రామపంచాయతీ సాధించిన ఈ ఘనతపై హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయి అవార్డుకు చల్వాయి గ్రామపంచాయతీని నామినేట్ చేసి విజయవంతంగా ఎంపిక చేయడంలో కృషి చేసిన జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు.అలాగే మండల అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి, పంచాయతీ కార్యదర్శి తదితరులను మంత్రి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే స్థాయిలో పనితీరు కనబర్చుతూ స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ, గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సీహెచ్ మహేందర్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా పంచాయతీ అధికారి కె. వెంకయ్య, గోవిందరావుపేట ఎంపీడీవో వరుణ్ కుమార్, మండల పంచాయతీ అధికారి మమత తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ |ఆదిలాబాద్ | నిజామాబాద్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు కల్పిస్తాం -జిల్లా కలెక్టర్

**మంచిర్యాల/జూన్ 06 (ఉదయం ప్రతినిధి)**



వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిల అభివృద్ధి ద్వారా మరింత మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, ప్రభుత్వాసుపత్రి పర్యవేక్షకులు వేదవ్యాస్ లతో కలిసి ఆసుపత్రుల అభివృద్ధి సంఘం సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేయడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి అభివృద్ధి పనులకు గాను అవసరమైన బడ్జెట్ కేటాయింపు కొరకు ప్రతిపాదించడం జరిగిందని, ఇందులో భాగంగా ఆసుపత్రి ఇన్ఫ్రాస్ట్రక్చర్, సిబ్బంది నియామకం, ఆసుపత్రి నిర్వహణ, అంబులెన్స్ ఇతర అంశాలకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో శస్త్ర చికిత్స, వైద్య పరికరాలు, పెండింగ్ బిల్లుల చెల్లింపు కొరకు 2 కోట్ల 88 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని, ఆ దిశగా నర్సులు, ఆసుపత్రి సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బందికి శిక్షణ అందించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలోని వార్డులు, పరిసర ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, ఆసుపత్రి పరిసరాలలో ఉమ్మి వేసిన వారికి జరిమానా విధించాలని తెలిపారు.

ఆసుపత్రిలో నీటి సౌకర్యం కొరకు మిషన్ భగీరథ పథకం ద్వారా నల్లా కనెక్షన్ అందించడం జరుగుతుందని, ఆసుపత్రిలో ప్రజా ప్రయోజనకరంగా అవసరమైన సౌకర్యాల కల్పనకు ప్రతిపాదనలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో 'ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవం'

**ఫుడ్ సేఫ్టీ, FoSTaC అవగాహన సదస్సు**

**హాజరైన 160 మంది ఫుడ్ హ్యాండ్లర్లు, అంగన్‌వాడీ సిబ్బంది**



**నిజామాబాద్, ఉదయం జూన్ 7:**

ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఫుడ్ సేఫ్టీ విభాగం ఆధ్వర్యంలో, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి (FSO) నవిత పర్యవేక్షణలో స్థానిక ఐడీఓసీ (IDOC) కాంప్లెక్స్ సమావేశ మందిరంలో ఆహార భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం, FoS-TaC శిక్షణా తరగతులను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న దాదాపు 160 మంది ఫుడ్ హ్యాండ్లర్లు (ఆహార నిర్వాహకులు), అంగన్‌వాడీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నాణ్యమైన ఆహారమే లక్ష్యం! ప్రజలకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడమే లక్ష్యంగా ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ఆహారాన్ని తయారు చేసేటప్పుడు, పంపిణీ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన ప్రమాణాల గురించి ఈ సందర్భంగా అవగాహన కల్పించారు.

## "ఫిట్ ఇండియా మూవ్‌మెంట్"సైక్లింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**కామారెడ్డి, జూన్ 7 (ఉదయం ప్రతినిధి):**




ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా ఆదివారం కామారెడ్డి పట్టణంలో "హరిత భవిష్యత్తు కోసం సైక్లింగ్" అనే ఇతివృత్తంతో నిర్వహించిన ఫిట్ ఇండియా మూవ్‌మెంట్ సైక్లింగ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జెండా ఊపి ప్రారంభించారు.భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ సహకారంతో ఫిట్ ఇండియా ఉద్యమం కింద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవడం, శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవడం, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే సైక్లింగ్‌ను ప్రజల్లో ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సైక్లింగ్ అనేది ఆరోగ్యానికి ఎంతో మేలు చేయడమే కాకుండా కాలుష్య నియంత్రణకు కూడా దోహదపడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో సైక్లింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని, తద్వారా ఆరోగ్యవంతమైన సమాజంతో పాటు పచ్చని పర్యావరణాన్ని నిర్మించడంలో భాగస్వాములు కావాలని సూచించారు. దేశవ్యాప్తంగా ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. యువత, విద్యార్థులు, క్రీడాకారులు, ప్రభుత్వ అధికారులు, వివిధ వర్గాల ప్రజలు ఉత్సాహంగా ఈ సైక్లింగ్ ర్యాలీలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్ వి గిరి, డివైఎస్ ఓ వెంకటేశ్వర్లు, డిఆర్డీవో దామోదర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, క్రీడా సంఘాల సభ్యులు , యువత తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకులు వ్యక్తిగత విమర్శలు మానుకోవాలి.. -కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వోడ్నాల శ్రీనివాస్

**మంచిర్యాల/రామకృష్ణాపూర్ జూన్ 07(ఉదయం ప్రతినిధి)**



ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనుల గురించి మాట్లాడలేని బీజేపీ నాయకులు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పై అసత్య ఆరోపణలు,వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకోవాలని క్యాతనపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వోడ్నాల శ్రీనివాస్ విమర్శించారు. ఆదివారం రామకృష్ణాపూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. బీజేపీ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ మంచిర్యాల లో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఫోటో చూపిస్తూ, ప్రజల మధ్య తిరుగుతూ రాజకీయ నాటకాలు ఆడటం హాస్యాస్పదమని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గాన్ని ఎంపీ గడ్డం వంశీకృష్ణ రెండున్నరేళ్లలో ఎంతో అభివృద్ధి చేశారని, చేసిన అభివృద్ధి బిజెపి నాయకులకు కనపడటం లేదా అని ఎద్దేవా చేశారు. మంచిర్యాల బీజేపీ అధ్యక్షులు ఉద్దేశ్యపూర్వకంగానే ఎంపీ పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి వ్యక్తి గత ఆరోపణలు పునరావృతం ఐతే రాబోయే రోజుల్లో ప్రజలే బిజెపి నాయకులకు సమాధానం చెపుతారని స్పష్టం చేశారు. ఎన్ హెచ్ 63 జాతీయ రహదారి మంజూరుకు ఎంతో కృషి చేశారని అన్నారు. రాష్ట్రంలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు తెలంగాణకు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి పనులు ఎవరు చేస్తున్నారో, ప్రజలకోసం ఎవరు పోరాడుతున్నారో ప్రజలకు తెలుసు అని అన్నారు. బిజెపి ఎంపీ లు రాష్ట్రానికి నిధులు తీసుకురావడంలో విఫలమయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు భీమా మల్లేష్, ప్రభాకర్ పట్టణ ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు గోపు రాజం, బత్తుల వేణు, ఏల్పుల సత్యనారాయణ, సురేందర్, కార్యదర్శులు గోళ్ల మల్లేష్, నర్రా శ్రీనివాస్, భైర మల్లేష్, కార్యవర్గ సభ్యులు పోగుల లచ్చులు, మైనారిటీ అధ్యక్షులు అఫ్జల్ లాడెన్, మహిళా నాయకురాళ్లు దీప, పుష్ప నాయకులు కొక్కుల సతీష్, దాముక రమేష్, రంజిత్, రాం సాయి, లక్ష్మారెడ్డి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐ నూతన ప్రిన్సిపాల్ గా వై.రమేష్ బాధ్యతల స్వీకరణ

**జన్నారం, జూన్ 7(ఉదయం విలేఖరి)**



జన్నారం ప్రభుత్వ ఐటిఐ నూతన ప్రిన్సిపాల్ గా వై. రమేష్ బాబు శనివారం బాధ్యతలు స్వీకరించారు.మంచిర్యాల నుండి బదిలీపై వచ్చిన రమేష్ బాబు, ఇక్కడ ఇంతకాలం పనిచేసిన బండి రాములు సిరిసిల్లకు బదిలీ కావడంతో ఆయన స్థానంలో బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఐటిఐలో నడుస్తున్న వివిధ ట్రేడ్ కోర్సులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పారిశ్రామిక రంగానికి అవసరమైన నైపుణ్యాలను నేర్చుకుని, ఉపాధి అవకాశాలు పొందాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఐటిఐ,ఏటీసీ సెంటర్ ల అభివృద్ధికి కృషి చేస్తానని, ఉపాధ్యాయులు, సిబ్బంది సహకారం కోరారు.

## పాఠశాలల పునర్వ్యవస్థీకరణపై సీఎం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం: టీజీ ఎస్సీ, ఎస్టీ, టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాడి రాజన్న

**జన్నారం, జూన్ 7(ఉదయం విలేకరి)**



ప్రభుత్వ పాఠశాలల పునర్వ్యవస్థీకరణ, నూతన విద్యా విధాన అమలుపై తెలంగాణ ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాన్ని టీజీ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ ఫెడరేషన్ స్వాగతిస్తోందని రాష్ట్ర అధ్యక్షులు జాడి రాజన్న హర్షం వ్యక్తం చేశారు. జన్నారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జాడి రాజన్న మాట్లాడుతూ, గతంలో రవాణా సౌకర్యాలు లేకపోవడంతో ప్రతి గ్రామంలో ఒక పాఠశాల అవసరం ఉండేదని, కానీ ప్రస్తుతం రవాణా వసతులు మెరుగుపడ్డాయని అన్నారు. తక్కువ మంది విద్యార్థులతో పాఠశాలలు నడపడం వల్ల నాణ్యమైన విద్య అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న పాఠశాలలను ఒకే చోట విలీనం చేసి, దూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించాలని సూచించారు. ప్రతి తరగతిలో కనీసం 30 మంది విద్యార్థులు, ప్రతి సబ్జెక్టుకు ప్రత్యేక ఉపాధ్యాయులు ఉండేలా పునర్వ్యవస్థీకరణ చేయాలని కోరారు. ఇలా చేస్తేనే ఎస్సీ, ఎస్టీ నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. నర్సరీ నుండి 10వ తరగతి వరకు అన్ని వసతులతో కూడిన ఒకే పాఠశాల ఉండాలని, ముఖ్యంగా ప్రాథమిక స్థాయిలోనే నర్సరీ నుండి 5వ తరగతి వరకు ప్రతి సబ్జెక్టుకు ప్రత్యేక ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఫెడరేషన్ డిమాండ్ చేసింది. ప్రాథమిక స్థాయి నుండే సబ్జెక్ట్ టీచర్లను కేటాయిస్తే పునాది బలపడి, కార్పొరేట్ స్థాయి విద్య అందడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య భారీగా పెరుగుతుందని జాడి రాజన్న ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రభుత్వం తీసుకుంటున్న ఈ న్యాయమైన, చారిత్రాత్మక నిర్ణయానికి ఫెడరేషన్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని, సంఘం తరపున పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. ఈ నూతన విద్యా విధానాన్ని ఎలాంటి ఆలస్యం చేయకుండా ఇదే విద్యా సంవత్సరం నుండి అమలు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి దుర్గం శ్రీనివాస్, రిటైర్డ్ ఉపాధ్యాయుడు రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనపై హరీశ్‌రావు విమర్శల వర్షం

**కాంగ్రెస్ పోవాలి.. కేసీఆర్ రావాలి**

**రైతు డిస్కం పేరుతో ఉచిత విద్యుత్‌కు మంగళం పాడే కుట్ర**

**కార్యకర్తలే పార్టీకి దేవుళ్లు.. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది**

**పెద్దపల్లి, జూన్ 7: (ఉదయం కరస్పాండెంట్)**



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను అన్ని విధాలా నిరాశపరిచిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందని, రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ 100కు పైగా స్థానాలు గెలిచి తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.పెద్దపల్లిలో ఆదివారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న హరీశ్‌రావు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని అన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సక్రమంగా అమలు కావడం లేదని, రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రైతుబంధు, రైతు బీమా వంటి సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేశారని, ఎరువుల సరఫరాలో వైఫల్యంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో రైతుల సంక్షేమానికి పెద్దపీట వేశామని, రైతు బంధు కింద వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశామని గుర్తు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం రైతు డిస్కం పేరుతో వ్యవసాయానికి అందిస్తున్న 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరాను క్రమంగా తగ్గించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. సోలార్ విద్యుత్ పేరుతో రైతుల హక్కులను దెబ్బతీయవద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ప్రజలపై అదనపు భారం మోపుతూ రిజిస్ట్రేషన్ ఫీజులు, పన్నులు, ఇతర ఛార్జీలు పెంచుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై ప్రజలు విసిగిపోయారని, "కాంగ్రెస్ పోవాలి – కేసీఆర్ రావాలి" అనే భావన ప్రజల్లో బలపడుతోందని అన్నారు.పార్టీ కార్యకర్తలే బీఆర్ఎస్‌కు బలం అని, వారిని పార్టీ ఎల్లప్పుడూ గౌరవిస్తుందని చెప్పారు. సోషల్ మీడియా పోస్టుల పేరుతో కార్యకర్తలపై కేసులు నమోదు చేయడం, వేధింపులకు పాల్పడడం సరికాదని హెచ్చరించారు. పోలీసులు రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకుండా నిష్పాక్షికంగా విధులు నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, చిరుమిల్ల రాకేష్, ఎర్రోళ్ల శ్రీనివాస్, ఈద శంకర్ రెడ్డి, మమతా రెడ్డి, గంట రాములు, రేవతి రావు, రఘువీర్ సింగ్, ఉప్పు రాజ్ కుమార్, పెంచాల శ్రీధర్, కొయ్యడ సతీష్ గౌడ్, చొప్పరి వంశీ, అన్వేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాల కార్మికులను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరం

**బాల కార్మికులు కనిపిస్తే వెంటనే 1098కు ఫోన్ చేయండి**




**కరీంనగర్ జూన్ 07(ఉదయం ప్రతినిధి):**

కరీంనగర్ పట్టణంలోని ఎ-వన్ చికెన్ సెంటర్‌లో బాల కార్మికులు పనిచేస్తున్నారని చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఉచిత సేవకు సమాచారం అందింది. వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కోఆర్డినేటర్ శ్రీ సంపత్ ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు.జిల్లా సంక్షేమ అధికారి ఆదేశాల మేరకు, టూ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ శ్రీ సృజన్ రెడ్డి సహకారంతో డీసీపీవో శ్రీమతి పర్వీన్, చైల్డ్ హెల్ప్ లైన్ కేస్ వర్కర్ శ్రీ సుందరగిరి సాయి కిరణ్ గౌడ్, పోలీస్ స్పెషల్ టీమ్ మరియు టాస్క్ ఫోర్స్ సిబ్బంది సంబంధిత షాపును సందర్శించారు.ఈ సందర్భంగా యజమానికి బాల కార్మికులను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని హెచ్చరించి, కౌన్సిలింగ్ నిర్వహించారు. బాలుడిని వెంటనే పాఠశాలలో చేర్పించాలని సూచిస్తూ వార్నింగ్ ఇచ్చారు.

అధికారులు మాట్లాడుతూ, బాల కార్మికులు ఎక్కడైనా కనిపించినా లేదా బాలల హక్కులకు సంబంధించిన ఏ సమస్య ఉన్నా వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

## చెరువుల మట్టి రవాణాలో అక్రమాలపై ఆందోళన

**నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని**

**డీవైఎఫ్ఐ, వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్**

**పెద్దపల్లి, జూన్ 7: (ఉదయం కరస్పాండెంట్)**



మంథని ప్రాంతంలోని పలు చెరువుల నుంచి జరుగుతున్న మట్టి రవాణాలో నిబంధనలు ఉల్లంఘిస్తున్నారంటూ డీవైఎఫ్ఐ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. చెరువుల మట్టి రవాణాపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ మంథని పట్టణంలోని అయ్యగారి చెరువు, రావుల చెరువు, కన్నాల చెరువు తదితర ప్రాంతాల్లో మట్టి తరలింపు పేరుతో నిబంధనలకు విరుద్ధంగా రవాణా జరుగుతోందని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చెరువుల మట్టిని రైతుల వ్యవసాయ భూముల్లో మాత్రమే వినియోగించాల్సి ఉండగా, కొందరు వ్యక్తులు, కాంట్రాక్టర్లు ఇతర అవసరాలకు మట్టిని తరలిస్తున్నారని పేర్కొన్నారు. ఇటుక బట్టీలు, ప్రైవేట్ నిర్మాణాలు, రహదారి పనులు, ఇతర కాంట్రాక్ట్ పనులకు చెరువు మట్టిని వినియోగిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు.అనుమతుల్లో పేర్కొన్న సమయాలకు విరుద్ధంగా రాత్రి వేళల్లో కూడా మట్టి రవాణా కొనసాగుతోందని, కొన్ని చోట్ల అధిక లోడుతో ట్రాక్టర్లు, టిప్పర్లు సంచరిస్తున్నాయని ఆరోపించారు. దీనివల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.చెరువుల నుంచి మట్టి తవ్వకం, రవాణాపై రెవెన్యూ, మైనింగ్, సాగునీటి శాఖ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించాలని, అనుమతులకు విరుద్ధంగా మట్టి నిల్వలు చేస్తున్న ప్రదేశాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు.అక్రమ మట్టి రవాణాకు ఉపయోగిస్తున్న వాహనాలు, యంత్రాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. చెరువుల పరిరక్షణతో పాటు ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా అమలు అయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

## సుందిళ్ల బ్యారేజీ వద్ద గుర్తుతెలియని మృతదేహం లభ్యం



**మంథని, జూన్ 7: (ఉదయం కరస్పాండెంట్)**

మంథని పోలీస్ స్టేషన్ పరిధిలోని సుందిళ్ల బ్యారేజీ సమీపంలో ఆదివారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు.స్థానికులు మృతదేహాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించగా, మంథని పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడి వయస్సు సుమారు 50 నుంచి 60 సంవత్సరాల మధ్య ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి వివరాలు తెలియరాలేదని, గుర్తింపు కోసం ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. మృతుడికి సంబంధించిన వివరాలు తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు.ఫోటో రైటప్: మంథని పరిధిలోని సుందిళ్ల బ్యారేజీ సమీపంలో లభ్యమైన గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం.

## పిఎంజె జ్యువెలరీ నిందితుల పోలీస్ కస్టడీ ముగింపు

**పోలీసుల విచారణలో ఆయుధాలు మరియు సెల్ ఫోన్ స్వాధీనం**

**బీహార్ లో కీలక నిందితుడు అరెస్ట్**

**కరీంనగర్ జూన్ 07(ఉదయం ప్రతినిధి):**




కరీంనగర్ లో పి ఎం జువెలరీ ముగ్గురు నిందితులను పోలీస్ కస్టడీకి తీసుకొని నాలుగు రోజులు విచారించగా కరీంనగర్ బైపాస్ లోని వెలిచాల వద్ద చెట్ల పొదల్లో దాచి ఉంచిన రెండు పిస్టల్స్ మరియు ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఈ కేసులో మరొక కీలక నిందితున్ని బీహార్ రాష్ట్రం పాట్నా జిల్లాలోని సాలింపుర్ లో నిందితుడు అమర్ సింగ్ అలియాస్ పహిల్వాన్ అలియాస్ అమరేందర్ సింగ్ ను అరెస్టు చేసి అక్కడ కోర్టులో హాజరు పరిచి ట్రాన్సిట్ వారెంట్ ద్వారా కరీంనగర్ కు తీసుకువచ్చే పనిలో ఉన్నారు .అలాగే నాలుగు రోజుల పోలీస్ విచారణలో కీలకమైన కొత్త సమాచారాన్ని సేకరించినప్పటికీ నిందితులు పోలీసులకు పూర్తి స్థాయిలో సహకరించలేదు అని తెలిపారు. బంగారం మరియు వజ్రాభరణాలు ఎక్కడ దాచారు? ఎవరికి విక్రయించారు? ఆర్థిక లావాదేవీలు తదితర కీలక సమాచారాన్ని నిందితులు ఉద్దేశపూర్వకంగా దాచిపెడుతున్నారని మరియు ఆభరణాలు దొంగలించిన తర్వాత వెళ్లిన రవాణా మార్గాన్ని కూడా ఒకరికొకరు పొంతన లేకుండా చెప్తున్నారు అని నిందితులు కేసును తప్పుదోవ పట్టించడానికి నిందితులు ఇలా చేస్తున్నట్టు దర్యాప్తులో తేలింది. ఈ నేపథ్యంలో నిందితులను మరికొన్ని రోజులు పోలీస్ కస్టడీకి అప్పగించాలని న్యాయస్థానంలో రిక్వెజేషన్ దాఖలు చేస్తామని తెలిపారు. ఈ కేసులో మిగిలిన పరారీ నిందితుల కోసం గాలింపు చర్యలు వేగవంతంగా కొనసాగుతున్నయని సిపి గౌస్ ఆలం తెలిపారు.

## ఆహార భద్రతా నిబంధనలు పాటించాలి -జిల్లా ఆహార భద్రత అధికారి జి.మహేష్

**మంచిర్యాల/జూన్ 7, 2026 (ఉదయం ప్రతినిధి)**

జిల్లాలోని హోటళ్ళు, స్వీట్ షాపులు, బేకరీ, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ఆహార సంబంధిత వ్యాపార నిర్వహకులు ఆహార భద్రతా నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని జిల్లా ఆహార భద్రత శాఖ అధికారి జి.మహేష్ అన్నారు. ప్రపంచ ఆహార భద్రత దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని నార్త్ ఇన్ హోటల్ లో హోటళ్ళు, స్వీట్ షాపులు, బేకరీ, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల నిర్వాహకులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆహార భద్రత శాఖ డిజిగ్నేటెడ్ అధికారి బి. వాసు రామ్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆహార భద్రత అధికారి మాట్లాడుతూ ఆహార సంబంధిత వ్యాపారం చేసే వారందరూ భద్రత నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే ఆహార ఉత్పత్తులను తయారు చేయకూడదని, ఆహార ఉత్పత్తుల తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, తాజా నిత్యావసర సరుకులను వినియోగించాలని తెలిపారు.




# పటాన్‌చెరులో తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం



పటాన్‌చెరు జూన్ 7 (వుదయం ప్రతినిధి):తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జెండా వండుగ కార్యక్రమంలో భాగంగా పటాన్‌చెరులో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భారీ సంఖ్యలో కార్యకర్తలు, యువత, మహిళలు మరియు ప్రజల సమక్షంలో కార్యక్రమ స్థలానికి చేరుకున్న కవిత ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఒకప్పుడు దేశంలోనే ప్రముఖ పారిశ్రామిక కేంద్రంగా గుర్తింపు పొందిన పటాన్‌చెరు ప్రస్తుతం అనేక సమస్యలతో సతమతమవుతోందని అన్నారు. పరిశ్రమలు ఇతర ప్రాంతాలకు తరలిపోవడం వల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు తగ్గి నిరుద్యోగ సమస్య తీవ్రరూపం దాల్చిందని పేర్కొన్నారు. పారిశ్రామిక కాలుష్యం కారణంగా భూగర్భ జలాలు కలుషితమై, ప్రజలు స్వచ్ఛమైన తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

తెలంగాణ ప్రజల హక్కులు, సహజ వనరులు మరియు భవిష్యత్తును కాపాడేందుకు తెలంగాణ రక్షణ సేన కట్టుబడి పనిచేస్తుందని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించడమే తమ పార్టీ లక్ష్యమని తెలిపారు. పటాన్‌చెరు రాజకీయ పరిస్థితులపై కూడా ఆమె విమర్శలు గుప్పించారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే ప్రస్తుతం ఏ పార్టీలో ఉన్నారో, ఏ రాజకీయ వైఖరితో ముందుకు వెళ్తున్నారో ప్రజల్లో అయోమయం నెలకొందని వ్యాఖ్యానించారు. నియోజకవర్గ అభివృద్ధి కంటే వ్యక్తిగత ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తున్నారంటూ ఆరోపించారు. అలాగే మెదక్ పార్లమెంట్ నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధుల రాజకీయ వైఖరిపై కూడా ప్రశ్నలు లేవనెత్తారు. పటాన్‌చెరు ప్రాంతంలో ప్రధాన రాజకీయ పార్టీలు ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించకుండా రాజకీయ ప్రయోజనాలకే పరిమితమయ్యాయని విమర్శించారు. అలాగే మెదక్ పార్లమెంట్ సభ్యుడు బీజేపీకి చెందిన ప్రజాప్రతినిధి అయినప్పటికీ, ఇటీవల జరిగిన ఒక ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా ఓటు వేశారని కల్వకుంట్ల కవిత ఆరోపించారు. రాజకీయ పార్టీల మధ్య ఉన్న అంతర్గత అవగాహనల కారణంగా ప్రజల ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని ఆమె విమర్శించారు. ఇటీవల జాతీయ రహదారి పక్కన ఉన్న ప్రభుత్వ పాఠశాల కూల్చివేత ఘటనను ప్రస్తావిస్తూ, ప్రజలు పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టిన తర్వాత మాత్రమే అధికారులు స్పందించడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వ ఆస్తులు, విద్యాసంస్థల భూముల పరిరక్షణ విషయంలో అధికారులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలకు ప్రత్యామ్నాయ రాజకీయ వేదికను అందించడమే తెలంగాణ రక్షణ సేన లక్ష్యమని, ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం కొనసాగిస్తామని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన జిల్లా ఇంచార్జి బాలయ్య, తుమ్మల చంద్రశేఖర్ రెడ్డి, విష్ణు, అజయ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన ప్రతినిధులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా తెలంగాణ అభివృద్ధి, నిరుద్యోగం, కాలుష్య సమస్యలు, ప్రజా హక్కులు, స్థానిక సమస్యలపై నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. సభకు హాజరైన కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అగ్ని వీర్ కు ఎంపికైన వారికి ఘన సన్మానం

నారాయణపేట జూన్07(వుదయం ప్రతినిధి): నారాయణ పేట్ జిల్లా దామర్ గిద్ద మండలం బాపన్ పల్లి గ్రామం లో మిల్క సింగ్ అకాడమీ - పల్లె పల్లె కు అట ఆధ్వర్యంలో జరిగిన భారత ఆర్మీ ఎంపిక లో అకాడమీ నుండి 40 మంది అగ్నివీర్ లుగా ఎంపిక అయ్యారు.వీరందరిని బాప న్ పల్లి గ్రామం లో గ్రామ సర్పంచ్ గవి నోళ్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో భారత అథ్లెటిక్స్ కోచ్, ద్రోణచార్య అవార్డు గ్రహీత రమేష్ చేతుల మీదుగా ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం లో ఇలాంటి అకాడమీ ఏర్పాటు చేసి ఉచితంగా శిక్షణ ఇచ్చి ఆర్మీ కి ఎంపిక చేయడం గొప్ప విషయం అన్నారు. ఈ అకాడమీ డైరెక్టర్ కావాలి మహేష్ , సభ్యులు ఉదయ్ కిరణ్ లను అభినందించారు. దేశ సేవ చేయడం గొప్ప విషయం అన్నారు. ఈ అకాడమీ అభివృద్ధి కోసం సహాయం అందిస్తాను అన్నారు. ఈ కార్యక్రమం లో బాప న్ పల్లి గ్రామ సర్పంచ్ తెలంగాణ రక్షణ సేన పార్టీ నారాయణ పేట్ జిల్లా అధ్యక్షులు గవి నో ళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ బాపన్ పల్లి గ్రామానికి ఇండియా అథ్లెటిక్స్ కోచ్, ద్రోణచార్య అవార్డు గ్రహీత రమేష్ కు రావడం మనకు గర్వకారణం అన్నారు.రమేష్ పుల్లెల గోపీచంద్, సానియా మీర్జా, పీవీ సింధు లకు కోచ్ గా శిక్షణ ఇచ్చి, భారత్ తరపున ఓలంపిక్స్ లో పథకాలు వచ్చుటకు కృషి చేశారు అని గుర్తు చేశారు.గ్రామీణ ప్రాంతం లో ఎంతో మంది ని గుర్తించి వారిని క్రీడాకారులగా తయారు చేసినందుకు వారికీ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. మా గ్రామం లో ఈ అకాడమీ ద్వారా ఇప్పటి వరకు 100 మంది ఎంపిక కావడం జరిగిందని దీనికి కృషి చేసిన మహేష్, ఉదయ్ లను గవి నో ళ్ల శ్రీనివాస్ అభినందించారు. గ్రామీణ ప్రాంతం లో ఉన్న వారికీ శిక్షణ



యిచ్చి సహాయం చేయడం గొప్ప విషయం అని ఈ అకాడమీ కి పూర్తి సహాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో ఈనాడు లక్ష్య సంస్థ ప్రతి నిధులు దామర్ గిద్ద సర్పంచ్ కనికి రెడ్డి, పి ఈ టి రమణ,రఘువేంద్ర రెడ్డి ,మాజి సర్పంచ్ దేశాయ్ పల్లి సత్యనారాయణ రెడ్డి, నాగేందర్, సంస్థ ఫాకల్టీ ప్రభాకర్, కృష్ణా ఆర్ఎంపి, వైద్యులు వెంకట్రాములు, ముంకన్ పల్లి మాజీ సర్పంచ్ మొగులప్ప ఆర్మీ కి ఎంపిక అయినా 40 మంది అగ్నివీర్ లు వారి తల్లి దండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా 'జెండా పండుగ': ఉచిత విద్య, వైద్యమే మా లక్ష్యం -కల్వకుంట్ల కవిత




సంగారెడ్డి జూన్07 (వుదయం ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆధ్వర్యంలో 'జెండా పండుగ' కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ కలబ్ గూర్ దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ మహా జనసమీకరణ సభకు ముఖ్య అతిథిగా లికల్వకుంట్ల కవితలి హాజరై, పార్టీ జెండాను ఆవిష్కరించారు. చరిత్ర ఉన్న జిల్లా సంగారెడ్డి యువత తెలుసుకోవాలి సభను ఉద్దేశించి కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ, సంగారెడ్డి జిల్లాకు ఘనమైన చరిత్ర ఉందన్నారు. 1969 తెలంగాణ ఉద్యమం ఈ గడ్డ పైనే రగిలి ఊపందుకుందని, ఆనాటి ఉద్యమ చరిత్రను నేటి యువత తప్పక తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. గతంలో అస్సలు తెలంగాణ ఎక్కడ ఉంది? అని ప్రశ్నించిన వారికి తెల్లాపూర్ ఒక సజీవ సాక్ష్యంగా, ఆనవాలుగా నిలిచింది. తెలంగాణ రక్షణ సేన (తెరాస ) ద్వారా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తాం. అభివృద్ధిని మరింత బలోపేతం చేస్తాం." కల్వకుంట్ల కవిత విద్యా, వైద్య రంగాలు పూర్తిగా విఫలం రాష్ట్రంలో ఎన్నో పార్టీలు ఉన్నప్పటికీ, పేద, మధ్యతరగతి ప్రజల శ్రేయస్సు కోసమే తాము కొత్త పార్టీని స్థాపించాల్సి వచ్చిందని కవిత స్పష్టం చేశారు. గత 30 సంవత్సరాలుగా రాష్ట్రాన్ని ఏలుతున్న మూడు ప్రధాన పార్టీలు ప్రజలకు కనీస విద్యను అందించడంలో పూర్తిగా విఫలమయ్యాయని మండిపడ్డారు. ప్రభుత్వ ఆసుపత్రుల దుస్థితిపై ఆమె తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "ప్రమాదవశాత్తు ఎవరైనా ఆసుపత్రికి వెళ్తే.. ప్రభుత్వ దవాఖానాల్లో సూది ఉంటే దూది ఉండదు, దూది ఉంటే సూది ఉండని పరిస్థితి నెలకొంది. పిల్లలకు ఏం కావాలో తల్లులకే బాగా తెలుసు. అందుకే ఒక మహిళగా, రాష్ట్ర పిల్లల భవిష్యత్తు కోసం నేను ఈ తెరాస పార్టీని స్థాపించాను" అని ఆమె పేర్కొన్నారు. తెల్లాపూర్ శాసనం సాక్షిగా హామీ..రాబోయే ఎన్నికల్లో తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే లిఉచిత విద్య, ఉచిత వైద్యంలి అందించడాన్ని ప్రజల హక్కుగా మారుస్తామని కవిత హామీ ఇచ్చారు. "ఒకవేళ మా ప్రభుత్వం వచ్చాక నేను ఇచ్చిన మాట తప్పితే.. నన్ను తెల్లాపూర్ శాసనం దగ్గరే కట్టేసి రాళ్ళతో కొట్టండి" అంటూ ఆమె భావోద్వేగ సవాల్ విసిరారు. 'పాంచజన్యం' సిద్ధాంతమే తమ ూా పార్టీ సిద్ధాంతమని ఈ సందర్భంగా ప్రకటించారు. స్థానిక నాయకత్వంపై నిప్పులు..సంగారెడ్డి ప్రాంతంలో ఉన్న ల్యాండ్ మార్క్ ప్రాజెక్ట్ 'సింగూర్'ను పాలకులు పూర్తిగా పట్టించుకోకపోవడం వల్లే ప్రస్తుతం అది కుంగిపోయి ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక నాయకులపై విమర్శలు గుప్పిస్తూ.. "ఇక్కడ జగ్గారెడ్డి, దామోదర్, రఘునందన్ రావు లాంటి ఎందరో నాయకులు ఉన్నా ఎవరు ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితి నెలకొంది. జహీరాబాద్‌కు బుల్లెట్ ట్రైన్ విషయమై రఘునందన్ రావు నోరు మెదపడం లేదు" అని విమర్శించారు.అలాగే, ఆందోల్‌లో ఒక మంత్రి బావమరిది 200 ఎకరాల భూమిని కబ్జా చేసినా అడిగే నాథుడే లేదని, పటాన్‌చెరు ఎ మ్మెల్యే అసలు ఏ పార్టీలో ఉన్నారో కూడా ప్రజలకు తెలియడం లేదని ఎద్దేవా చేశారు. మన ప్రాంతాన్ని ప్రేమించే ప్రాంతీయ పార్టీ ద్వారానే అభివృద్ధి సాధ్యమని, తెరాస పార్టీని ప్రజలు తమ 'ఇంటి పార్టీ'గా ఆదరించాలని కోరారు. భారీగా తరలివచ్చిన నేతలు, కార్యకర్తలు ఈ జెండా పండుగ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ బాలయ్య, నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీనివాస్ రెడ్డి, ముఖ్య నాయకులు కరుణాకర్, నితిన్, శ్రీకాంత్, కె డి ఆర్ యువసేన అధ్యక్షులు గోపాల్ రెడ్డితో పాటు భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు, మహిళలు, యువతీ యువకులు పాల్గొన్నారు. కార్యకర్తల కోలాహలం, జెండాల వండుగతో సంగారెడ్డి కేంద్రం బంతివనంగా మారింది.

# కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఖబర్దార్.



సంగారెడ్డి జూన్07 (వుదయం ప్రతినిధి): మాల సంఘాల జేఏసీ ప్రెసిడెంట్ బైండ్ల అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ కి మాల సంఘాల జేఏసీ చైర్మన్ మందల భాస్కర్ ముఖ్యఅతిథిగా రావడం జరిగింది.. మందల భాస్కర్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి, మాల సామాజిక వర్గానికి రిజర్వేషన్ లేకుండా చేయడం వల్ల, మాల సామాజిక వర్గానికి విద్యారంగంలో, ఉద్యోగ రంగంలో నష్టం జరగడానికి కారణం, రేవంత్ రెడ్డి 14 నెలలుగా అన్ని జిల్లాలలో మాల సంఘాల జేఏసీ మాల స్టూడెంట్ జేఏసీ ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీలని మేధావులు కలిసి మా మాలలకు జరుగుతున్న నష్టాన్ని రిజర్వేషన్లో , రోస్టర్లు తెలియజేయడం జరిగింది. మాల 25 కులాలకి రెండు శాతం రిజర్వేషన్లు 20 లోపు రెండు రోస్టర్ ప్యాంట్లు ఇవ్వకపోతే, కాంగ్రెస్ పార్టీని, భూస్థాపితం చేస్తామని, కాక్రో జనతా పార్టీ, నిన్న ఢిల్లీలో నీట్ లీకేజీ పైన, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ప్ రాజీనామా చేయాలని ఏ విధంగా అయితే డిమాండ్ చేశారు, ఆ విధమైన ఉద్యమాన్ని తెలంగాణ ప్రాంతంలో తీసుకెళ్తామని గుర్తు చేస్తా ఉన్నాం.. మాకు 14 నెలలుగా అన్యాయం జరుగుతుంటే మాల మేధావులు, ఉద్యోగస్తులు వివిధ రాజకీయ పార్టీలున్న మాల నాయకులు, మాట్లాడకపోవడాన్ని రంగా ఖండిస్తున్నాం. అందరూ ఏకమై మాలల భవిష్యత్తు కోసం ఉద్యమించాలని పిలుపునిస్తా ఉన్నాం, విద్యార్థి నిరుద్యోగులతో కలిసి, వేలాది మందితో అంబేద్కర్ విగ్రహము దగ్గర మాల విద్యార్థి యువకుల సత్తా ఏంటో తెలియజేస్తామని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తా ఉన్నాం.. తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాడినటువంటి మాల విద్యార్థులు, మా వాళ్లకు జరుగుతున్న అన్యాయం పైన ఉద్యమించాలని, రోజు మాల విద్యార్థి నిరుద్యోగులకు జరుగుతున్న అన్యాయం పైన, జమించాలని తెలంగాణ వ్యాప్తంగా విద్యార్థి యువకుల చైతన్య యాత్ర చేస్తూ, విద్యార్థి యువతను చైతన్యం చేస్తూ కాక్రోజ్ జనతా పార్టీ విద్యార్థులాగా మాలలకు జరుగుతున్న నష్టాన్ని అన్యాయాన్ని తెలియజేస్తామని గుర్తు చేస్తా ఉన్నాం ఈ కార్యక్రమంలో. మాదాసు రాహుల్ మాల స్టూడెంట్ జాక్ చైర్మన్, పండుగ భాను తేజ వర్కింగ్ చైర్మన్, గ్రేటర్ హైదరాబాద్ చైర్మన్ బత్తుల రమేష్, దిలీప్, గౌరవ అధ్యక్షుడు మల్లేష్, దేవరాజ్, సలహాదారు అనంతయ్య,తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ అసెంబ్లీ క్రైస్తవ మైనారిటీ కోఆర్డినేటర్ శ్రీమతి అస్మా కి సన్మానం

కోహీర్ జూన్ 7 (వుదయం ప్రతినిధి) జహీరాబాద్ అసెంబ్లీ క్రైస్తవ మైనారిటీ కో ఆర్డినేటర్ గ నియమితులైన అస్మా ను జిబి గార్డెన్ మెమోరియల్ మెథడిస్ట్ సెంట్రల్ చర్చి కమిటీ వారు మరియు హోసన్నా మినిస్ట్రీస్ సంఘశీ వారు ఘనంగా సన్మానిశీచడశీ జరిగింది. పాస్టర్ల ప్రత్యేక ప్రార్థనలతో, చర్చి పెద్దలు, కమిటీ సభ్యులు, డబ్ల్యూ.ఎస్.సి.ఎస్ కమిటీ వారు మరియు సంఘస్తులు శ్రీమతి అస్మా గారిని శాలువా మరియు పుష్పగుచ్ఛంతో సత్కరించి, ఆమె కొత్త బాధ్యత కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.లి క్రైస్తవ సమాజానికి సేవ చేయడంలో ఆమెకున్న నిబద్ధతను వారు ప్రశంసించారు జహీరాబాద్ అసెంబ్లీలోని క్రైస్తవ మైనారిటీల సంక్షేమం కోసం ఆమె చిత్తశుద్ధితో పనిచేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. శ్రీమతి అస్మా మాట్లాడుతూ పథకాలపై అవగాహన కల్పించడం అర్హత ఉన్న ప్రతి క్రైస్తవ



కుటుంబానికి విద్య, స్వయం ఉపాధి జీవనోపాధి కోసం ప్రభుత్వ సహాయం అందేలా చూడటం తన ప్రాధాన్యత అని ఆమె అన్నారు. ఈ బాధ్యతను నిజాయితీగా నెరవేర్చడానికి సమాజం యొక్క ప్రార్థనలు సహకారాన్ని ఆమె కోరారు. ఈ కారీక్రమంలో చర్చి పెద్దలు సత్యానందం , నిరంజన్ , దేవదాస్ , వినయ్ కుమార్ , లాజర్ , ప్రభాకర్ మోసెస్ , తబిత రోజీ సోలమన్ రజిని రాణి సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కల్కి భగవాన్ కల్యాణోత్సవం లో పాల్గొన్న జగ్గారెడ్డి



సంగారెడ్డి జూన్ 7 (వుదయం ప్రతినిధి) సంగారెడ్డి పట్టణం లో పిఎస్ఆర్ గార్డెన్ లో కల్కి భగవాన్ భక్త బృందం ఆధ్వర్యం లో కల్కి భగవాన్ మూర్తులకు కల్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హాజరయ్యారు. కల్కి భగవాన్ దంపతుల విగ్రహ మూర్తులకు పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ కల్కి భగవాన్ కృపా కటాక్షాలు ప్రజలందరి పై ఉండాలని , ప్రజలందరూ సుఖ శాంతులతో జీవించాలని ఆకాక్షించారు. ప్రతీ ఏటా క్రమం తప్పకుండా కల్యాణం నిర్వహిస్తున్న కల్కి భగవాన్ భక్త బృందాన్ని ఆయన అభినందించారు. కల్కి భగవాన్ ఆలయ కోసం స్థలాన్ని సేకరించామని , ఆలయ నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నామని నిర్వాహకులు జగ్గారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఆలయ నిర్మాణం కోసం తన పూర్తి సహకారాన్ని అందిస్తానని ఈ సందర్భంగా కల్కి భక్త బృందానికి జగ్గారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, కల్కి భక్త బృంద సభ్యులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో మ్యాచ్ ఫిక్సింగ్ రాజకీయాలు

## అయోమయంలో కార్యకర్తలు

సంగారెడ్డి జూన్07 (వుదయం ప్రతి నిధి): సంగారెడ్డిలో నిర్వహించిన బీఆర్ఎస్ జెండా పండుగ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రతిపక్ష నాయకులపై తీవ్ర విమర్శలు చేశారు. జిల్లాలో రాజకీయంగా "మ్యాచ్ ఫిక్సింగ్" జరుగుతోందని ఆమె ఆరోపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాకు చెందిన పలువురు నేతలు వేర్వేరు పార్టీలకు చెందిన వారైనా రాజకీయంగా ఒకే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయాల్సిన సమయంలో పరస్పర విమర్శలకు మాత్రమే పరిమితమవుతున్నారని అన్నారు. ప్రాంతానికి అన్యాయం జరుగుతున్నప్పటికీ జిల్లాకు చెందిన నాయకులు స్పందించడం లేదని, ప్రజల సమస్యలపై పోరాడకుండా మౌనం పాటిస్తున్నారని కవిత ఆరోపించారు. ప్రజల ప్రయోజనాల కోసం అన్ని రాజకీయ పక్షాలు ఐక్యంగా



పోరాడాలని ఆమె సూచించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రజల మధ్య ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని కవిత పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులు నిరుత్సాహపడకుండా ప్రజా సమస్యలపై ఉద్యమాలు కొనసాగించాలని ఆమె సూచించారు.

# ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలి

## ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య



నారాయణపేట టౌన్ జూన్07(వుదయం ప్రతినిధి): ప్రజల ప్రాణ భద్రతే ప్రధాన లక్ష్యంగా నారాయణపేట జిల్లా ట్రాఫిక్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాహనదారులు, ఆటో డ్రైవర్లు, సాధారణ ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీటు బెల్ట్ ధరించాలని తెలిపారు. అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి చర్యలు ప్రమాదాలకు ప్రధాన కారణమవుతున్నాయని పేర్కొన్నారు.ఆటో రిక్షాలలో అనుమతించిన సంఖ్య కంటే ఎక్కువ మంది ప్రయాణికులను ఎక్కించకూడదని హెచ్చరించారు. ముఖ్యంగా ప్రస్తుత వర్షాకాలంలో అధిక సంఖ్యలో ప్రయాణికులను ఎక్కించడం వల్ల వాహన సమతుల్యత దెబ్బతిని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఆటో డ్రైవర్లు రవాణా నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు.వర్షాకాలంలో ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఉరుములు, మెరుపులు సంభవించే సమయంలో చెట్ల కింద నిలబడటం లేదా ఆశ్రయం పొందడం ప్రమాదకరమని తెలిపారు. పిడుగుపాటుకు గురయ్యే అవకాశం ఉన్నందున వర్షం పడుతున్న సమయంలో చెట్ల కింద నిలబడకుండా సురక్షితమైన ప్రదేశాల్లో ఉండాలని సూచించారు.విద్యుత్ తీగలు, కరెంట్ స్తంభాలు లేదా తెగిపోయిన విద్యుత్ వైర్ల సమీపంలో ఉండరాదని హెచ్చరించారు.

వర్షాల కారణంగా విద్యుత్ ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున అనుమానాస్పద పరిస్థితులు కనిపిస్తే వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు లేదా పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో వాహనాలను నెమ్మదిగా నడపాలని, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రోడ్డు భద్రతా సూచికలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి, వర్షాకాలంలో అప్రమత్తంగా వ్యవహరిస్తే ప్రమాదాలను నివారించవచ్చని ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య తెలిపారు.

# కృష్ణమ్మకు వరద కళ.. జూరాల వైపు జలధారలు!

గద్వాల జూన్ 07 (వుదయం బ్యూరో) నైరుతి రుతుపవనాలు జోరందుకోవడంతో కృష్ణా నది పరీవాహక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఈ సీజన్‌లో తొలిసారిగా కృష్ణమ్మకు వరద కళ సంతరించుకుంది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న జలప్రవాహాలతో తెలంగాణలోని జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలంలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్ట్ వద్ద వరద నీటి రాక ప్రారంభమైంది. అధికారుల సమాచారం మేరకు ప్రస్తుతం జూరాల ప్రాజెక్టుకు 4,750 క్యూసెక్కుల వరద జలాలు చేరుతున్నాయి. కర్ణాటక, మహారాష్ట్రలోని కృష్ణా పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల ప్రభావంతో రానున్న రోజుల్లో ప్రవాహం మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీంతో నీటిపారుదల శాఖ అధికారులు పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నారు. ఈ ఏడాది నైరుతి రుతుపవనాల ప్రవేశం ఆలస్య మైనప్పటికీ, ఒకసారి చురుగ్గా మారిన తర్వాత విస్తారంగా వర్షాలు కురుస్తుం డటంతో నదులు, వాగులు, వంకలు జీవం పోసుకుంటున్నాయి. కృష్ణా నదిలో వరద జలాల రాక ప్రారంభం కావడం రైతాంగానికి శుభసూచకంగా మారింది.

# తెలంగాణ ప్రజలకు తెలియని నిశ్శబ్ద ఉద్యమ జ్యోతి

**తెలంగాణ ముద్దుబిడ్డ--**

**తెలంగాణ ఉద్యమంలో మర్చిపోలేని మహనీయుడు కమాలుద్దీన్ అహ్మద్.**



పరకాల జూన్ 7 (వుదయం ప్రతినిధి): తెలంగాణ ఉద్యమ చరిత్రను ప్రస్తావించినప్పుడు అష్ట సాధన కోసం జరిగిన దీర్ఘకాల ఉద్యమంలో ఎంతో మంది నాయకులు కార్యకర్తలు మేధావులు తమ వంతు పాత్రను పోషించారు.అందులో ప్రచార హడావుడి లేకుండా నిశ్శబ్దంగా ఉద్యమ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లిన వ్యక్తిగా కమాలుద్దీన్ అహ్మద్ పేరు ప్రత్యేకంగా ప్రస్తావించబడుతుంది. తెలంగాణ ఆత్మగౌరవం కోసం పోరాటం తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాలు ఉద్యోగులు వీటి పంపిణీ నిధుల కేటాయింపుల్లో విభక్ష కమిటీ అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కమాలుద్దీన్ మహమ్మద్ నిరంతరం కృషి చేశారు. తెలంగాణ వెనుకబాటుతనం, సాగునీటి సమస్యలు, రైతుల కష్టాలు, ప్రాంతీయ వివక్ష వంటి అంశాలను దేశ స్థాయిలో చాలా ముందుగానే ప్రస్తావించిన నాయకుల్లో కమాలుద్దీన్ అహ్మద్ ఒకరు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందే తెలంగాణ ప్రజల ఆకాంక్షలను పార్లమెంట్‌లో వినిపించిన అరుదైన నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారు.

**బాల్యం -- రాజకీయ ప్రవేశం.**

కమాలుద్దీన్ అహ్మద్ 1930 ఆగస్టు 15న వరంగల్ జిల్లాలో జన్మించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బి.కాం, ఎల్.ఎల్.బి పూర్తి చేసి న్యాయవాదిగా, వ్యవసాయదారుడిగా సేవలందించారు. అనంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ రాజకీయాల తెలంగాణ ఉద్యమం కేవలం రాజకీయ పోరాటం మాత్రమే కాకుండా సామాజిక సాంస్కృతిక ఆత్మగౌర ఉద్యమంగా మారడంతో మేధావుల పాత్ర కీలకం కమాలుద్దీన్ తెలంగాణ చరిత్ర సంస్కృతి బాష ప్రత్యేకతలను ప్రజలకు ఎదిరించి ఉద్యమానికి సిద్ధాంతపరమైన బలం చేకూర్చారు అన్ని వర్గాల ఐక్యతకు కృషి చేస్తూ తెలంగాణ ఉద్యమం విజయవంతం కావాలంటే అన్ని మతాలు కులాలు వర్గాలు ఒకే వేదిక పైకి రావాలని ఆయన విశ్వసించారు. ముఖ్యంగా మైనారిటీ వర్గాలను తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో భాగస్వామ్యం చేయడంలో ఆయన విశేష కృషి చేశారు. తెలంగాణ ఏర్పడితే సామాజిక న్యాయం సమాన అవకాశాలు మరింత బలపడతాయని ప్రజలకు వివరించారు. యువతకు మార్గదర్శినిగా ఉద్యమ కాలంలో యువతలో తెలంగాణ చైతన్యాన్ని పెంపొందిస్తు అనేక కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ చరిత్రను అధ్యయనం చేయాలని ప్రజాస్వామ్యం పద్ధతులలో హక్కుల కోసం పోరాడాలని యువతకు పిలుపునిచ్చారు.

ఎమ్మెల్యేగా 2 సార్లు గెలిచారు.

కమాలుద్దీన్ అహ్మద్ తెలంగాణ ప్రాంతంలోని ప్రజల సమస్యలను శాసనసభలో ప్రస్తావించేందుకు ఎన్నికల రాజకీయాల్లోకి వచ్చారు.

1962లో చెర్యాల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.

1967లో జనగామ నియోజకవర్గం నుంచి మరోసారి ఎమ్మెల్యేగా గెలిచారు.అంటే ఆయన రెండు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు.

**ఎంపీగా 4 సార్లు గెలిచారు..**తెలంగాణ స్వరాన్ని ఢిల్లీకి తీసుకెళ్లిన నాయకుడిగా ఆయన పేరు నిలిచింది. 1980లో వరంగల్ లోక్‌సభ స్థానం నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. 1989లో హనుమకొండ నుంచి ఎంపీగా గెలిచారు. 1991లో మళ్లీ హనుమకొండ నుంచి విజయం సాధించారు.

1996లో మరోసారి హనుమకొండ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. అంటే ఆయన నాలుగు సార్లు లోక్‌సభ సభ్యుడిగా (ఎంపీగా) ఎన్నికయ్యారు.

తెలంగాణ కోసం చేసిన కృషి.

తెలంగాణ ఉద్యమం మళ్లీ ఉద్ధృతం కావడానికి చాలా సంవత్సరాల ముందే కమాలుద్దీన్ అహ్మద్ తెలంగాణ వెనుకబాటుతనాన్ని జాతీయ స్థాయిలో ప్రస్తావించారు.తెలంగాణ రైతుల సాగునీటి సమస్యలపై నిరంతరం పోరాడారు.శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వంటి నీటిపారుదల పథకాల అభివృద్ధికి కృషి చేశారు.తెలంగాణ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్రం దృష్టిని ఆకర్షించారు. 1997లో పార్లమెంట్‌లో తెలంగాణ ప్రాంతం ఆంధ్ర ప్రాంతంతో పోలిస్తే వెనుకబడిందని స్పష్టంగా ప్రస్తావించారు.తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, అభివృద్ధి, హక్కుల కోసం నిరంతరం స్వరం వినిపించారు. కేంద్ర మంత్రిగా సేవలు.భారత ప్రభుత్వంలో ఆయన కేంద్ర సహాయ మంత్రిగా పనిచేశారు.పౌర సరఫరాలు మరియు ప్రజా పంపిణీ శాఖ సహాయ మంత్రివాణిజ్య శాఖ సహాయ మంత్రిఅలాగే తరువాత భారత రాయబారిగా సౌదీ అరేబియాలో కూడా సేవలందించారు ఎందుకు "నిశ్శబ్ద ఉద్యమ జ్యోతి"?కమాలుద్దీన్ అహ్మద్ పెద్ద సభలు, నినాదాలు, ఆందోళనల కంటే పార్లమెంట్, ప్రభుత్వ వ్యవస్థలలో తెలంగాణ సమస్యలను ప్రస్తావించడం ద్వారా ఉద్యమానికి బలమైన పునాది వేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు దారితీసిన ఆలోచనలను చాలా ముందుగానే జాతీయ వేదికపై వినిపించిన నాయకుడిగా ఆయనను పలువురు చరిత్రకారులు గుర్తిస్తున్నారు. రాష్ట్ర సాధన తర్వాత 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా తెలంగాణ అభివృద్ధి సామాజిక సమానత్వం ప్రజా సంక్షేమ అంశాలపై తన అభిప్రాయలను వెల్లడిస్తు ప్రజా జీవితంలో కొనసాగారు.తెలంగాణ ఉద్యమ చరిత్రలో ఎంతోమంది నాయకుల పేర్లు వెలుగులోకి వచ్చినప్పటికీ, తెలంగాణ ప్రజల హక్కుల కోసం ఆరు దశాబ్దాల కిందటే స్వరం వినిపించిన కమాలుద్దీన్ అహ్మద్ పేరు ప్రత్యేకంగా నిలుస్తుంది. 2 సార్లు ఎమ్మెల్యే, 4 సార్లు ఎంపీ, కేంద్ర మంత్రి, తెలంగాణ హక్కుల సాధనకు తొలి స్వరాల్లో ఒకరు. తెలంగాణ రాష్ట్ర సాధన చరిత్రలో వెలుగులోకి వచ్చిన నాయకులే కాకుండా వెనకబడి ఉద్యమానికి బలాన్ని ఇచ్చిన అనేకమంది కార్యకర్తలు కూడా ఉన్నారు. అలాంటివారిలో ఒక్కరూకామాలుద్ది అహ్మద్ ఆయన చేసిన సేవలు తెలంగాణ ఉద్యమ చరిత్రలో నిశ్శబ్దంగా వెలిగిన జ్యోతిల నిలిచిపోతాయి. తెలంగాణ ఆత్మ గౌరవ పోరాటంలో ఆయన చేసిన కృషి భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది.



## ఈఈ భీమ్‌రావు మాతృమూర్తికి కుడా చైర్మన్ ఇనగాల నివాళి

భీమదేవరపల్లి/వంగర జూన్ 07 (వుదయం ప్రతినిధి) : కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) సిద్దూరి భీమ్‌రావు మాతృమూర్తి కి.శే. మాణిక్యమ్మ దశదినకర్మ ఆదివారం భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలోని వారి నివాసంలో జరిగింది. ఈ కార్యక్రమానికి వరంగల్ కుడా చైర్మన్, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, కుడా సిపివో అజిత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా వారు మాణిక్యమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఈఈ భీమ్‌రావు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సంతాపాన్ని తెలియజేశారు.

## అనంతసాగర్ లో ఉచిత వైద్య శిబిరం



హసన్‌పర్తి జూన్7 (వుదయం ప్రతినిధి): హసన్ పర్తి మండల కేంద్రంలోని అనంతసాగర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ రామంచ వెన్నెల, ఆధ్వర్యంలో ఆదివారం గ్రామ పంచాయతీ ప్రాంగణంలో రక్షిత్ హాస్పిటల్ వైద్య బృందం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.

సుమారు 150 మంది గ్రామస్థులకు వైద్యులు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన సూచనలు అందించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వెన్నెల మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ప్రజలు తమ ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రక్షిత్ హాస్పిటల్ వైద్య బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సర్జన్ డాక్టర్ అశ్రీత్ రెడ్డి, చెస్ట్ ఫిజిషియన్ డాక్టర్ శృతిరెడ్డి, ఆర్థో డాక్టర్ వికాస్ రావు, హెడ్ నర్స్ మధు దంపి, మేనేజ్మెంట్ గిన్నరపు రాజు, వంశీ, అడ్మిన్ సందీప్, గ్రామ ప్రజలు యువకులు మహిళలు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దళితుల సమాధుల తొలగింపు చర్యలను నిలిపివేయాలి

### టిఆర్పి హనుమకొండ జిల్లా జనరల్ సెక్రటరీ పుట్టరాజు



సుబేదారి, జూన్ 07 (వుదయం విలేఖరి): హనుమకొండ 56వ డివిజన్ గోపాలపురంలోని ఊర చెరువులో ఉన్న దళితుల సమాధులను ప్రభుత్వం బలవంతంగా తొలగించే చర్యలకు వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన, ధర్నా నిర్వహిస్తున్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ హనుమకొండ జిల్లా జనరల్ సెక్రెటరీ పుట్టరాజు, నాయకులు బత్తిని వెంకటేష్ గౌడ్, జనార్ధన్, కందుకూరు శ్రీనాథ్, ఆరెపల్లి రాజు లను కేయూ పోలీసులు అక్రమంగా అరెస్ట చేయడాన్ని పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. దళితుల పక్షాన తెలంగాణ రాజ్యాధికార పార్టీ పోరాడుతుందని, దళితుల పూర్వీకుల సమాధులను పరిరక్షించాల్సిన ప్రభుత్వమే, వారి మనోభావాలను గౌరవించకుండా తొలగింపు చర్యలకు దిగడం అన్యాయమని, ప్రజాస్వామ్యబద్ధంగా తమ నిరసనను వ్యక్తం చేస్తున్న నాయకులను, కార్యకర్తలను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యం హక్కుల ఉల్లంఘన అని తెలిపారు. దళితుల సమాధులు తొలగింపు చర్యలను వెంటనే నిలిపివేయాలని, అక్రమంగా అరెస్టు చేసిన తెలంగాణ రాష్ట్ర అధికార పార్టీ నాయకులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేసింది. దళిత హక్కులు ఆత్మగౌరాన్ని కాపాడేందుకు తెలంగాణ రాజ్యాధికారి పార్టీ పోరాటం చేస్తుందని స్పష్టం చేసింది.

## రాజకీయ కక్షతోనే తప్పుడు కేసులు

### మాజీ కార్పొరేటర్ బొంగు అశోక్ యాదవ్



సుబేదారి, జూన్ 07 (వుదయం విలేఖరి): రాజకీయ కక్షతోనే తనపై తప్పుడు కేసులు నమోదు చేయించి జైల్లో ఉంచారని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 4వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బొంగు అశోక్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం హనుమకొండ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అశోక్ యాదవ్ మాట్లాడుతూ తన తాత ముత్తాతల కాలంనాటి నుండి ఈ ప్రాంతంలో నివసిస్తున్నామని, ఎప్పుడు ఎలాంటి వివాదాలకు పోకుండా వివాద రహితుడుగా ఉన్న తనపై మాజీ కార్పొరేటర్లు వారిని కాదని బిఆర్ఎస్ పార్టీ నుండి కార్పొరేటర్ గా 2022లో తనకు అవకాశం ఇవ్వడం జీర్ణించుకోలేక, ఆనాటి నుండే కుట్రలు మొదలు పెట్టారని అన్నారు. రఘు, లక్ష్మణ్ అనే వ్యక్తులు తమను దూషించి దాడి చేశారని, తామే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడానికి వెళితే తమని అక్రమంగా అరెస్టు చేసి, తప్పుడు కేసులు నమోదు చేసి జైలుకు పంపారని అన్నారు.

2022లో కార్పొరేటర్ గా గెలిచిన అనంతరం డివిజన్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టానని అన్నారు. ఎక్కడో ఉన్న రఘును తను ముందుకు తీసుకొచ్చి బిఆర్ఎస్ పార్టీలో డివిజన్ ప్రధాన కార్యదర్శిగా నియమించి, పక్కనే పెట్టుకుని అడుగడుగున తోడుంటే తమ అక్రమంగా ప్రభుత్వ భూమిని కబ్జా చేసి వెంచర్ చేస్తే దానిని ప్రభుత్వ అధికారులు అడ్డుకుంటే తనపై కక్ష పెంచుకొని కుట్ర చేశారని అన్నారు. తనకు న్యాయవ్యవస్థ పైన నమ్మకం ఉందని కోర్టు ద్వారా తన నిర్దోషత్వాన్ని నిరూపించుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జోరిక రమేష్, కుసుమ లక్ష్మీనారాయణ,

వరంగల్ పశ్చిమ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ పులి రజనీకాంత్, డివిజనల్ అధ్యక్షుడు కంజర్ల మనోజ్, నాయకులు ఇస్మాయిల్, దశరథం, రామ్మూర్తి, ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు బీఆర్ భగవాన్ దాస్ జయంతి వేడుకలు




హనుమకొండ టౌన్, జూన్ 07 (వుదయం ప్రతినిధి) : బీఆర్ భగవాన్ దాస్ జయంతి వేడుకలు సోమవారం రోజున ఉదయం 8.30 గంటలకు హన్మకొండ అశోక జంక్షన్ లోని ప్రముఖ కార్మిక నాయకుడు, సీనియర్ కమ్యూనిస్టు యోధుడు బీఆర్ భగవాన్ దాస్ 96వ జయంతి నిర్వహించడం జరుగుతుందనీ నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే లు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, కేఆర్ నాగరాజు,సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, ఇతర నాయకులు పాల్గొంటారు.

## కాకతీయ వైభవాన్ని అధ్యయనం చేసిన ట్రైనీ ఐఏఎస్ అధికారులు



హనుమకొండ, జూన్ 07 (వుదయం ప్రతినిధి) : తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "తెలంగాణ దర్శన్" అధ్యయన పర్యటనలో భాగంగా 2025 బ్యాచ్‌కు చెందిన ట్రైనీ ఐఏఎస్ అధికారులు రెండు రోజుల పాటు కాకతీయుల చారిత్రక రాజధాని వరంగల్ నగరంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వారు జిల్లాలోని పలు చారిత్రక, పర్యాటక, సామాజిక అభివృద్ధి కేంద్రాలను సందర్శించి స్థానిక పరిపాలన, ప్రజా పాలన, అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరుపై అవగాహన పొందారు.పర్యటన సందర్భంగా అధికారులు ప్రపంచ వారసత్వ కట్టడం రామప్ప దేవాలయం, వరంగల్ కోట, వెయ్యి స్తంభాల దేవాలయం, భద్రకాళి దేవాలయం తదితర కాకతీయుల వైభవాన్ని ప్రతిబింబించే చారిత్రక ప్రదేశాలను సందర్శించారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా ఆదర్శ సహకార సంస్థగా గుర్తింపు పొందిన ముల్కనూర్ సహకార సంఘాన్ని సందర్శించి, గ్రామీణాభివృద్ధి, సహకార వ్యవస్థల నిర్వహణపై అధ్యయనం చేశారు.ఈ సందర్భంగా ట్రైనీ అధికారులు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మరియు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ లను కలిసి జిల్లా పరిపాలన, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి ప్రణాళికలు, శాంతిభద్రతల నిర్వహణ తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు.ఈ పర్యటనకు లైజన్ అధికారిగా వ్యవహరించిన డాక్టర్ కుసుమ సూర్యకిరణ్, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్, కాకతీయుల చరిత్ర, వారి పరిపాలనా దక్షత, సాగునీటి వనరుల అభివృద్ధి, దేవాలయ నిర్మాణ శిల్పకళ, సాంస్కృతిక వారసత్వం, ప్రజా సంక్షేమ దృక్పథం వంటి అంశాలను ట్రైనీ అధికారులకు సమగ్రంగా వివరించారు.

కాకతీయులు నిర్మించిన చెరువులు, సాగునీటి వ్యవస్థలు, అద్భుతమైన శిల్పకళా సంపద, దేవాలయ నిర్మాణాలు నేటికీ ప్రజలకు ఉపయోగపడుతున్నాయని, వారి పరిపాలనా విధానం సమాజాభివృద్ధికి ఆదర్శంగా నిలిచిందని ట్రైనీ అధికారులు అభిప్రాయపడ్డారు.పర్యటన ముగింపు సందర్భంగా హరిత హోటల్‌లో బస చేసిన ట్రైనీ అధికారులకు తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ తరఫున రామప్ప దేవాలయం, భద్రకాళి దేవాలయాల ప్రతిరూపాలతో రూపొందించిన ప్రత్యేక జ్ఞాపికలను అందజేశారు. ఈ పర్యటన విజయవంతం కావడంలో స్థానిక ఆర్డీవో వెంకటేష్, తహసీల్దార్ రవీందర్ రెడ్డి, హనుమకొండ ఆర్ఐ దశరథరాం రెడ్డి, హరిత హోటల్ మేనేజర్ అశోక్ రెడ్డి, హోటల్ సిబ్బంది నరేష్, కిరణ్, సాయి, రచన, భవాని, సంధ్య, రాజు, రెవెన్యూ సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు, పోలీస్ శాఖ అధికారులు మరియు ఇతర సిబ్బంది విశేష కృషి చేశారు.ఈ ప్రెస్ నోట్‌ను పత్రికా శైలిలో మరింత అధికారికంగా లేదా పర్యాటక శాఖ విడుదల చేసే ఫార్మాట్‌లో కూడా మార్చవచ్చు.

## బీసీ నేత హాస్టల్ ప్రవేశాలపై వన్నాల శ్రీరాములు, ఈగ వెంకటేశ్వర్లు చర్చలు



వరంగల్ టౌన్, జూన్ 07 (వుదయం ప్రతినిధి) : పద్మశాలి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు తో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు శనివారం (లేదా ఈరోజు) కొద్దిసేపు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. రానున్న విద్యా సంవత్సరంలో 'ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డు' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీసీ నేత హాస్టల్‌లో విద్యార్థుల చేరికలు, అనుసరించాల్సిన నిబంధనలపై ఈ సందర్భంగా వారు సుదీర్ఘంగా ర్చించారు. ?హాస్టల్‌లో చేరే విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు, అర్హులైన పేద విద్యార్థులకు ప్రాధాన్యత దక్కేలా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఈ సమావేశంలో విశ్లేషించారు. పద్మశాలి, బీసీ విద్యార్థుల విద్యాభివృద్ధికి ట్రస్ట్ బోర్డు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నేతలు స్పష్టం చేశారు.?ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్ట్, ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ వేముల సదానందం నేత, పద్మశాలి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు కొడెం రవి ప్రకాష్ తదితరులు పాల్గొని తమ అమూల్యమైన సూచనలను అందించారు.

## తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు అండగా మంత్రి సీతక్క

ములుగు ,జూన్ 07 (వుదయం ప్రతినిధి) : ములుగు మండలం పంచోత్కులపల్లి గ్రామానికి చెందిన ఆగబోయిన నిరోష వడదెబ్బతో మృతి చెందారు. దీంతో ఆమె కుమారులు రిషి, అభి అనాథలయ్యారు. 2019లో తండ్రి శోభన్ కూడా మృతి చెందడంతో చిన్నారులు దిక్కులేని స్థితిలో ఉన్నారు. వారిని రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ (సీతక్క) పరామర్శించి రూ.25 వేల ఆర్థిక సాయం అందించారు. మిషన్ వాత్సల్య పథకం కింద నెలకు రూ.4 వేల చొప్పున సహాయం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతోపాటు గురుకుల పాఠశాలలో విద్యాభ్యాసానికి అన్ని ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రి వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బానోత్ రవిచందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ రేగా కల్యాణి, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## కాలం మార్చలేని బంధం

### - పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.

బూర్గంపహాడ్ జూన్ 07 (వుదయం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- సుదీర్ఘ కాలం తర్వాత ఏడవ తరగతి పూర్వ విద్యార్థులు ఒక్కటై వారిది కాలం కూడా మార్చలేని బంధం అని నిరూపించారు. 22 ఏళ్ల వీరి జీవిత ప్రయాణంలో ఎన్నో మలుపులు వచ్చినా, బాల్య స్నేహం మాత్రం ఎప్పటికీ పదిలంగానే ఉంటుందనే విషయాన్ని న్యూస్కాలర్ కాన్వెంట్ స్కూల్, మొరంపల్లిబంజర్‌కు చెందిన 2004 ఏడో తరగతి బ్యాచ్ విద్యార్థులు మరోసారి చాటిచెప్పారు. దాదాపు 22 ఏళ్ల తర్వాత పాములేరులో నిర్వహించిన గెట్ టు గెదర్‌లో పాల్గొని చిన్ననాటి అనుబంధాలను గుర్తు చేసుకున్నారు. ఒకప్పుడు పాఠశాల ఆవరణలో కలిసి ఆడిపాడిన స్నేహితులు, నేడు ఉద్యోగాలు, వ్యాపారాలు, కుటుంబ బాధ్యతలతో బిజీ జీవితాలు గడుపుతున్నప్పటికీ, పాత జ్ఞాపకాల పిలుపుతో ఒకేచోట చేరి భావోద్వేగ క్షణాలను పంచుకున్నారు. పాఠశాల రోజుల సరదా సంఘటనలు, గురువుల జ్ఞాపకాలు, సహచరులతో గడిపిన మధుర క్షణాలను గుర్తు చేసుకుంటూ ఆనందంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా పరస్పరం కుటుంబ సభ్యులను పరిచయం చేసుకుని, భవిష్యత్తులోనూ ఇలాంటి సమావేశాలు నిర్వహిస్తూ స్నేహబంధాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. కాలం గడిచినా



స్నేహానికి వయస్సు ఉండదని ఈ కలయిక మరోసారి నిరూపించింది. స్నేహం, ఆత్మీయత, అనుబంధాలకు ప్రతీకగా నిలిచిన ఈ సమావేశం అందరికీ మధుర జ్ఞాపకంగా మిగిలింది.ఈ కార్యక్రమంలో భాగ్యలక్ష్మి, రాజేశ్వరి, ధనలక్ష్మి, సంధ్యారాణి, చంద్రశేఖర్ రెడ్డి, మౌనిక, శైలజ, అనంత్, శ్రవణ్, చంటి, రఘురామిరెడ్డి, కృష్ణారెడ్డి, హేమంత్, రాజశేఖర్ రెడ్డి, ఉమాశంకర్ రెడ్డి, ముకుందారెడ్డి, లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చక్కని ఆరోగ్యం

## వేసవి సమస్యల నుంచి ఉపశమనమిలా..!



వేసవిలో విపరీతమైన చెమట, డీహైడ్రేషన్, చర్మం పదే పదే జిడ్డుగా మారడం, చెమటకాయలు.. ఎక్కువగా బాధిస్తుంటాయి. వీటికి తోడు ట్యాన్, సన్‌బర్న్.. వంటి సమస్యలూ అందాన్ని దెబ్బతీస్తాయి. ముఖ్యంగా ముఖం, మెడ, వీపు, చేతులపై.. వీటి తాలూకు మచ్చలు స్పష్టంగా కనిపిస్తాయి. ఈ క్రమంలో ఈ సమస్యల నుంచి ఉపశమనం పొందేందుకు కొన్ని ఇంటి చిట్కాలు దోహదం చేస్తాయంటున్నారు నిపుణులు. స్నానం చేసే నీటిలో ఓట్స్ కలుపుకోవడం ద్వారా వేసవిలో ఎదురయ్యే చర్మ సంబంధిత సమస్యల నుంచి చాలావరకు ఉపశమనం లభిస్తుంది అంటున్నారు నిపుణులు. ఓట్స్ చర్మంపై మూసుకుపోయిన స్వేదగ్రంధులు తెరచుకునేలా చేస్తాయి. తద్వారా చెమటకాయలు తగ్గడంతో పాటు వాటివల్ల కలిగే దురద, మంట.. వంటివి కూడా తగ్గుముఖం పడతాయి. కాబట్టి స్నానం చేయడానికి ఉపయోగించే బకెట్ గోరువెచ్చని నీటిలో కొన్ని ఓట్స్ వేసి కాసేపు నాననివ్వాలి. బాత్‌టబ్‌లో స్నానం చేసేటప్పుడు ఈ చిట్కాను పాటిస్తే మరింత మెరుగైన ఫలితం పొందచ్చు అని చెబుతున్నారు.

చెమటకాయలు, వాటి వల్ల వచ్చే దురద, మంట.. వీటి నుంచి విముక్తి పొందడానికి ఇంట్లో లభ్యమయ్యే ఐస్‌క్యూబ్స్‌ని ఉపయోగిస్తే చాలు.. కాటన్ లేదా మెత్తని వస్త్రంలో కొన్ని ఐస్‌క్యూబ్స్ వేయాలి. దానిని మూటలా కట్టి దాంతో సమస్య ఉన్న ప్రదేశంలో మృదువుగా అద్దుకోవాలి. తరచూ ఇలా చేస్తే ఉపశమనం లభిస్తుందంటున్నారు. సూర్యరశ్మి లోని అతినీలలోహిత కిరణాల కారణంగా సన్‌బర్న్, ట్యాన్.. వంటి సమస్యలు తలెత్తడం సహజం. వాటి నుంచి విముక్తి పొందేందుకు ముల్తానీ మట్టి చక్కగా ఉపయోగపడుతుంది అంటున్నారు నిపుణులు. దీనికోసం రెండు చెంచాల ముల్తానీమట్టిలో సరిపడా రోజ్‌వాటర్ వేసి బాగా మిక్స్ చేయాలి. సమస్య ఉన్న ప్రదేశంలో ఈ మిశ్రమాన్ని అప్లై చేసి పూర్తిగా ఆరేంత వరకు అలాగే ఉంచుకోవాలి. ఆ తర్వాత చల్లని నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల మంచి ఫలితాన్ని పొందచ్చు. ముల్తానీమట్టికి బదులుగా చందనం లేదా గంధం కూడా ఉపయోగించవచ్చుట. కీరాదోసని ముక్కలుగా కోసి సమస్య ఉన్న ప్రాంతంలో వాటితో రుద్దడం.. లేదా కీరాదోసను మెత్తని గుజ్జులా చేసి సన్‌బర్న్, ట్యాన్, చెమటకాయలు.. మొదలైనవి ఉన్న ప్రాంతంలో పూతలా అప్లై చేయాలి. ఆ తర్వాత 15 నుంచి 20 నిమిషాలు ఆరనిచ్చి శుభ్రం చేసుకోవాలి. ఇలా చేస్తే సమస్యలు తొలగిపోవడంతో పాటు చర్మానికి చల్లదనం కూడా అందుతుంది అని చెబుతున్నారు నిపుణులు.

## బరువు మందులతో స్తంభన లోపం!



ఇటీవల గ్లూకగాన్ లైక్ పెప్టైడ్-1 (జీఎల్‌పీ-1) రిసెప్టర్ ఎగొనిస్ట్ రకం మందులు చాలా ప్రాచుర్యం పొందాయి. టైప్ 2 మధుమేహ చికిత్స కోసం రూపొందించిన ఇవి బరువునూ తగ్గిస్తున్నాయి. అయితే మగవారి ఆరోగ్యం మీద ఈ మందులు చూపే ప్రభావాలపై కొత్త సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మధుమేహం గలవారిలో వీటితో స్తంభన లోపం ముప్పు పెరగొచ్చని ఇక్లినికల్ మెడిసిన్‌లో ప్రచురితమైన తాజా అధ్యయనం పేర్కొంటోంది. మధుమేహం గల 10వేల మంది మగవారి ఆరోగ్య వివరాలను ఇందులో విశ్లేషించారు. వీరంతా కొత్తగా జీఎల్‌పీ-1 రిసెప్టర్ ఎగొనిస్ట్ లేదా డీపీపీ-4 ఇన్‌హిబిటార్స్ అనే మరోరకం మధుమేహం మందులను ఆరంభించినవారే. మూడేళ్ల తర్వాత పరిశీలించగా డీపీపీ-4 ఇన్‌హిబిటార్స్ వేసుకునేవారితో పోలిస్తే జీఎల్‌పీ-1 మందులు వేసుకునేవారికి స్తంభన లోపం ముప్పు 26% ఎక్కువగా ఉంటున్నట్టు తేలింది. డీపీపీ-4 ఇన్‌హిబిటార్స్ వాడినవారిలో సుమారు 2.8% మందిలో స్తంభన లోపం తలెత్తగా జీఎల్‌పీ-1 వేసుకున్నవారిలో 3.5% మంది దీని బారినపడ్డారు. అయితే ఈ మందులకూ సమస్యకూ నేరుగా కార్యకారణ సంబంధం ఉంటున్నట్టు అధ్యయన ఫలితాలు కచ్చితంగా చెప్పలేదు గానీ సంబంధ ముందే అవకాశముందని, ఇందులో ఇతరత్రా అంశాలూ ప్రభావితం చూపుతుండొచ్చని సూచిస్తున్నాయి. ప్రస్తుతం జీఎల్‌పీ-1 మందుల వాడకం రోజురోజుకీ పెరుగుతున్న నేపథ్యంలో వీటితో తలెత్తే దుష్ప్రభావాలు, ముఖ్యంగా రోజువారీ జీవితాన్ని ప్రభావితం చేసే వాటి గురించి అర్థం చేసుకోటం అత్యవసరంగా మారింది. నిజానికి మధుమేహ దుష్ప్రభావాల్లో స్తంభన లోపం కూడా ఒకటి. మధుమేహం గల మగవారిలో సుమారు సగం మంది జీవితంలో ఎప్పుడో అప్పుడు దీంతో ఇబ్బంది పడుతుంటారు. దీర్ఘకాలంగా రక్తంలో గ్లూకోజు మోతాదులు ఎక్కువగా ఉంటూ వస్తుండటం వల్ల రక్తనాళాలు (అంగానికి రక్త సరఫరా చేసే నాళాలు), నాడులు (స్పర్శ, స్పందన తగ్గటం) దెబ్బతింటాయి. హార్మోన్ల మోతాదుల్లోనూ మార్పులు సంభవిస్తుంటాయి. ఇవన్నీ స్తంభన లోపానికి దారితీస్తుంటాయి. ఇప్పుడు మందుల దుష్ప్రభావాలూ తోడవుతుండటం ఆలోచించదగ్గ విషయం.

## కాలేయ క్యాన్సర్ వృద్ధికి ప్రొటీన్ ఊతం



కాలేయ క్యాన్సర్ గలవారు ఆహారంలో ప్రొటీన్ తగ్గించుకుంటే కణితి వృద్ధి నెమ్మదిస్తున్నట్టు రట్‌గర్స్ యూనివర్సిటీ అధ్యయనంలో బయటపడింది. సాధారణంగా మనం తీసుకునే ప్రొటీన్ విచ్ఛిన్నమైనప్పుడు పుట్టుకొచ్చే అమ్మోనియా అనే రసాయనాన్ని కాలేయం విడగొడుతుంది. ఇది యూరియాగా మారి మూత్రం ద్వారా బయటకు వచ్చేస్తుంది. అయితే కాలేయం దెబ్బతిన్నప్పుడు అమ్మోనియాను విడగొట్టే ప్రక్రియ సజావుగా సాగదు. దీంతో బయటకు వెళ్లకుండా కాలేయంలో, రక్తంలో పెద్దమొత్తంలో పోగవుతుంది. దీన్ని కణితి కణాలు అమ్మోనియా ఆమ్లాలు, న్యూక్లియోటైడ్లుగా మార్చుకుంటాయి. ఇవి డీఎన్ఏ, కణాల విభజనకు అత్యవసరం. వీటి సాయంతోనే కణితి కణాలు వేగంగా వృద్ధి చెందుతాయి. అంటే ఆహారంలో ప్రొటీన్‌ను తగ్గించుకోవటం ద్వారా కాలేయ క్యాన్సర్ త్వరగా ముదరకుండా చూసుకోవచ్చన్నమాట. అమ్మోనియా శరీరంలోంచి బయటకు వెళ్లటానికి తోడ్పడే ఎంజైమ్‌లను చెదరకొడితే కణితి మరింత తీవ్రమవుతున్నట్టు, జీవన కాలం తగ్గుతున్నట్టూ పరిశోధకులు గుర్తించారు. క్యాన్సర్ ముదరటంలో శరీరంలోంచి వ్యర్థాలను బయటకు పంపించే వ్యవస్థ అస్తవ్యస్తం కావటం నేరుగా ప్రభావం చూపుతున్నట్టు ఇది తెలియజేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా కాలేయ క్యాన్సర్ పెరుగుతున్న నేపథ్యంలో తాజా అధ్యయన ఫలితాలు మరింత ప్రాధాన్యం సంతరించుకుంటున్నాయి. ప్రతి నలుగురిలో ఒకరు కాలేయ కొవ్వు, హెపటైటిస్, మద్యంతో ముడిపడిన కాలేయ జబ్బులతో బాధపడుతున్నారని అంచనా. ఇవన్నీ అమ్మోనియా శుద్ధి ప్రక్రియను దెబ్బతీసేవే కావటం గమనార్హం.

## బొప్పాయితో మెరిసేలా..!



ఫేషియల్ అంటే చాలామందికి పార్లరే గుర్తొస్తుంది. కానీ ఆ అవసరం లేకుండా ఇంట్లో లభించే పదార్థాలు, పండ్లతోనే స్వయంగా ఫేషియల్ చేసుకొని అందంగా మెరిసిపోవచ్చంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో బొప్పాయితో చేసుకొనే ఈ ఫేషియల్ కూడా అలాంటిదే అంటున్నారు. బాగా పండిన బొప్పాయిపై తొక్క తీసేసి.. ముక్కలుగా కట్ చేయాలి. వీటిని మిక్సీలో వేసి పేస్ట్‌లా చేసుకోవాలి. ఈ గుజ్జును ముఖానికి, మెడకు పట్టించి.. 5 నుంచి 10 నిమిషాల పాటు గుండ్రంగా రుద్దుతూ మర్దన చేసుకోవాలి. తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి. కావాలనుకుంటే ఈ బొప్పాయి పేస్ట్‌కు టీస్పూన్ చొప్పున కలబంద గుజ్జు, తేనె కలుపుకోవచ్చు. ఇలా బొప్పాయితో చేసుకొనే ఫేషియల్ గోల్డెన్ ఫేషియల్ చేసుకున్నంత ఫలితాన్నిస్తుందంటున్నారు నిపుణులు. అంతేకాదు.. ముఖం మీద ఉండే ట్యాన్ కూడా తగ్గుముఖం పడుతుందట! ఇలా వారానికి ఒకటి లేదా రెండుసార్లు చేయడం వల్ల ప్రకాశవంతమైన చర్మం సొంతమవుతుందంటున్నారు.

## అదే వారి సౌందర్య రహస్యం..!



నల్లగా నిగనిగలాడే ఒత్తైన కురులు, పాల మీగడలాంటి మృదువైన చర్మం, కలువరేకుల్లాంటి సోగ కళ్లు.. వెరసి చూపు తిప్పుకోలేని అందం అరేబియన్ భామల సొంతం. మరి, సహజసిద్ధమైన పదార్థాల వినియోగమే వారి సౌందర్య రహస్యం అంటున్నారు నిపుణులు.. సలాడ్లలో, సాస్ డిప్‌గా అవకాడోను వాడటం మనకు అలవాటే! అయితే అరేబియన్లు సౌందర్య పరిరక్షణలోనూ దీనిని భాగం చేస్తారట. అవకాడో గుజ్జులో తేనె, నిమ్మరసం, కాస్త కొబ్బరినూనె కలిపి ప్యాక్‌లా వేసుకుంటే చర్మం మృదుత్వాన్ని సంతరించుకుంటుంది. అవకాడో నూనెతో మసాజ్ చేసుకున్నా ఫలితం ఉంటుంది అంటున్నారు నిపుణులు. అరేబియన్ల సౌందర్య పోషణలో ఆర్గన్ ఆయిల్‌ది చాలా ముఖ్యమైన స్థానం అంటున్నారు నిపుణులు. తల వెంట్రుకల నుంచీ కాలిగోళ్ల వరకూ ప్రతి సౌందర్య చికిత్సలో భాగంగా వారు దీన్ని వాడటానికి ఇష్టపడతారట. జుట్టు, చర్మం, గోళ్లు ఆరోగ్యంగా ఉండటానికి తరచూ ఆర్గన్ ఆయిల్‌తో మర్దన చేసుకుంటారట. చర్మం పొడిబారకుండా ఉండటానికి తేనె ఉపయోగపడుతుంది. తేనె చర్మాన్ని బిగుతుగా, కాంతివంతంగా మారుస్తుంది. అరేబియన్ భామలు కీరా దోస రసంలో తేనెను కలిపి ముఖానికి ప్యాక్‌లా వేసుకుంటారట! దీనివల్ల చర్మం కాంతులీనుతుందట. గుడ్డులోని తెల్ల సొన చర్మాన్ని బిగుతుగా మారుస్తుంది. అలాగే గుడ్డుతో హెయిర్ ప్యాక్ వేసుకోవడం వల్ల జుట్టు కుదుళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. అయితే అరేబియన్ మహిళలు తమ ఒత్తైన కురుల కోసం గుడ్డుతో పాటు కొబ్బరి నూనె, నువ్వుల నూనె కలిపి జుట్టు కి ప్యాక్‌లా వేసుకుంటారట. దీనివల్ల కుదుళ్లు దృఢంగా మారతాయట. టర్కీ భామల్లాగే అరేబియన్లూ తమ సౌందర్య పోషణకు కెఫిర్ అనే బ్యాక్టీరియాతో తయారు చేసిన పెరుగును ఉపయోగిస్తారట. ఈ క్రమంలో టర్కీ భామలు దీన్ని ఆహారంగా తీసుకుంటే.. అరేబియన్లు ఆహారంతో పాటు జుట్టుకి, చర్మానికి ప్యాక్‌లానూ దీన్ని వాడతారట. కెఫిర్‌కి ప్రత్యామ్నాయంగా మనకు అందుబాటులో ఉన్న పెరుగును పులియబెట్టి వాడుకోవచ్చు అంటున్నారు నిపుణులు. కలబంద గుజ్జులో పసుపు, ఆర్గన్ ఆయిల్ కలిపి చర్మానికి ప్యాక్‌లా వేసుకుంటే మొటిమలు, మచ్చలు తగ్గి, చర్మం నవయవ్వనంగా మెరిసిపోతుంది అంటున్నారు నిపుణులు. వయసు పెరిగినా వన్నె తరగని అరబిక్ భామల చర్మ సౌందర్య రహస్యం ఇదేనట!



## అవి వాడిపోకుండా..!



వేసవిలో కొన్ని రకాల పండ్లు, ఆకు కూరలు చాలా త్వరగా పాడైపోతుంటాయి. ఫ్రిజ్‌లో పెట్టినా వాటి తాజాదనం నిలవడం కష్టం. మరి ఈ సమస్యకు పరిష్కారం ఏమిటి? చూద్దాం రండి.. ఎండాకాలంలో కొత్తిమీర, కరివేపాకు ఫ్రిజ్‌లో పెట్టినా మరుసటిరోజే వాడిపోతుంటాయి. ఇలా జరగకుండా ఉండాలంటే.. ఐస్ ట్రేలో సగం వరకు కరిగించిన బటర్/నెయ్యిని పోసి అందులో తరిగిన కొత్తిమీర/కరివేపాకు వేసి ఫ్రీజర్‌లో ఉంచాలి. రెండు రోజుల తర్వాత, ఆ క్యూబ్స్‌ని జిప్‌లాక్ కవర్ల లోకి మార్చి రిఫ్రిజిరేటర్లో భద్రపరచాలి. కూరలు ఉడికేటప్పుడు ఈ క్యూబ్స్‌ని అందులో వేస్తే సరి! అలాగే ఆకు కూరలు ఎక్కువ రోజులపాటు తాజాగా ఉండాలంటే వాటిని కడిగి, ఆరబెట్టి, సన్నగా తరుక్కోవాలి. తర్వాత ఐస్ ట్రేలలో ముప్పావు వంతు నింపి, ఆకులు మునిగే వరకు నీరు పోసి ఫ్రీజర్‌లో ఉంచాలి. వీటికి ఇతర పదార్థాల వాసన పట్టకుండా ఉండాలంటే ఈ ఐస్‌ట్రేలకు ఫుడ్ గ్రేడ్ ప్లాస్టిక్ ఫిల్మ్ చుడితే సరిపోతుంది అంటున్నారు నిపుణులు.

## ఇవి సహజ ఏసీలు!



తెల్లారిన కొద్దిసేపటికే ఇంట్లో వేడి సెగ మొదలవుతోంది కదూ! అస్తమానం ఏసీలు వేసి ఉంచితే కరెంట్ బిల్లు షాక్ కొట్టేస్తుంది. ఎలాగైనా ఇబ్బందే! అందుకే ఈ సహజ ఏసీలను ఇంట్లో పెట్టేసుకోండి.

అరెకా పామ్... మడగాస్కర్ నుంచి వచ్చినా మన వేడి వాతావరణాన్నీ తట్టుకోగలదు. ఓ రెండు మూడు మొక్కలకు ఇంట్లో చోటివ్వండి. ఇది చల్లని నీటి ఆవిరిని గాల్లోకి వదులుతూ ఉంటుంది. దీంతో వేడి శాతం తగ్గుతుంది. పైగా ఈ మొక్క గాలినీ శుద్ధి చేయగలదు. అప్పడప్పుడూ ఎండలో ఉంచాలి, మట్టిలో తేమ తగ్గినప్పుడు నీటిని అందిస్తే చాలు.

స్నేక్ ప్లాంట్... నీటి ఎద్దడిలోనూ బతికేయగలదని ఈ మొక్కకి పేరు. తరచూ నీటిని పోయడం మర్చిపోయినా తట్టుకోగలదు. ఇది రాత్రుళ్లు ఆక్సిజన్‌ని ఎక్కువ విడుదల చేస్తుంది. నిద్ర బాగా పట్టేలా చేయగలదు. గది వాతావరణాన్నీ చల్లబరుస్తుంది. అందుకే దీనికి పడకగదిలో చోటివ్వమని చెబుతారు.

కలబంద... ఆరోగ్యం, సౌందర్య పోషణకోసం దీన్ని ఉపయోగిస్తూనే ఉంటాం. అయితే ఇది ఎండ నుంచీ ఉపశమనం కలిగించగలదు. ఇది వాతావరణంలోకి నీటి ఆవిరిని విడుదల చేస్తుంది. తద్వారా దీన్ని ఉంచిన గదికి చల్లదనాన్ని ఇస్తుంది. కిటికీలు, వంటగదుల్లో వీటికి చోటిస్తే సరి.

పీస్ లిల్లీ... సాధారణంగా ఏడాదిలో ఒకట్రెండు సార్లు పూస్తుందంతే. ముఖ్యంగా పూలు మార్చి, ఏప్రిల్ నెలల్లోనే పూస్తాయి. దీనికీ 'నేచురల్ కూలింగ్ ప్లాంట్'గా పేరు. ఇది తేమను వదులుతూ గాలి పొడిబారడాన్ని తగ్గిస్తుంది. తద్వారా గదిని చల్లబరుస్తుంది. హాలు, బెడ్ రూమ్‌లకు ఇది చక్కని ఎంపిక.

మనీ ప్లాంట్... శుభం, అందంగా కనిపిస్తుందని దీన్ని ఎక్కువగా పెంచుతారు. కానీ దీనికి వేడిని గ్రహించే శక్తి ఎక్కువ. దీంతో చుట్టుపక్కల చల్లదనం పరుచుకుంటుంది. దీన్ని పెంచడానికి పెద్దగా శ్రమ కూడా అవసరం లేదు. ఇంకేం ఇంట్లో వీటికి చోటిచ్చేయండి. సహజ చల్లదనం మీ సొంతం.

## వచ్చే నాలుగేళ్ల నాటికి డెలివరీ కోసం లక్ష విద్యుత్ వ్యాన్లు: అమెజాన్

భారత్ సహా పలు దేశాల్లో డెలివరీ కార్యకలాపాల కోసం ఉపయోగిస్తున్న విద్యుత్తు వాహనాల సంఖ్యను 2030 కల్లా రెట్టింపు చేసుకోవాలనే ఆలోచనలో, ఇ-కామర్స్ దిగ్గజ సంస్థ అమెజాన్ ఉంది. వస్తువుల డెలివరీ కోసం 2022లో విద్యుత్ వ్యాన్ల వినియోగాన్ని ప్రారంభించిన అమెజాన్.. 2025 చివరికి ప్రపంచవ్యాప్తంగా ఈ సంఖ్యను 50,000కు చేర్చింది. అయిదేళ్లలో భారత్‌లో కార్యకలాపాల కోసం 1,000 విద్యుత్ తేలికపాటి, మధ్యస్థాయి ట్రక్కులను అందుబాటులోకి తేవాలని అమెజాన్ భావిస్తోంది. ఇప్పటికే వినియోగిస్తున్న 10,000కి పైగా విద్యుత్ వాహనాలకు ఇవి జత అవుతాయని పేర్కొంది.

# బిజినెస్

# భెల్, సెయిల్ మహారత్న హోదాను కోల్పోయే పరిస్థితులు?




ప్రభుత్వరంగ దిగ్గజ సంస్థలైన భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ (భెల్), స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా (సెయిల్).. మహారత్న హోదాను కోల్పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచుకునేందుకు ఏడాది సమయం ఇస్తున్నామని, అప్పటికి నిర్దేశిత లక్ష్యాలను సాధించకపోతే మాత్రం మహారత్న నుంచి నవరత్న హోదాకు పరిమితం కావాల్సి వస్తుందని ఈ సంస్థలకు ప్రభుత్వం స్పష్టం చేసినట్లు ఆంగ్లపత్రికలు వెల్లడించాయి. మహారత్న హోదాను కోల్పోతే, ఆయా సంస్థల బోర్డులకు ఆర్థిక అంశాల్లో స్వతంత్రత తగ్గుతుంది. ప్రభుత్వ ముందస్తు అనుమతి లేకుండానే రూ.5,000 కోట్ల వరకు ఈక్విటీ పెట్టుబడులు పెట్టేందుకు మహారత్న బోర్డులకు అధికారం ఉంటుంది. నవరత్న సంస్థల్లో ఇది రూ.1,000 కోట్లు మాత్రమే. సంస్థల్లో కార్పొరేట్ గవర్నెన్స్‌తో పాటు ఆర్థికంగా జవాబుదారీతనాన్ని పెంపొందించేందుకు ఈ హెచ్చరికలు ఉపకరిస్తాయని భావిస్తున్నారు.
దేశంలో మహారత్న హోదా కలిగిన ప్రభుత్వరంగ సంస్థలు మొత్తం 14 ఉన్నాయి. భెల్, బీపీసీఎల్, కోల్ ఇండియా, గెయిల్, హిందుస్థాన్ ఏరోనాటిక్స్, హెచ్‌పీసీఎల్, ఐఓసీఎల్, ఎన్‌టీపీసీ, ఓఎన్‌జీసీ, ఓఐఎల్, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఆర్ఈసీ, సెయిల్‌లకు ప్రస్తుతం మహారత్న హోదా ఉంది. వీటి మూడేళ్ల వార్షిక నికరలాభం రూ.5,000 కోట్ల కంటే ఎక్కువగా ఉండాలి. వార్షిక టర్నోవర్ రూ.25,000 కోట్లు కలిగి, వరుసగా మూడేళ్ల పాటు రూ.15,000 కోట్ల నికర విలువను ఇవి పొందాలి.
సెయిల్ సగటు వార్షిక టర్నోవర్ గత నాలుగు ఆర్థిక సంవత్సరాల్లో రూ.లక్ష కోట్లు పైన ఉండగా, సగటు నికర విలువ కూడా రూ.53,976 కోట్లుగా ఉంది. ఈ సంస్థ మూడేళ్ల వార్షిక సగటు నికరలాభ పరిమితిని 2022-23లో మాత్రమే చివరిసారిగా అందుకుంది. భెల్ మానవ వనరుల విధానాలు, సంస్థ వృద్ధికి అవరోధంగా నిలుస్తున్నాయని నీతిఆయోగ్ ఆందోళన వ్యక్తం చేసింది. భెల్ నికరలాభం 2025-26లో రూ.1600 కోట్లు కాగా, 2024-25లో రూ.534 కోట్లే.

# వృద్ధి సాధించాలి..

పశ్చిమాసియా సంక్షోభం ఇబ్బంది పెడుతున్నా, మన దేశ ఆర్థిక వృద్ధిని మరింతగా పెంచేందుకు చేపట్టాల్సిన చర్యలపై ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ఆర్థిక సలహా



మండలి (ఈఏసీ) సభ్యులతో చర్చించారు. పశ్చిమాసియా ఘర్షణల ప్రభావం మన దేశంతో పాటు ప్రపంచంపై ఎలా పడుతోందనే విషయమై తమ అంచనాలను ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి (ఈఏసీ-పీఎం) సభ్యులు వ్యక్తం చేశారు. దీర్ఘకాలిక అభివృద్ధికి అనుసరించాల్సిన ప్రాధాన్యతలపైనా చర్చించారు. సంస్కరణలకు మరింత ఊపునివ్వడం, ప్రజల జీవన - వ్యాపార సౌలభ్యాన్ని పెంపొందించడంపైనా సభ్యులు తమ అభిప్రాయాలు పంచుకున్నారని ఎక్స్‌లో మోదీ పోస్టు చేశారు. ఈఏసీ అనేది భారత ప్రభుత్వానికి, ముఖ్యంగా ప్రధానికి ఆర్థిక, సంబంధిత సమస్యలపై సలహాలు ఇచ్చే ఒక స్వతంత్ర సంస్థ. ఈఏసీ సభ్యులతో పాటు ప్రధానికి ఇద్దరు ముఖ్య కార్యదర్శులైన పీకే మిశ్రా, శక్తికాంత దాస్ ఈ సమావేశానికి హాజరయ్యారు. ప్రస్తుతం ఈఏసీలో ఛైర్మన్, ముగ్గురు పూర్తికాల సభ్యులు, 11 మంది తాత్కాలిక సభ్యులు ఉన్నారు. ఎస్.మహేంద్ర దేవ్ ఛైర్మన్‌గా ఉండగా, సంజయ్ కుమార్ మిశ్రా, సంజీవ్ సన్యాల్, షమికా రావి పూర్తి కాల సభ్యులుగా వ్యవహరిస్తున్నారు. 11 మంది తాత్కాలిక సభ్యులు వీరే: రాకేశ్ మోహన్, సజ్జిద్ జెడ్ చినోయ్, నీల్‌కాంత్ మిశ్రా, నీలేశ్ షా, టీటీ రామ్మోహన్, సౌమ్య కాంతి ఘోష్, కేవీ రాజు, చేతన్ ఘాటే, పామి దువా, పులక్ ఘోష్, గౌరవ్ వల్లభ్. ప్రధాని సూచించిన ఆర్థిక లేదా ఇతర అంశాన్ని విశ్లేషించి.. ఆయనకు సలహా ఇవ్వడం, స్థూల ఆర్థిక ప్రాముఖ్యత కలిగిన సమస్యల పరిష్కారానికి ప్రధానికి అభిప్రాయాలను సమర్పించడం వంటివీ ఈఏసీ విధులే. కొన్ని అంశాలపై వీరు నేరుగా స్పందిస్తారు.. లేదా ముఖ్యుల సిఫారసు మేరకూ ముందడుగు వేస్తారు.

# చిప్ కంపెనీల షేర్లకు భారీ నష్టాలు



అమెరికా టెక్ కంపెనీల షేర్లు రెండు రోజుల్లో భారీగా నష్టాలు చవిచూశాయి. ఆర్థిక అనిశ్చితుల్లోనూ అమెరికా కంపెనీలు భారీగా ఉద్యోగావకాశాలు కల్పించిన నేపథ్యంలో, వడ్డీరేట్లు తగ్గించే పరిస్థితులు సన్నగిల్లాయి. ఇందువల్ల బాండ్లకు గిరాకీ పెరిగి, షేర్లపై ఒత్తిడి ఏర్పడింది. కృత్రిమమేధ (ఏఐ) సంస్థల విలువలపై మదుపర్లకు సందేహాలు ఏర్పడటమూ ఈ షేర్ల పతనానికి దారితీసింది.
ముఖ్యంగా చిప్ కంపెనీల షేర్లు అధికంగా నష్టపోయాయి. కస్టమ్ ఏఐ చిప్ సంస్థ బ్రాడ్‌కామ్ త్రైమాసిక ఫలితాలు అంచనాలను అందుకోలేకపోవడమూ ప్రభావం చూపింది. పీహెచ్ఎల్ఎక్స్ సెమీకండక్టర్ సూచీ 10.3% నష్టపోయింది. 2020 మార్చి తరవాత ఒకరోజులో ఈ సూచీ ఇంతగా నష్టపోవడం ఇప్పుడే. రెండురోజుల్లోనే సెమీకండక్టర్ సూచీ 12% పతనం కాగా, ఈ కంపెనీల మార్కెట్ విలువ 1.3 లక్షల కోట్ల డాలర్ల (సుమారు రూ.124 లక్షల కోట్ల) మేర ఆవిరైంది. ఎన్‌విడియా షేరు 6% క్షీణించగా, మార్కెట్ విలువ 300 బిలియన్ డాలర్లు తగ్గింది. మైక్రాన్ టెక్నాలజీ 13%, మార్వెల్ టెక్నాలజీ 17%, అడ్వాన్స్‌డ్ మైక్రో డివైజెస్ 11%, బ్రాడ్‌కామ్ షేరు 20% నష్టపోయాయి.

# మళ్లీ హ్యాచ్‌బ్యాక్ బాట!




మన దేశంలోని కార్ల తయారీ సంస్థలు మళ్లీ హ్యాచ్‌బ్యాక్ బాట పట్టేందుకు సన్నాహాలు చేసుకుంటున్నాయి. ఇటీవలి వరకు అధిక సదుపాయాలున్న, సాధారణ కార్లతో పోలిస్తే ఖరీదైన స్పోర్ట్స్ వినియోగ వాహనాల (ఎస్‌యూవీ)లకు గిరాకీ లభించడంతో, వీటిపై అన్ని కంపెనీలు దృష్టి సారించాయి. మళ్లీ ఇంధన ధర పెరగడం, ఆర్థిక అనిశ్చితుల నేపథ్యంలో.. మళ్లీ అధిక మైలేజీ ఇచ్చే చిన్న కార్ల (హ్యాచ్‌బ్యాక్)కు గిరాకీ వస్తుందని అంచనా వేస్తూ, కొత్త మోడళ్ల ఆవిష్కరణపై సంస్థలు దృష్టి సారిస్తున్నాయి. దేశీయ అగ్రగామి సంస్థ మారుతీ సుజుకీ ఇండియా (ఎంఎస్ఐ), టాటా మోటార్స్ సంస్థలు అధిక సదుపాయాలు కలిగిన హ్యాచ్‌బ్యాక్ మోడళ్ల ఆవిష్కరణపై పెట్టుబడులు పెడుతున్నాయి. 'మొదటిసారి కారు కొనుగోలు చేసే వారిని' ఆకర్షించడం, మార్కెట్‌ను విస్తరించడమే లక్ష్యంగా ముందడుగు వేస్తున్నాయి. అధిక లాభాలకు అవకాశం ఉండటం, ఉన్నత ఆకాంక్షలు కలిగిన కొనుగోలుదార్లు, పెద్ద వాహనాలపై పెరుగుతున్న ఆసక్తి వంటివి.. కార్ల తయారీదార్లను ఎస్‌యూవీలు, కాంపాక్ట్ ఎస్‌యూవీల వైపు అడుగులు వేసేలా చేశాయి. వీటి సగటు ధర సాధారణ కార్ల కంటే అధికమే అయినా, కారు మార్చుకుని కొత్తది తీసుకునేవారు, అధిక సంపాదన కలిగినవారు కొనుగోలు చేశారు. ఫలితంగా దేశీయ ప్రయాణికుల వాహన విపణికి వెన్నెముకగా ఉన్న హ్యాచ్‌బ్యాక్‌లు క్రమంగా పక్కకు జరిగాయి. మన దేశంలో ఇప్పుడు మొత్తం ప్రయాణికుల వాహనాల్లో సగానికి పైగా యుటిలిటీ వాహనాలే విక్రయమవుతున్నాయి. 2024-25లో అమ్ముడుపోయిన 43 లక్షల కార్లలో సుమారు మూడింట రెండు వంతుల వాటా ఎస్‌యూవీ లదే.
ఆర్థిక ఒత్తిళ్లు పెరగడం, వాహనాల ధరలు అధికంగా కావడంతో.. తొలిసారి కారు కొనుగోలు చేద్దామనుకునే వారు ఎస్‌యూవీల విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్నారు. ఇంధన ధర పెరగడమూ కారణమవుతోంది. చిన్నకార్లు అయితే అందుబాటు ధరల్లో రూపొందించొచ్చని.. అధిక మైలేజీ కూడా ఇస్తాయి కనుక.. మధ్యతరగతిని ఆకర్షించొచ్చని కంపెనీలు మళ్లీ భావిస్తున్నాయి. తదుపరి వృద్ధి, ఈ విభాగం నుంచే రావచ్చని కార్ల తయారీ కంపెనీలు పేర్కొంటున్నాయి. మారుతీ సుజుకీ ఛైర్మన్ ఆర్‌సీ భార్గవ తమ పోర్ట్‌ఫోలియోను రీబ్యాలెన్స్ చేయాలనే ఉద్దేశాన్ని ఇటీవల వెలిబుచ్చారు. 'మేము చిన్న కార్లు, ఎస్‌యూవీలు రెండింటినీ అభివృద్ధి చేయాలనుకుంటున్నాం. చిన్న కార్ల విపణి వృద్ధి చెందుతోంది. మన దేశంలో చిన్న కార్లకు దీర్ఘకాలిక భవిష్యత్తు ఉంద'ని ఆయన తెలిపారు. వ్యాగన్‌ఆర్‌లో ఫ్లెక్స్‌ఫ్యూయల్ మోడల్‌నీ సంస్థ విడుదల చేసింది. టాటా మోటార్స్ కూడా హ్యాచ్‌బ్యాక్‌లను ఆకర్షణీయంగా మార్చాలనుకుంటోంది. మెరుగైన సాంకేతికతతో కూడిన ఉత్పత్తులుగా పేర్కొంటూ టియాగో, టియాగో.ఈవీలను సంస్థ ఆవిష్కరించింది కూడా.

# క్రీడలు




## అఫ్గానిస్థాన్‌తో టెస్టు మ్యాచ్.. గిల్ ఔట్.. భారత్ నాలుగో వికెట్

అఫ్గానిస్థాన్‌తో జరుగుతున్న ఏకైక టెస్టు మ్యాచ్‌లో భారత్ నాలుగో వికెట్ కోల్పోయింది. తొలి ఇన్నింగ్స్‌లో 368/3తో రెండో రోజు ఆటను టీమ్ఇండియా ప్రారంభించింది. శనివారమే సెంచరీ బాదిన శుభమన్ గిల్ (126; 177 బంతుల్లో) నాలుగో వికెట్‌గా వెనుదిరిగాడు. సలీమ్ బౌలింగ్‌లో అప్సర్ జాజాయ్‌కి క్యాచ్ ఇచ్చి గిల్ వెనుదిరిగాడు. క్రీజులో రిషభ్ పంత్ (70★), ధ్రువ్ జురెల్ (4★) ఉన్నారు. ప్రస్తుతం భారత్ స్కోరు 421/4. ఓపెనర్ కేఎల్ రాహుల్ (100), సాయి సుదర్శన్ (81) రాణించిన సంగతి తెలిసిందే.

# వైభవ్ చిన్నోడు.. మీరూ రండి:

## అతడి తల్లిదండ్రులకు బీసీసీఐ రిక్వెస్ట్

భారత క్రికెట్ నయా సంచలనం వైభవ్ సూర్యవంశీ కుటుంబానికి బీసీసీఐ నుంచి అరుదైన రిక్వెస్ట్ అందింది. ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనలకు అతడితో పాటు రావాలని కోరింది. జాతీయ జట్టులో అతడికి సెలక్టర్లు చోటు కల్పించిన వెంటనే బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఓ అంతర్జాతీయ వార్త సంస్థ కథనం ప్రకారం సూర్యవంశీ బలమైన మద్దతు అతడి తల్లిదండ్రులే అని పేర్కొంది. బీసీసీఐ



కార్యదర్శి దేవజిత్ సైకియా మాట్లాడుతూ ''సూర్యవంశీ తండ్రి రేపు శ్రీలంకకు వెళ్లనున్నారు. అతడి తల్లిదండ్రులు ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లాలనుకొంటే తగిన ఏర్పాట్లు చేస్తాం. అతడికి వారే అత్యుత్తమ మద్దతుదారులు. సాధారణంగా ఆటగాళ్లతోపాటు తల్లిదండ్రులను అనుమతించము. ప్రస్తుతం వైభవ్ ఇండియా-ఎ జట్టులో ఆడుతున్నాడు. అతడు ఇంకా చిన్నవాడే. అంతా పెద్దలున్న జాతీయ జట్టుతోపాటు ప్రయాణించే వేళ అతడితోపాటు కుటుంబ సభ్యులుండటం సరైన నిర్ణయం అనుకొంటున్నాం''
''ఈ విషయమై ఇప్పటికే వారి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చాం. వారు సానుకూలంగా ఉంటే వెళ్లొచ్చు. తగిన ఏర్పాట్లు చేస్తాము. సీనియర్లతో అతడు కలిసిపోయేందుకు కొంత సమయం పట్టొచ్చు. ఆ ఉద్దేశంతోనే మేము వైభవ్‌కు సాయం చేస్తున్నాం. అతడు వయసు 15 ఏళ్లే. అతడు జట్టుకు అలవాటుపడి సౌకర్యవంతంగా ఉండటానికి సమయం పడుతుంది'' అని పేర్కొన్నారు.
మరోవైపు సెలక్షన్ ప్రక్రియ అనంతరం చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్.. వైభవ్‌ను పొగడ్తలతో ముంచెత్తాడు. జట్టులోకి అతడిని అతడే ఎంపిక చేసుకొన్నాడని అగార్కర్ కామెంట్ చేశారు. ''మీరేం మాట్లాడుతున్నారు. అతడేం చేశారో మీరే చూశారుగా. ఐపీఎల్ ప్లేఆఫ్స్ చూడండి. ఒంటిచేత్తో రాజస్థాన్ రాయల్స్ భారాన్ని భుజాన మోశాడు. అతడు ఎంత బాగా ఆడుతున్నాడో నేను మీకు చెప్పనక్కర్లేదు. ఈ సీజన్ లోనే కాదు, గత సీజన్‌లోనూ కూడా అద్భుతంగా రాణించాడు. క్రికెట్ చూసిన ప్రతి ఒక్కరూ అతడి భీకర బ్యాటింగ్ కు ఫిదా అయ్యారు'' అని అగార్కర్ వ్యాఖ్యానించాడు.

# భారత్ భారీ స్కోర్..



ముల్లాన్‌పూర్ వేదికగా అఫ్గానిస్థాన్‌తో జరుగుతున్న ఏకైక టెస్ట్‌లో భారత్ భారీ స్కోర్ చేసింది. 368/3 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ 564/8 వద్ద డిక్లేర్ చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన అఫ్గానిస్థాన్ బ్యాటర్లు భారత బౌలర్లను ఎదుర్కోలేక విలవిల్లాడారు. రెండో రోజు ఆట ముగిసే సమయానికి 5 వికెట్ల నష్టానికి 113 పరుగులు చేసింది. రహమత్ షా 43★ పరుగులతో క్రీజులో ఉన్నాడు. అఫ్గానిస్థాన్ ఇన్నింగ్స్‌లో అతడే టాప్ స్కోరర్. మిగతా బ్యాటర్లెవరూ పెద్దగా రన్స్ చేయలేకపోయారు. అబ్దుల్ మాలిక్ (16), సెదిఖుల్లా అటల్ (17), రహ్మనుల్లా గుర్బాజ్ (12), హస్మతుల్లా షాహిది (20), అఫ్సర్ జజాయ్ (3) పరుగులకే వెనుదిరిగారు. భారత బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ, మానవ్ సుతార్ తలో రెండు వికెట్లు తీసుకున్నారు. అఫ్గానిస్థాన్ ఇంకా 451 పరుగుల వెనకంజలో ఉంది. అంతకు ముందు భారత ఇన్నింగ్స్‌లో 103 పరుగులతో బరిలోకి దిగిన శుభ్‌మన్ గిల్ 126 రన్స్‌కు వెనుదిరిగాడు. 81 పరుగులతో క్రీజులోకి వచ్చిన రిషభ్ పంత్ 81 పరుగులు చేశాడు. వాషింగ్టన్ సుందర్ 52 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ధ్రువ్ జురేల్ (19), మానవ్ సుతార్ (28), మహ్మద్ సిరాజ్ (22), కుల్‌దీప్ యాదవ్ (9) పరుగులు చేశాడు. అఫ్గాన్ బౌలర్లలో మహ్మద్ సలీమ్ సఫీ 6 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. రెహమాన్ షరీఫీ, హస్మతుల్లా షాహిది తలో వికెట్ తీసుకున్నారు.

# బుమ్రా తీరు అర్థం కావట్లేదు: మంజ్రేకర్

భారత క్రికెట్ పట్ల స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా నిబద్ధతను మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ ప్రశ్నించాడు. కేవలం తనకు అనుకూలమైన అంతర్జాతీయ మ్యాచ్‌లు మ్యాచ్‌లు మాత్రమే ఆడడానికి ఆసక్తి చూపిస్తున్నాడని.. మిగిలిన వాటికి దూరంగా ఉంటున్నాడని ఆరోపించాడు. కొన్ని మ్యాచ్‌లకు అందుబాటులో ఉంటూ మరికొన్నింటికి విశ్రాంతి తీసుకుంటున్న అతడి విధానంపై ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. పూర్తి స్థాయిలో ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడినప్పటికీ, అంతర్జాతీయ మ్యాచ్‌లు (ఉదాహరణకు ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనలు) ఆడేందుకు ఎందుకు వెనుకంజ వేస్తున్నాడనేది అర్థం కావట్లేదని పేర్కొన్నాడు. ఒకవేళ బుమ్రా వరుసగా రెండు టెస్టులు లేదా అంతకంటే ఎక్కువ మ్యాచ్‌లు ఆడలేకపోతే..అతడిని ప్రధాన బౌలర్‌గా పరిగణించకూడదని అభిప్రాయం వ్యక్తం చేశాడు.
బుమ్రాకు ఆటపై అద్భుతమైన అవగాహన ఉందని.. అయితే భారత జట్టులో నాయకత్వ బాధ్యతలు తీసుకోవడానికి అతడు అంతగా ఆసక్తి చూపకపోవడం తనను నిరాశపరిచిందని మంజ్రేకర్ పేర్కొన్నాడు. బుమ్రా కోసం భారత క్రికెట్ తన ప్రణాళికలను మార్చుకోదని.. అతడే క్రికెట్ అవసరాలకు తగ్గట్టుగా సమయాన్ని కేటాయించుకొని, మ్యాచ్‌లకు అందుబాటులో ఉండాలని సూచించాడు. క్రికెట్ అనేది ద్వైపాక్షిక సిరీస్‌లు, ప్రపంచ కప్‌ల క్రీడ అని.. ఇందులో కేవలం ఆసియా క్రీడలు, ఒలంపిక్ ప్రదర్శనల వల్ల పెద్దగా ప్రయోజనం ఉండదని మంజ్రేకర్ అన్నాడు. టెస్ట్ క్రికెట్ కోసం అతడు పడే పనిభారాన్ని తాను అర్థం చేసుకోగలనని.. కానీ మొత్తం ఐపీఎల్‌లో ఆడాడు కాబట్టి ఐర్లాండ్, ఇంగ్లాండ్‌లలో జరిగే కొన్ని టీ20 మ్యాచ్‌లను




కూడా బుమ్రా సమర్థవంతంగా ఆడగలడని అనుకున్నానని పేర్కొన్నాడు. బుమ్రా కోరుకుంటే టెస్టులు, టీ20లకు కెప్టెన్సీ దక్కించుకునేవాడని, అయితే కొన్ని కారణాల వల్ల ఆ కెప్టెన్సీ వరుసగా శుభ్‌మన్‌గిల్, శ్రేయస్ అయ్యర్‌లకు దక్కిందన్నాడు.

# అమెరికా అధికారుల అదుపులో.. ఇరాక్ ఫుట్‌బాల్ స్ట్రైకర్..!

ఫిఫా ప్రపంచ కప్ మ్యాచ్ కోసం అమెరికాకు వచ్చిన ఇరాక్ స్ట్రైకర్ అయిమెన్ హుస్సేన్‌ను అక్కడి అధికారులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. దాదాపు ఏడు గంటలపాటు విచారించి.. ఆ తర్వాత అతడిని విడుదల చేసినట్లు మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఫిఫా ప్రపంచ కప్‌లో ఈ జట్టు అర్హత సాధించడంలో హుస్సేన్ కీలక పాత్ర పోషించాడు. ఇరాకీ జట్టు అధికార వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం తెల్లవారుజామున హుస్సేన్ తన జట్టుతో కలిసి షికాగోలోని ఓహేర్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నాడు. ఈ క్రమంలో అక్కడి అధికారులు అతడిని అదుపులోకి తీసుకొని.. దాదాపు ఏడు గంటలపాటు విచారించారు. ఆ సమయంలో అతడి ఫోన్‌ను తనిఖీ చేసినట్లు తెలుస్తోంది. చివరికి దేశంలోకి ప్రవేశించేందుకు హుస్సేన్‌కి అధికారులు అనుమతించారు. ఇదే సమయంలో ఇరాకీ జట్టు తరఫున వచ్చిన




ఫొటో గ్రాఫర్ తలాల్ సలాహ్‌ను కూడా అధికారులు 10 గంటలపాటు నిర్బంధించి.. ఫోన్‌ను తనిఖీ చేసినట్లు క్రీడా వర్గాలు తెలిపాయి. అయితే, అతడిని అమెరికాలోకి ప్రవేశించేందుకు నిరాకరించినట్లు వెల్లడించాయి. ఈ ఘటనపై అటు ఇరాకీ ఫుట్‌బాల్ అసోసియేషన్ గానీ.. యూఎస్ ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ICE) గానీ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

